
Vol. XII



ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II—Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

45th Day of the Sixth Session of
the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 17th March 1958.

The House met at Half Past Eight of the Clock.

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(See Part I)

BUDGET — DEMANDS FOR GRANTS

DEMAND No. IX— Irrigation Rs. 2,00,02,300.

DEMAND No. XL—Capital out-lay on Irrigation Rs. 4,65,31,300.

DEMAND No. XLIV — Multipurpose River Schemes
Rs. 7,15,90,300/-

THE MINISTER FOR IRRIGATION & POWER (SRI (J. V. NARASINGA RAO) : Mr. Speaker, Sir. On the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2,00,02,300/- under Demand No. IX— Irrigation."

Mr. SPEAKER: Motion moved.

Sri. J. V. Narasinga Rao: Mr. Speaker, Sir, On the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 4,65,31,300/- under Demand No. XL— Capital out-lay on Irrigation."

Mr. Speaker: Motion moved.

Sri. J. V. Narasinga Rao: Mr. Speaker, Sir, On the recommendation of the Governor, I beg to move;

"That the Government be granted a sum not exceeding Rs. 7,15,90,300/- under Demand No. XLIV— Multi-purpose River Schemes."

Mr. Speaker: Motion moved.

శ్రీ జె. వి. నరసింగరావు: అధ్యక్షా, మహాశయా! ఈ సభవారు దయ చేసి 9 వ నెం. డిమాండు-నీటిపారుదల క్రింద రూ. 2,00,02,300 ల (రూ 200.02 లక్షల)కు మించని మొత్తమును

40 వ నెం. డిమాండు – నీటిపారుదలపై పెట్టుబడి ఖర్చు క్రింద రూ, 4,65,31,300 ల(465.31 లక్షల)కు మించని మొత్తమును.

44 వ నెం. డిమాండు-బహుళార్థక నీటిపథకముల క్రింద రూ 7,15,90,300 ల (రూ.715 910 లక్షల)కు మించని మొత్తమును, మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

అధ్యక్షా మహాశయా, గతములో మనము సాధించినవాటిని గురించియు, భవిష్యత్తులో మన కార్యక్రమమును గురించియు సంగ్రహముగా యీ సభవారికి తెలుపుటకు నేను యీ అవకాశమును వినియోగించుకొన దలచితిని

మొదటి ప్రణాళికా కాలము ఆరంభములో ఆంధ్రప్రాంతపు 11 జిల్లాలలో మొత్తము 44.33 లక్షల ఎకరములకు నీటిపారుదల జరిగినది. మొదటి ప్రణాళికా కాలము ముగియునరికి ఇది 48 48 లక్షల ఎకరముల వరకు పెరిగినది.

తెలంగాణాలో మొదటి ప్రణాళికా కాలము ఆరంభములో నీటిపారుదల జరిగిన మొత్తము ప్రదేశము 14 50 లక్షల ఎకరములు మొదటి ప్రణాళికా కాలము ముగియునరికి ఇది 17.23 లక్షల ఎకరములకు పెరిగినది

రెండవ ప్రణాళికా కాలములో పెద్ద తరహా, మధ్య తరహా, చిన్న తరహా నీటిపారుదల పథకముల క్రింద ఆంధ్రప్రాంతములో నీటిపారుదల చేయుటకు ఉద్దేశింపబడిన ప్రదేశము 7,44,364 ఎకరములు. ఇందులో రెండవ ప్రణాళికా కాలపు మొదటి సంవత్సరం (1956-57)లో 1,16,761 ఎకరములకు నీటిపారుదల చేయబడినది. జరుగుచున్న 1957-58 వ సంవత్సరాంతమునకు 1,86,030 ఎకరముల నీటిపారుదల చేయుటకు ఉద్దేశింపబడినది.

శ్రీ బి. కేశవరెడ్డి: (ఘన్‌పూర్) On a point of order Sir, మంత్రిగారు అయినా, మెంబరు అయినా ఉపన్యాసమును వ్రాసుకొనివచ్చి సభలో చదవవచ్చునా ?

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు చదవవచ్చు వారు ఇచ్చే statements వ్రాసుకునే రావాలి. వ్రాసుకుని వచ్చినే facts and figures correct గా

ఉంటవి. వాటిమీద సభ్యులు ఎవరైనా విషయాలు అడుగుతుంటారు గనుక, దానికి మంత్రిగారు correct information యివ్వవలసి ఉన్నదిగనుక చదవడము objectionable కాదు.

శ్రీ బి. కేశవరెడ్డి: Oral గా ఉపన్యాసము యివ్వడము అలవాటు కాని మెంబర్లు, కొత్తగా వచ్చినవారు ఉపన్యాసాలు వ్రాసుకునివచ్చి సభలో చదివితే, దానిని అధ్యక్షులవారు అంగీకరిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : కాదు. స్త్రీ మెంబర్లు ఉపన్యాసము చేసేటప్పుడు కొంచెము వారు వ్రాసుకున్న నోట్సును చూచో, కొంత స్వంతముగానో ఉపన్యాసము చేయవచ్చు. నేను అంతవరకే allow చేశాను.

శ్రీ జె. వి. నరసింగరావు : గౌరవసభ్యులు బహుశః క్రిందటిసారి బడ్జెటు సమావేశములో పాల్గొనలే దనుకుంటాను.

మిస్టర్ స్పీకర్ : అయినా మీరు కొత్తగా వచ్చిన సభ్యులు ఏమిటి ? మీ రందరు ఎలెక్షను టైములో వేదికలమీద బ్రహ్మాండముగా ఉపన్యాసాలు యిచ్చే అలవాటు వున్నవారు. ఇక్కడ మీకు కొత్త ఏమిటి ? మీరు సామాన్యమైన సభ్యులు కారుగదా ! ఇలాంటి ఉపన్యాసాలకు అలవాటుపడినవారే గనుక దానికేమి పరవాలేదు.

శ్రీ జె. వి. నరసింగరావు: అయినా ఇది ప్లాటుఫారంమీదచేసే ఉపన్యాసము కాదుగదా. ఇది policy వ్యవహారముగనుక, facts and figures correct గా యివ్వాలి గనుక వ్రాసుకునివచ్చి చదవడము సభా సాంప్రదాయమే నని నా అభిప్రాయము.

మిస్టర్ స్పీకర్ : అయిపోయింది. ఇక మీరు కానివ్వండి.

శ్రీ జె. వి. నరసింగరావు : తెలంగాణా ప్రాంతములో రెండవ ప్రణాళికా కాలమునకు గాను పెద్ద తరహా, మధ్య తరహా, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద 43,311 ఎకరములకు నీటిపారుదల చేయుటకు ఉద్దేశింపబడినది. ఇందులో రెండవ ప్రణాళికా కాలము మొదటి సంవత్సరములో అనగా 1956–57 లో 1,02,342 ఎకరములకు నీటిపారుదల చేయబడినది. 1957-58 సంవత్సరాంతమునకు 1,88,815 ఎకరముల ఆయకట్టును అభివృద్ధి చేయుటకు ఉద్దేశింపబడినది.

రాజ్య ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నీటిపారుదల ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యము ఇవ్వబడినది. నీటిపారుదల ప్రాజెక్టులకుగాను ఆంధ్ర ప్రాంతమునకు మొత్తము రూ. 12.386 కోట్లు, తెలంగాణా ప్రాంతమునకు రూ. 3.954 కోట్లు కేటాయింపు చేయబడినవి. నాగార్జున సాగరు ప్రాజెక్టు కొరకు

ఏర్పాటైఉన్న రు 32.30 కోట్లు పై కేటాయింపులో చేరవు. ఇవి గాక, ఇటీవల ప్రభుత్వము స్వాధీనం చేసికొన్న జమీందారీలలో శ్రద్ధ వహించబడని నీటి పారుదల చెరువులను పెక్కింటిని బాగుచేయుటకై కేటాయింపబడిన రు 70 లక్షలతో చెం ఆంధ్రప్రాంత మందలి మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టు లకై రు 242.90 లక్షలు కేటాయింపు చేయబడినవి. ఇట్లే తెలంగాణా ప్రాంతములోను పాడుపడిన చెరువుల మరమ్మతు నిమిత్తం మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణము నిమిత్తము రు. 201.02 లక్షలు కేటాయింపు చేయబడినవి.

నిర్మాణములో నున్న "స్పిల్ ఓవర్" పెద్ద తరహా ప్రాజెక్టులు ఆరింటికి గాను రొంపేరు, తుంగభద్ర దిగువ మట్టపు కాలువ ప్రాజెక్టులు పూర్తి అయి, తద్వారా ప్రయోజనములు లభించుచున్నవి. మిగిలిన ప్రాజెక్టులు ఇంకను నిర్మాణ దశలో నున్నవి. భారతదేశములోని అన్నింటికన్న పొడవైన బారేజీలలో ఒక టగు కృష్ణా బారేజి పథకము పూర్తి అయినట్లే. "షట్టర్ల"ను మాత్రము ఏర్పాటు చేయవలసి యున్నది. ఆంధ్ర రాజ్యము ఏర్పాటైన తరువాత మొదలు పెట్టిన పెద్ద తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో ఇది ఒకటి. శీఘ్ర పురోగతి లోను, పనిని సమర్థవంతముగా నిర్వహించుటలోను, ఇది దేశ మంతటా ప్రాముఖ్యత వహించినది. ఈ వంతెన మీది రోడ్డును రాక-పోకల నిమిత్తము ఆంధ్ర ప్రదేశ ముఖ్యమంత్రిగారు 1957 డిశెంబరులో ప్రారంభము చేసిరి. ఇక షట్టర్ల విషయములో భారత ప్రభుత్వమునారిని అత్యంత ప్రాధాన్యతను ఇయ్యవలసినదిగా రాజ్య ప్రభుత్వమువారు ఎంత ప్రయత్నించినప్పటికిని, ఉక్కు సమకూర్చుకొనుటలోను గల ఇబ్బంది వలన యీ పనికి చాలవరకు ఆటంకము కలిగినది. భైరవాని తిప్ప ప్రాజెక్టు విషయములో పని 82 శాతము కంటె ఎక్కువగా పూర్తి అయినది. రిజర్వాయరు క్రింద మునిగిపోగల కొన్ని మైసూరు రాజ్య మందలి భూములను సేకరించుటలో ఆలస్యమైనందువలన, నదీ గర్భములో పనిని కొనసాగించుటలో కొంత చిక్కు ఏర్పడినది. అయితే ఇటీవలనే యీ చిక్కు తొలగింపబడినది. ఇప్పుడు పని మిక్కిలి చురుకుగా సాగుచున్నది. 1957-58 సంవత్సరపు నీటిపారుదల కాలములో ఉపయోగపడునట్లుగా యీ పని సాగిపోగల దనియు, 1959-60 నాటికి అన్ని విధముల పూర్తికాగల దనియు ఆశింపబడు చున్నది. ఎగువ పెన్నారు, రాళ్ళపాడు ప్రాజెక్టులమీద పని యీ సంవత్సరమే పూర్తి అయి, యీ రెండు ప్రాజెక్టుల నుండియు నీరు విడుదల కాగలదని తలంపబడుచున్నది.

నాగార్జున సాగరు ప్రాజెక్టు యొక్క మూడు భాగములు— అనగా డ్యాము, ఎడమగట్టు కాలువ, కుడిగట్టు కాలువ మీద పని - చురుకుగా సాగు

చున్నది. నదిమీది వంతెన 28-11-1957 తేదీన తెరువబడినది. మొత్తము 1165 నివాస గృహములకై ఉద్దేశించిన కార్యక్రమములో 1,169 గృహములు పూర్తి అయినవి. మాచెర్ల నుండి డాము స్థలమువరకు వేయబడుచున్న రైల్వే లైను 11 వ మైలు వరకు పూర్తిఅయినది. ప్రజా సహకార ప్రాముఖ్యము దృష్ట్యా, ఎడమగట్టు కాలువ యొక్క 12 వ 13 వ మైళ్ళలోని సుమారు రు. 11.65 లక్షల ఖర్చుగల పని భారత సేవక సమాజము వారికి అప్పగించబడినది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన తుంగభద్ర ఎగువ మట్టపు కాలువ పథకమునకు సంబంధించిన ప్రారంభపు పనులు చురుకుగా సాగుచున్నవి. 1958—59 సం॥పు వార్షిక ప్రణాళికలో ఈ పథకమునకై రు. 40.00 లక్షలు కేటాయించుటకు భారత ప్రభుత్వము వారు అంగీకరించినారు. సవరించబడిన అంచనా కేంద్ర జలవిద్యుత్ కమీషను వారి పరిశీలనలో నున్నది. ప్రణాళికా సంఘమువారి ఆమోదము రాగానే పని ఆరంభింపబడగలదు.

వంశధార ప్రాజెక్టు విషయములో, గుడారివద్ద ప్రత్యమ్నాయ స్థలమును పరిశీలించుటకు ఒరిస్సా ప్రభుత్వమువారు అంగీకరించినారు. పరిశీలనలు ఆరంభించుటకు అనుమతించవలసినదిగా కేంద్ర జల విద్యుత్ కమీషను వారిని కోరడమైనది.

తెలంగాణా ప్రాంతమందలి పెద్ద తరహా ప్రాజెక్టులు— అనగా రాజోలి బండ తరలింపు పథకము, కడెం ప్రాజెక్టు జి. ఎస్. సి. పి. లపై పని సాగుచున్నది. రాజోలి బండ ఆనకట్టయు, మొదటి 27 మైళ్ళ కాలువయు మైసూరు రాజ్యములో నున్నవి కనుక ఆ ఆనకట్ట నిర్మాణమును మైసూరు రాజ్యమువారు చేయవలసి యున్నది. 1958 జూన్ నుండి దీనిమూలమున కొంతవరకైన ఫలితము పొందుటకు వీలుండునట్లుగా ఈ పనులను చురుకుగా పూర్తిచేయుటలో సంపూర్ణ సహకారము నిచ్చెద మని మైసూరు అధికారులు దయతో వాగ్దానముచేసినారు. రానున్న నీటిపారుదల కాలములో ఆంధ్ర ప్రాంతములోని సుమారు 10,000 ఎకరములకు నీరు లభ్యముకాగల దని ఆశింపబడుచున్నది. జి. ఎస్. సి. పి. ముగింపు దశలో నున్నది. పంపకపు కాలువల పని, రోడ్ల పని చురుకుగా సాగుచున్నది. ఈ ప్రాజెక్టును ఉపయోగములోనికి తెచ్చుట కూడ ఇదివరకే జరిగినది.

క్రొత్త ప్రాజెక్టుల పరిశీలన నిమిత్తము కేటాయింపు చేయబడినది. వీటిలో అన్నింటికన్న ముఖ్యమైనది గోదావరీనదిమీది పోచంపాడు ప్రాజెక్టు. తెలంగాణా ప్రాంతమునకు ఈ ప్రాజెక్టు ఎంత ముఖ్యమైనదో వివరింప నవసరము లేదు. శీఘ్రముగా పరిశీలనలు పూర్తిచేయుటకు సర్వ ప్రయత్నములు చేయబడుచున్నవి. ఈ పనిలో ఈవరకే రెండు డివిజనుల నారు పనిని నిర్వహించు చున్నారు.

సుమారు ఆరు నెలల లోపలనే పరిశీలన అంతయు పూర్తికాగల దని ఆశింపబడుచున్నది. పరిశీలన పూర్తిఅయిన వెనువెంటనే, కేంద్రము చేయగల ఆర్థిక సహాయమును బట్టి అవసరమైనచో అంచెల వారిగానైనా సరే ఈ పనిని ఆరంభించుటకు ప్రతిపాదనలు కూడ కలవు. ఈ ప్రాజెక్టుకు ఇంచు మించు రు. 67.35 లక్షల ఖర్చు కాగలదని అంచనా వేయబడినది. మరియు విదుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుటే కాక 16.20 లక్షల ఎకరములకు నీటిపారుదల జరుగ గలదని భావింపబడుచున్నది.

కొరత ప్రాంతముల శాశ్వత అభివృద్ధి కార్యక్రమము క్రింద లభించు రు. 5 కోట్ల సహాయిముతో ఆంధ్ర ప్రాంతమునందు 17 మధ్య తరహా నీటిపారుదల పథకములు ప్రారంభింప బడినవి. ఈ ప్రాజెక్టులలో ఐదు— అనగా నక్కల గండి, పాలేరు, ఉప్పుటేరు దిగువ ఆనకట్ట, విద్యారణ్యస్వామి చెరువు, బండకట్టు ప్రాజెక్టులు పూర్తి అయినవి. మిగిలిన ప్రాజెక్టులు పూర్తికావచ్చు చున్నవి. 1958-59 లో ఆంధ్ర ప్రాంతమునకై రు. 38.45 లక్షల నికరపు కేటాయింపు చేయబడినది. ఉక్కు పట్టర్లను ఏర్పాటు చేయుట మినహా ఈ ప్రాజెక్టులు చాల వరకు పూర్తికాగల వని ఆపేక్షింప బడుచున్నది. ఈ ఉక్కు పట్టర్ల విషయములో ఉక్కును సమకూర్చుటలో, భారత ప్రభుత్వమువారు చేయగల సహాయముపై మనము ఆధారపడవలసి యున్నది. ఈ ప్రాజెక్టులలో అనేకములు అనగా పించ నది రిజర్వాయరు, దిగువ సాగిలేరు, సిద్దలగండి, చెన్నరాయస్వామి గుడి, కాళంగి రిజర్వాయరు, గరువానిగడ్డ రిజర్వాయరు, నాగవల్లి కుడిప్రక్క కాలువ, వేగవతి ఆనకట్ట, సీతానగరం ఆనకట్ట మొదలగు ప్రాజెక్టులు రానున్న నీటిపారుదల కాలములో ఉపయోగమునకు రాగలవని ఆశింప బడుచున్నది. మల్లి మడుగు ప్రాజెక్టు, కె. సి. కెనాలు ఈవరకే కొంత వరకు ఉపయోగములోనికి వచ్చినవి. కె. సి. కెనాలుకు ఇదివరకే చేయబడిన మరమ్మతులవల్ల ఈ కెనాలుకు అదనముగా నీరు సరఫరా అగుచున్నది. దీని ఫలితముగా ఉద్దేశించిన అదనపు ఆయకట్టును పారుదల క్రిందికి తెచ్చుటకు వీలు చేకూరుచున్నది.

కె. సి. కెనాలుకు మరమ్మతు చేయు పనిలో కొన్ని కొన్ని చోట్ల లైనింగులో లోప మున్నదనియు, సిమెంటు దొంగిలింపబడిన దనియు ఆరోపించుచు ఆ పని అసంతృప్తికరముగా నున్నదని కొన్ని విజ్ఞప్తులు వచ్చినవి. ఈ ఆరోపణలు కొండంతలుగా చేసి చెప్పబడిన వని తెలుపుటకు నేను విచారించుచున్నాను. లైనింగుపని పొదుపు దృష్ట్యా, సామర్థ్యము దృష్ట్యా సాధ్యమైనంత జాగరూకతతో చేయబడినది. ఏదో అక్కడక్కడ కొన్ని చిన్న చిన్న లోపము లుండవచ్చును. కాని 75 మైళ్ళ పొడవు చేయబడిన ఈ కాలువ యొక్క దీర్ఘమైన నిడివిని బట్టి [illegible] ఈ చిన్న లోపములు షమ్మాత్రము లెక్కలోనివి కావు. ఈ పని

నీరు నష్టము కాకుండా ఆపుచేయుటకు ఉద్దేశింపబడినది. ఈ లైనింగు పనిచే అది నెరవేరినది. ప్రస్తుతము ఈ లైనింగు పని సఫలముగా సాధించినదని అదనపు నీటి సరఫరా నంతటిని ఈ కాలువ ఇప్పుడు పొందుచున్నట్లు కొలత మీటర్ల లెక్కలనుబట్టి ధృవపడినది.

పబ్లికు వర్క్సు శాఖవారి స్థాపనములో నుండిన సిమెంటులో ప్రమాదము హెచ్చరనము జరుగలేదు.

తెలంగాణా ప్రాంత మందలి మధ్య తరహా నీటిపారుదల పథకములలో, కోయిల్ సాగర్, భీమనపల్లి ప్రాజెక్టులు పూర్తి అయి, ఉపయోగములోనికి తేబడినవి. పార్ల సాగర్, మూసీరా, నీరాల ప్రాజెక్టుల పని చురుకుగా సాగు చున్నది. 1958 జూన్ నుండి మూసీ రిజర్వాయరు ద్వారా దాదాపు 10,000 ఎకరములకు నీటి సరఫరా లభించగల దని ఆశింపబడుచున్నది. తక్కిన రెండు ప్రాజెక్టులు కూడ 1958 జూన్ నుండి కొంత వరకు ఉపయోగములోనికి రాగలవు. ఈ ప్రాజెక్టు లన్నియు అన్ని విధములా 1959-60 లో పూర్తి కాగలవు.

1958—59 సంవత్సర కాలములో మూడు క్రొత్త మధ్య తరహా పథక ముల నిమిత్తము రు. 12 లక్షలు కేటాయించ బడినవి. ఈ మూడింటిలో మొదటిది పైడింగా ప్రాజెక్టు, రెండది తొట్టిగడ్డ పంపింగు పథకము, మూడవది పాలేరు నుండి బిట్రగుంట దాక సరఫరా కాలువ ప్రవ్వకము. ఇట్లే తెలం గాణాలో జటపల్లి, లక్నాపూర్, దోరెపల్లి వాగు ప్రాజెక్టుల నిమిత్తము రు. 9 లక్షలు కేటాయించబడినవి.

1958 59 వ సంవత్సరమునకు గాను అధికాహారోత్పత్తి కార్యక్రమము క్రింద ప్రణాళికా సంఘము వారు చిన్న తరహా నీటి పారుదల పథకముల నిమిత్తము ఆంధ్ర ప్రాంతమునకు 40 లక్షల రూపాయిలను, తెలంగాణా ప్రాంతమునకు 41.25 లక్షల రూపాయిలను కేటాయించినారు. అదనముగా రు. 2.8 లక్షలు కేటాయించుటకు ఇటీవల వాగ్దానము చేసిరి. వీటి కగు ఖర్చు 40 నెం. పద్దులో నుండి భరించబడును.

వివిధములైన చిన్న తరహా నీటిపారుదల పథకముల పరిశీలనకు, మంజూరికి అత్యంత ప్రాధాన్యము ఇయ్యబడినది.

ఈ రాజ్య ప్రభుత్వమువారి నిరంతరకృషి ఫలితముగా భారత ప్రభుత్వము వారు ఈ సంవత్సరమునకు గాను రు. 15 లక్షల అప్పును అదనముగా ఇచ్చినారు. ఈ మొత్తములో నుండి రు. 10 లక్షలు తెలంగాణా ప్రాంతమందలి గండ్లుపడిన చెరువుల మరమ్మతుకుగాను, రు. 5 లక్షలు కృష్ణా బారేజీ పథకము క్రింద వివిధ అధికాహారోత్పత్తి కార్యముల నిర్వహణకు గాను, ప్రత్యేకించబడినవి.

ఈ పనులకై రానున్న సంవత్సరమునకు గాను భారత ప్రభుత్వమువారి నుండి పెద్ద మొత్తముగా అప్పు సహాయము లభించగలదని ఆశింపబడుచున్నది.

ఫ్లడ్ కంట్రోలు పథకముల విషయములో, రాష్ట్ర ప్రభుత్వమువారు చాల పెద్ద మొత్తముగా అప్పు సహాయము చేయవలసినదని భారత ప్రభుత్వము వారిని కోరినప్పటికినీ, వారు రెండవ ప్రణాళికా కాలమునకు గాను ఈ రాజ్యమునకు రు. ... కోట్ల అప్పును మాత్రమే ఇచ్చుటకు అంగీకరించిరి. ఈ సంవత్సరమునకు గాను భారత ప్రభుత్వమువారు అప్పుగా ఇచ్చిన రు. 49 లక్షల మొత్తము ఆంధ్ర తూర్పు కోస్తాలోని విజయవాడ, ధవళేశ్వరం సర్కిళ్ళ యందలి వరద బాధిత ప్రాంతములో అనేక ఫ్లడ్ కంట్రోలు కార్యములకై వినియోగింపబడుచున్నది. చాల పథకముల నిర్మాణము ఇదివరకే ఆరంభమైనది. 1958-59 సంవత్సరమునకుగాను రు. 51 లక్షల మొత్తము కేటాయించబడినది.

తెలంగాణా ప్రాంతమునకు సంబంధించిన ఏ డిమాండు క్రింద కూడ తగ్గుదల జరుగలేదు. ఒక్క నెం. 40 డిమాండు క్రింద మాత్రము 1956-57 లో 1-11-56 నుండి 31-3-57 వరకు గల 5 నెలల కాలములో తగ్గుదల జరిగినది. చాలినంత మంది కూలివాండ్రు లభించకపోయినందున పనికి ఆటంకము కలుగుటయే ఇందుకు ముఖ్యకారణము. ఈ సంవత్సరము ఏ రకపు ప్రాజెక్టు క్రింద కూడ ఏమాత్రము తగ్గుదల జరుగకుండా చూచుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారు.

1957 నవంబరులో నెల్లూరు, చిత్తూరు జిల్లా లందలి కొన్ని భాగములలో వర్షములు ఎక్కువగా పడినందువలన కాళంగి, స్వర్ణముఖి నదీ ప్రాంతములలో ఇంతకు ముందెన్నడు చూడ నటువంటి వరదలు వచ్చినవి. తత్ఫలితముగా చాలా చెరువులు గండ్లు పడినవి. ఈ వరదలవల్ల అధిక నష్టము కలిగినది. గండ్లు పడిన చోట్ల చుట్టు కట్టలు వేయుటకును, పైరులకు యథాప్రకారము నీటి సరఫరా అందజేయుటకును సత్వర చర్యలు తీసికొనబడి, ఈ పని అత్యంత స్వల్ప కాలములో పూర్తిచేయబడినది. గండ్లు మూయు పని చాల చురుకుగా సాగుచున్నది. నెల్లూరు జిల్లాలో 113 పబ్లికు వర్క్సు శాఖ చెరువులు, 211 రెవిన్యూ—మధ్య తరహా నీటిపారుదల చెరువులు, చిత్తూరు జిల్లాలో 43 పబ్లికు వర్క్సు శాఖ చెరువులు, 251 రెవిన్యూ శాఖ చెరువులు గండ్లు పడినవి.

క్రమేణా పెరుగుచున్న నీటి పారుదల అవసరమును తీర్చుటకును, అదనపు భూమిని పాగు క్రిందకు తెచ్చుటకును, ధవళేశ్వరము వద్ద గోదావరిపై గల ఆనకట్టి షట్టర్ల ఎత్తును 3 అడుగుల నుండి ఇంచు మించు 6 అడుగుల దాక పెంచుటకు రాజ్యప్రభుత్వము వారు ఆలోచించు చున్నారు. ఇందు నిమిత్తమై

17th March, 1958]

కావలసిన తగిన పట్టల రకములను గురించి చేయబడుచున్న కొన్ని ప్రయోగములు పూర్తి కావచ్చినవి.

ఈ సభలో లోగడ నేను వాగ్దానము చేసియుండిన ప్రకారము, రాజ్యమందలి ప్రతి జిల్లాకును జిల్లా నీటిపారుదల సంప్రదింపు కమిటీల ఏర్పాటు చేయబడవలె నని ఈవరకే ఉత్తరువులు జారీ చేయబడినవి. ఇందులో మొత్తముమీద ఆరుగురికి మించకుండ పార్లమెంటు, రాజ్య శాసనసభా సభ్యులును, ఆరుగురు అనధికార సభ్యులును ఉందురు. వీరు ఈ దిగువ విషయములను గురించి ప్రభుత్వమునకు సలహా ఇచ్చెదరు:—

(i) నీటిపారుదల సౌకర్యములు మురుగు పారుదల సౌకర్యములు.

(ii) నీటిని క్రమబద్ధము చేయుట.

(iii) రెండవ పంటకు నీటిసరఫరా చేయవలసిన అదనపు ప్రదేశములు.

(iv) ప్రాధాన్య మియ్యబడవలసిన నీటి పారుదల పథకములు, మరమ్మతుల పనులు.

(v) పనులను అమలు జరుపుటలోను, నీటి వాడుకలోను పొదుపు విషయములో సలహాలు.

ఈ కమిటీలలో నియమించదగిన అనధికార సభ్యుల పేర్లను చాలమంది కలెక్టర్లు పంపినారు. వాటిని గురించి ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు.

గోదావరి, కృష్ణా నదుల అదనపు నీటిని మద్రాసుకు లభ్యముచేయు నిమిత్తము సదరన్ జోనల్ కౌన్సిల్‌వారు ఇటీవల చేసిన నిర్ణయమును గురించి వివరించ దలచినాను. గోదావరి యొక్క గానీ, కృష్ణ యొక్క గానీ మన ఏ యితర నది యొక్కగాని నీరు, అందులో ఏ కొంత భాగమైనను ఆంధ్ర ప్రదేశమందలి భూములకు నీటి పారుదలకు ఉపయోగపడునంత కాలము, ఆ నదుల నీటిని తరలింపజేయు ఉద్దేశ్యము ప్రభుత్వమువారికి లేదు. మన అవసరము లన్నియు, పూర్తిగా తీరిన తర్వాత అదనపు నీటిని మాత్రమే మద్రాసు పంపి ఇతర రాజ్యములలో నీటిపారుదల కార్యముల నిమిత్తము ఉపయోగింపబడుటకు మనము అనుమతించవచ్చును. లేనిచో ఈ నీరు ఎవరికిని ఉపయోగపడకుండ సముద్రములో కలిసిపోగలదు. ఈ నీరు వ్యర్థముగా పోవుటకంటె, దేశ శ్రేయస్సుకు ఉపయోగించుట చాల ఉత్తమము.

Mr. Speaker: The respective cut motions may be moved.

[17th March, 1958

DEMAND No. IX— *IRRIGATION* *Rs. 2,00,02,300/-*

Shri Vavilala Gopalakrishnayya (Sattenapalli): Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-
వంశధారా ప్రాజెక్టు పరిశీలనకు పూనుకోనందులకు

To reduce the allotment of Rs. 2,00,02,800 for
Irrigation by Rs. 100/-
శిలేరువద్ద పని ప్రారంభించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-
నాగార్జునసాగరు 11 కోట్లు మొత్తం నిర్దేశించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-
పోచంపాడు ప్రాజెక్టు పరిశీలన చేయవలసినదిగా కోరుటకు

Shri V. Gopalakrishna (Pithapuram): Sir, I beg to move
To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by 100/-

For not maintaining properly the Yeleru river-waters distribution system.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For not pushing through the Yeleru project in 2nd Five Year Plan which gives early returns of 6,00,000 tons of additional yield of paddy.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For not providing a drainage channel to avoid heavy flooding every year in Gollaprolu firka.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For not closing the breaches of tanks in Gollaprolu firka.

Shri A. Venkataramaraju (Razole-General) : Sir, I bcg to move.
To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs, 100/-
గోదావరి నదిపై గల ధవళేశ్వరం ఆనకట్ట తలుపులు అ. 3 నుండి అ. 6 లకు హెచ్చుచేయు విషయం కాలయాపన చేస్తూ వున్నందున చర్చించుటకు.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

గోదావరి డెల్టాలో [illegible] క్రమము [illegible] ర్ణయం చేయాలి [illegible] డెల్టా అంచి నుండి దానిపై [illegible] చూపుతున్న విషయం చర్చించుటకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

జిల్లాలోని పరిశ్రమను అప్పుడప్పుడు [illegible] ద్వారా [illegible] స్వయంగా సం.నకు రెండు పర్యాయాలు [illegible] కుంటున్న కనీస అవకాశాన్ని పోగొట్టినందులకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

గోదావరి జిల్లాలో రెండవ పంట అనే ప్రాంతాన్ని నిర్ణయించుటలో ప్రాంపదికలు లేకుండా పాత్ర పై ఖరిని ప్రవేశపెట్టుట ద్వారాను ప్రభుత్వ అనుమతి లేని సాగుబడిక దోహదమిచ్చె పద్ధతులను చర్చించుటకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

గోదావరి జిల్లాలో అమలులో ఉన్న రిమోడలింగు స్కీమును త్వరితగతిని పూర్తిచేయక శ్రీచిత్రరిగేషను ప్రోత్సహించుతూన్న విషయమును గూర్చి చర్చించుటకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

ఇంజనీరింగు డిపార్టుమెంటులోని ఉద్యోగుల ప్రమోషనులు క్రమపద్ధతిని అమలుజరుపక పరిభుత్వముపై అసంతృప్తిని నిరుత్సాహమును ప్రోత్సహించుతూన్న విషయమును చర్చించుటకు

Shri Gopidi Gangareddy (Mudhole): **Sir, I beg to move.**

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

ముధోలు తాలూకాలో చాల కాలము నుండి తెగిపోయిన చెరువుల మరమ్మత్తు చేయనందులకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

[17th March, 1958

రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చిన జవిల ప్రాజెక్టు యింతవరకు ఆరంభము చేయనందులకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

కంట్రాక్టు కిచ్చి అప్పుడల చేయనందున అంచగొండితనము మించి పని నిర్లక్ష్యముగా ఉండినందున

Shri M. Satyanarayanaraju (Cheepurupalli - General) : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For the failure of the Government to get Irrigation works repaired.

Shri K. Muthiamreddy, (Nirmal) : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

పల్లెటూరి చెరువులకు సరయిన మెయిన్‌టెనెన్సులు చేయలేనందుకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

పల్లెటూరి ప్రజలపై అన్యాయముగ నీళ్ళసరఫరా సరిగా చేయకనే ఆబి, తాబి శిస్తు భారం వేసేట్లు చేసినందులకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

కంట్రాక్టు సిస్టము మార్చనందులకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

పెద్ద ప్రాజెక్టులు నిర్మించుతామని చెప్పుతూ ప్రస్తుతపు వసతులను పాడు చేయుచు ప్రజలను పీడించుచుండినందులకు

Shri P. N. Apparao (Palakonda): Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For not providing for the repairs to the Nandivada project, and to the Chayanna Channel in Palakonda taluk.

Shri S. Vemayya (Buchireddipalem) : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జున సాగరు ప్రాజెక్టులో భాగంగా మూడు పెద్ద డైవర్షను బ్యారేజిని నిర్మించి అద్దంకి, రాపూరు, కొండపి మొదలగు తాలూకా ప్రాంతాలకు నీరు సరఫరా చేయనందుకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జున సాగరు ప్రాజెక్టులో భాగంగా ఉండి, [illegible] ఎక్కువ భాగము [illegible] కావలి, కనుపూరు కాలువల నిర్మాణానికి [illegible]

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100 -

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా విరువత్తి చానలు నుండి కొద్ది ఖర్చుతో 1. రామారం, 2. అనంతపురము, 3. కారుగుంట, 4. ఖట్రకాగుల్లు, 5. నార్తు అమలూరు గ్రామాలకు నీరు సరఫరా చేసే క్రమును శాంక్షను చేయనందుకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

1. రామారం, 2 అనంతారం, 3. కేరుగుంట, 4. గట్రకాగట్ల, 5. నార్తు అమలూరు గ్రామస్తులు విరువత్తి చానలు నుండి గ్రామాలకు నీరు సరఫరా చేసి కాలువకు అయ్యే ఖర్చు పూర్తిగా భరిస్తామన్నా ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకు

Shri S. V. K. Prasad (Chennur): Sir, I beg to move
To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For the failure of the Government in finalising the Pochampadu project on the Godavari which is vital for the development of Telangana region.

Shri K. Rajamallu (Sirpur-General) : Sir, I beg to move
To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss about the amount spent on irrigation works.

Sri Krishnamachari (Sangareddy-Genaral): Sir, I beg to move
To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

సేద్యం నిమిత్తము మెదకు జిల్లాలో దేవనూరు ప్రాజెక్టు నిర్మాణము ప్రారంభించనందులకు

Sri S. V. K. Prasad : Sir, I beg to move

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government in carrying out repairs for the canals of old lake of Parkhal Laknaram in Waranga District.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government to take up for execution the Chalivagu project in Parkal taluk, Warangal District, which has been included in the II Five Year Plan.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government for not creating Advisory Irrigation Commitee in Telangana area.

Sri Dodda Narasaiah (Huzurnagar): Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టునకు భూములను సర్వేచేసి కేటాయించకుండాను, భూమిఖామందుల వ్యవసాయము సాగించుటకు అవకాశం లేకుండానూ చేస్తున్నందులకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టువల్ల నష్టపడ్డ రైతులకు సాగు లాయిఖు ప్రభుత్వ భూములను పరిహారంగా మార్పిడి ఇప్పించ బూనుకొనకపోవడమును గురించి

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జునసాగరు ప్రాజెక్టు మునక గ్రామాలకు ప్రత్యేక కాలనీలు కట్టించుట ద్వారా పునరావాసం ఏర్పాటు ఇంతరకు ఆలోచించకపోవడమును గురించి

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జునసాగరు ప్రాజెక్టు కాలువలు, రోడ్ల క్రింద ప్రభుత్వం స్వాధీనం చేసుకోదలచిన భూములకు నష్టపరిహారంగాని, సమాన సాగుభూమినిగాని చూపుటకు చర్యలు తీసుకొనకపోవడం గురించి

Sri S. K. V. Prasad: Sir, I beg to move

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

. To discuss the failure of Government in extending the Sreerampati Canal of the Laknavaram lake, promised by the Government for irrigating the fields given to the Banjaries etc. were lodged in colonies there.

Sri D. Narasaiah: Sir, I beg to move

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టు నిర్మాణములో తాత్సారం జరుగుచున్నందున ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోనందున

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టు కాలువల ఆయకట్టును తగ్గించేసిగా ఉద్దేశించి నందులకు

Sri B. Dharmabhiksham (Nukrekal) : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

పాలేరు (నకిరేకల్లు) మీడియం సైజు ప్రాజెక్టు నిర్మాణం జరుపుటకై డాము సైటు నిర్ణయించుటలో విలంబనకు గల కారణాలు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

మూసి ప్రాజెక్టు నిర్మాణములో విలంబనకు గల కారణాలను గురించి చర్చించుటకుగాను మూసి ప్రాజెక్టు క్యానాలు లైనింగు పక్కర్చు శితాల తగ్గింపు చేయుటకు గల కారణాల గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నల్లగొండ జిల్లాలో ప్రభుత్వం యిదివరకు సర్వే చేయబడి యింతవరకు నిర్మించిన మీడియం సైజు మరియు చిన్న ప్రాజెక్టుల నిర్మాణం గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నల్లగొండ తాలూకాలో పాలిగారవరం కాలువను క్రింది గ్రామాలయిన వల్లాల, కనపర్తి, పిరాజ్యండారం, నకిరేకల్లు మొదలగు గ్రామాల చెరువులకు కలుపుటకై గల అవకాశాల చర్చించుటకుగాను

Sri G. Ramulu (Hnzurabad-Reserved): Sir, I beg to move

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

[illegible] లో [illegible]పై [illegible]యున్న నిర్మించుటకు ప్రభుత్వము [illegible]

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

[illegible] తాలూకాలో [illegible] గ్రామం వద్ద ప్రాజెక్టు నిర్మించక పోయినందుకు

Sri B. Sriramamurty (Vizainagaram): Sri, I beg to move.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To criticise the Government's failure to avoid corruption, and wastage in the construction of major projects.

To reduee the allotment of Rs. 2,00,02,300/: for
Irrigation by Rs. 100/-

విజయనగరం, శృంగవరపుకోట, భీమిలి తాలూకాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించేందుకు ఆదిలో ఉద్దేశించిన తాటిపూడి వద్ద రిజర్వాయరు (గంటికొండ ప్రాజెక్టు) పథకం కాలటక్సుకు విశాఖపట్టణంకు వాటరు సప్లయి స్కీము క్రింది ప్రభుత్వం మార్చుటకు ఉద్దేశించిన నిర్ణయమును విమర్శించేదుకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

శృంగవరపుకోట తాలూకాలో బొడ్డపారవద్ద చిలకలగడ్డ గట్టును మరమ్మత్తులు చేయించకపోవుటన ప్రభుత్వ నిర్లక్ష్యమును విమర్శించేందుకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government to construct Budameru reservoir in Krishna district.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

కె సి. కెనాలు విషయంలో సుమారు 4 కోట్ల రూ.లు ఖర్చుచేసి ఒక మూడు వందల ఎకరాలు మాత్రమే అదనంగా సాగులోకి తెచ్చిన ప్రభుత్వపు అసమర్థతను విమర్శించేందుకు

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government to construct a dam across Champavathi river near Vellanametta in Vizianagaram taluk and to provide water facilities to about 12 villages where failure of crops is an annual feature.

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To criticise the failure of the Government to construct a reservoir at Tova Jagannathapuram near Andra on Champavathi river in Vizainagaram taluk.

Mr. Speaker: Motions moved.

DEMAND No. XL — *Capital out-lay on Irrigation Rs. 4,65,31,300/-*

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move
To reduce the allotment of Rs. 4,65,31.300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-

To impress upon the Government to construct bridge at Bhadrachalam on Godavari and at Vadapalli Pandugula on Krishna river.

Sri Basava Manaiah: Sir, I beg to move
To reduce the allotment of Rs. 4,65,31,300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-

Sri Gopidi Gangareddy: Sir, I beg to move
To reduce the allotment of 4,65,31,300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-
సిరాలా ప్రాజెక్టును పూర్తి చేయనందులకు

To reduce the allotment of Rs. 4,65,31,300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-
నిర్మలులో చెపాల ప్రాజెక్టు, సువర్ణ ప్రాజెక్టు మరియు సుద్దువాగు ప్రాజెక్టు ముదోలులో చేయలేనందుకు

Sri P. Satyanaraayana (Samalkot): Sir, I beg to move
To reduce the allotment of Rs. 4,65,31,300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-
ప్రభుత్వ విధానమును విమర్శించుటకు

To reduce the allotment of Rs. 4,65,31,300/- for
Capital of Outlay on Irrigation by Rs. 100/-
తూర్పు గోదావరి జిల్లాలో ఏలేరు (మీడియం) ప్రాజెక్టు కట్టే అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

Sri Venkataramaraju: Sir, I beg to move
To reduce the allotment of Rs. 4,65,31,300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-
ఏలేరు, ఎర్రకాలువలవంటి పూర్తి రెమ్యునిరేటివ్ ఇర్రిగేషన ప్రాజెక్టులను వెనక్కు నెట్టుతూ కె. సి. కెనాలులాంటి దండగ మాదిరి కార్యకలాపాలకు కేటాయింపులు చేయడంను గూర్చి చర్చించుటకు

Sri Alluru Venkatarama Raju : Sir, I beg to move
To reduce the allotment of Rs. 4,65,31,300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-

గోదావరి ప్రాజెక్టు ప్రారంభించకయున్నా, శాసనసభ అభిప్రాయాలను [illegible]ంచకయున్నా గోదావరి జిల్లాకు [illegible] సంప్రతింపులు సాగిపోతూ ఉన్నందులకు

Mr. Speaker : Motions moved.

DEMAND No. XLIV :— *Multipurpose River Schemes*
Rs. 7,15,90,300/-

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move
To reduce the allotment of Rs 7,15,90,300/- for
Multipurpose River Schemes by Rs. 100/-
To impress upon the Government to ask for another Rs. 5 crores grant to Nagarjunasagar project in this year.
To reduce the allotment of Rs. 7,15,90,300/- for
Multipurpose River Schemes by Rs. 100/-
To impress upon the Government to take up the investigation of Pochampadu project on Godavari.

Sri Gopidi Gangareddy: Sir, I beg to move
To reduce the allotment of Rs. 7,15,90,300/- for
Capital outlay on Multipurpose River Schemes. by Rs. 100/-
రామగుండం పవర్ స్కీము ఇన్‌స్టాల్ పూర్తి కానందున

Sri P. Narasingarao (Huzurabad-General): Sir, I beg to move
To reduce the allotmeut of Rs. 7,15,90,300/- for
Capital outlay on Multipurpose River Schemes by Rs. 100/-
Not including the Pochampad Godavari project in the plan providing money for it.

Mr. Speaker: All the cut motions are now before the House.

శ్రీ యస్. వి. కె. ప్రసాద్: అధ్యక్షా! మంత్రిగారు ఇరిగేషన్ డిమాండును ప్రతిపాదిస్తూ దీర్ఘమైన ఒక స్టేట్‌మెంటును చదివినారు. కాని జాగ్రత్తగా పరిశీలించిన గత సంవత్సరపు స్టేట్‌మెంటుకు ఈ సంవత్సరపు స్టేట్‌మెంటుకు పెద్ద వ్యత్యాసం లేదు. ఈ సంవత్సరంలో దేశంలోని పరిస్థితులలో చాలా మార్పులు వచ్చినట్లు ప్రజలు, ప్రభుత్వాలు కూడ గుర్తించారు. మొదటి పంచ వర్ష ప్రణాళికలో అనుకొన్న విధంగా ఆహార ఉత్పత్తి జరుగలేదు. అందువల్ల ఆహారోత్పత్తిని త్వరగా పాగించాలని, అందుకొరకు నీటి వనరులను బాగా ఉప యోగించుకోవాలని అంతా కోరుతున్నారు. కాని మంత్రిగారి ఉపన్యాస

మును బట్టి ఈ సమస్యయొక్క తీవ్రతను వారు గుర్తించినట్లు కనుపడుటలేదు. గత సంవత్సరం చెప్పిన విధంగానే [illegible], అది [illegible] తీరును గురించి చెప్పినారు [illegible] చూస్తే ఇదివరకు వారు చెయవలసిన పెద్ద ప్రాజెక్టులను [illegible] త్వరగా అధికోత్పత్తిని చేయవలసిన [illegible] ఉన్నవాటిని ఉపయోగించుటకు అవసరమైన [illegible] సూత్రం వారు స్పష్టంగా చెప్పలేదు. [illegible] కేంద్రీకరించినట్లు లేదు.

తెలంగాణాలో చెఱువులు చాలా వున్నవి. కొన్నిటిని బాగుచేసినా, యింకా బాగుచేయవలసినవి చాలా వున్నవి. మొత్తం ఈ సమస్యలపై తీవ్రమైన మార్పులను తీసుకురావలసిన అవసరం వున్నది. ఇరిగేషన్‌కు సంబంధించిన సమస్యలను మొదట పరిష్కరించవలసి వున్నది. కాని వాటిని గురించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవటం లేదు. ప్రాజెక్టులను సకాలములో ప్రారంభించి, సకాలంలో పూర్తిచేయుటంలేదు. తెలంగాణా మీడియమ్ ప్రాజెక్టులను తీసికొన్నారు. వాటిలో బహుకొద్ది మాత్రమే పూర్తి అయినవి. 1956 లో పూర్తి కావలసిన మూసి ప్రాజెక్టు ఇంతవరకు పూర్తి కాలేదు. సంవత్సరములో పూర్తి చేసి రైతులకు నీరు ఇస్తామని మంత్రిగారు చెప్పారు. కాని మొదటి పంచవర్ష ప్రణాళికి క్రింద తీసికొన్న ప్రాజెక్టులు కూడా ఇంతవరకు పూర్తికాలేదు. నామకః కొత్త ప్రాజెక్టులకు 34 లక్షలను గ్రాంటుగా ఈ సంవత్సరం ఇవ్వటం జరుగుతోంది. చివరి దశలో నున్న మీడియం ప్రాజెక్టులను పూర్తిచేయించి, నీటిని సద్వినియోగపరచే ప్రయత్నములలో కూడా ప్రభుత్వ విధానము విఫలమైన దని నేను చెబుతున్నాను. కోట్లకొలది డబ్బును ఖర్చుచేసి కూడా ఆ ఇరిగేషన్ ఫెసిలిటస్‌ను ప్రభుత్వం ఉపయోగించుకొనే స్థితిలో లేక పోతున్నది. దాదాపు 4 కోట్లు ఖర్చుచేసి కె. సి. కెనాలును నిర్మించారు. పూర్తిగా సిమెంటు వినియోగించే దీనిని పూర్తిచేశారు. ఇతర విషయాలను గురించి చెప్పిన మంత్రిగారు ఎస్టిమేటు కమిటి వివరాల జోలికె పోలేదు. కాని ఒక్క విషయమే వారు చెప్పారు. 4 కోట్లు ఖర్చుచేసి 300 ఎకరాలు మాత్రమే ఇరిగేషన్‌లోనికి తీసుకురాబడింది. సకాలములో డెవలప్ చేయకపోవటంవలన ప్రభుత్వానికి, రైతాంగానికి కూడా నష్టం కలిగిందని ఆ రిపోర్టులో కమిటీవారు వ్రాశారు. అదనంగా భూమిని సాగులోనికి తీసుదరావటంలే దనే విమర్శకు గత సంవత్సరంలో మంత్రిగారు సమాధానం చెబుతూ, ఆంధ్రలో ఎంత భూమి సాగులోనికి వచ్చిందో, తెలంగాణాలో ఎంత భూమి సాగులోనికి వచ్చిందో చెప్పారు. ఈనాడు మన ముందు అనేక సమస్యలు వున్నాయి. కె. సి. కెనాల్ విషయం వున్నది. కృష్ణా బారేజీ

వున్నది. కడెం ప్రాజెక్టు వుంది. ఈ పెద్ద పెద్దవాటికి కోట్లకొలది రూపాయలు ఖర్చు చెస్తున్నప్పటికీ ఈ నీరు రైతులకు వినియోగపడటం లేదు. దానివల్ల సకాలములో రావలసిన పంట రావటం లేదు. కృష్ణా బారేజీ క్రింద కొన్ని స్కీములు తయారౌతే దాదాపు లక్ష ఎకరాల భూమి సాగులోనికి వస్తుంది. దాని కవసరమైన చర్యలు, ఆయకట్టును డెవలప్ చేయడానికి తీసికోలేదని ఎస్టిమేట్సు కమిటి వారు చెప్పారు. కడెం ప్రాజెక్టు 2 సంవత్సరముల క్రింద ప్రారంభిస్తామని చెప్పారు. ఇంకా చెబుతూనే ఉన్నారు. దీనిని డెవలప్ చేయకపోవటానికి గల కారణాలను మంత్రిగారు చెప్పలేదు. తుంగభద్ర క్రిందగల ఆయకట్టును కూడా డెవలప్ చేయులేదు. వరి పంటకు నీరు ఇవ్వాలా ? లేక **dry crops** కు నీరు ఇవ్వాలా అనేది తేల్చుకోకుండా వుండటంవల్ల నీరు వృధాగా పోతున్నది. ఈ నీటిని సక్రమంగా వినియోగించడానికి ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించాలి.

ఇదివరకు గల నీటి వనరులను రిపేరు చేయటం లేదు. పురాతన కాలం నుండి తెలంగాణాలో కొన్ని ఇరిగేషన్ సౌకర్యాలు వున్నవి. నిజాంసాగర్, వైరా, పాలేరు ప్రాజెక్టులు తప్ప మిగిలినవన్ని పాత చెరువులే. వాటిని రిపేరు చేయించటానికి ప్రభుత్వము ఏ చర్యా తీసికొనటం లేదు. వరంగల్లు జిల్లాలో 30 వేల ఎకరాలు సాగు అవుతున్న చెరువులు వున్నవి. లక్నవరం, రామప్ప, పాకాల, ఘనపురం మొదలైన చెరువులు వున్నాయి. వాటికి గండ్లుపడి అధ్వాన్న స్థితిలో వున్నాయి. వాటికి సరిఅయిన తూములు లేవు. అందువల్ల సగము భూములు కూడా సరిగా సేద్యం కావటంలేదు. చెరువుల క్రిందవున్న కాలువలను కూడా రిపేరు చేయించటం లేదు. పాకాల చెరువు విషయం నేను మంత్రిగారికి అనేకసార్లు మనవిచేశాను. అనేకసార్లు రాయబారాలు వచ్చాయి. 1956 లో ఒక కాన్ఫరెన్సు జరిగింది. దానికి అప్పటి ఉపమంత్రి రాజలింగం గారు కూడా హాజరయినారు. కావలిస్తే కాంట్రిబ్యూషన్ ఇస్తామని చెప్పినా కూడా ఆ సమస్య ఇంతవరకు పరిష్కారము కాలేదు. **Waste** అవుతున్న వాటిని అరికట్టటానికి చర్యలు తీసుకోకుండా ఆయకట్టును తగ్గించాలా, వద్దా అనే విషయమును గురించే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుండి ఛీఫ్ ఇంజనీరుకు **files** తిరుగుతున్నాయి. ఇంజనీర్లు, మంత్రిగారు కూడా ఆ ప్రాంతమును చూచారు. కాని ఇంతవరకు ఏమీ చర్యలు తీసికోలేదు. నిజాంసాగరు ప్రాజెక్టు వుంది. ప్లాన్ ప్రకారం 2 లక్షల 70 వేల ఎకరాల ఆయకట్టు దీని క్రిందకు రావలసివుంది. కాని 1,80,000 ఎకరములు మాత్రమే ఈనాడు సాగులో ఉంది. దానిక్రింద వున్న కాలువలను మరమ్మత్తు చేయిస్తే యింకా కొంత భూమి సాగులోనికి వస్తుంది.

తెలంగాణాలో మూసి, పాలేరు నదులు ముఖ్యమైనవి. వాటిక్రింద కొన్ని

ఇరిగేషన్ స్కీములు వున్నాయి. చాలా [illegible] వాటి [illegible] ఉంటాయి
వాటిని పూర్తిం [illegible]. కాని వాటిని [illegible]
లేదు. ఆ మొత్తము [illegible]పోతున్నాయి.

మైనరు [illegible] కాలువలు [illegible] చెప్తున్నారు. [illegible]
గుంటూరు జిల్లా పెట్టు[illegible] [illegible]
లేట్లు - ఏదో [illegible] ప్రకారం [illegible] చేస్తున్నారు. [illegible]
మొత్తం, పాలేరుకు [illegible] [illegible]. కాని
వీటిని బాగుచేయుటకు ప్రభుత్వం [illegible]. [illegible] ఇరి
గేషన్ వసతులు. వీటిని బాగుచేయుటకు ప్రభుత్వం [illegible] ప్రయత్నించుటలేదు.
మైనరు ఇరిగేషన్ క్రింద, తెలంగాణాలో 43 వేల చెరువులు ఉన్నవి. వాటిలో
దాదాపు మూడువేల, ఐదువందల చెరువులు తెగిపోయినట్లు ప్రభుత్వ లెక్కల
ప్రకారం తెలుస్తున్నది. అంటే ఆ చెరువుల క్రింద 2 లక్షల 30 వేల ఎకరాల
ఆయకట్టు ఉన్నది. కాని [illegible] ఇంతవరకు ప్రభుత్వం [illegible]
చర్యలు తీసుకోనలేదు. మొదటి ప్రణాళికలో [illegible] ముఖ్యముగా 1 1/2 లక్షల ఎకరాల
భూమి నాసుకు రావచ్చునని చెప్పబడింది. 1956-57 వ మైనరు ఇరిగేషన్ చెరు
వుల విషయంలో ఆంధ్ర ప్రదేశ్ 55.81% ఖర్చుచేశామని ప్రభుత్వ రికార్డ్స్
చెబుతున్నాయి. కాని ఆ పనులు మాత్రం [illegible] జనరల్ స్టేట్
మెంటు యిచ్చారు. [illegible] ముఖ్యముగా [illegible] అహార సమస్య
క్లిష్టతరమౌతుంది. [illegible] ఖర్చు చేసినట్లయితే, మనకు అత్యవసర
మైన వరి ధాన్యాన్ని పండించవచ్చు. ప్రజలు నాగార్జునసాగర్ మొదలైన
ప్రాజెక్టులు [illegible] వాళ్లు [illegible]. వాళ్లు [illegible]
ఉన్న నీటి వసతులను బాగుచేయించి, వాటికి నీరు అందించినట్లు [illegible]
రైతుల నాసుభూతిని ప్రభుత్వం [illegible]. ఈ చెరువుల [illegible]
మరమ్మత్తులకు [illegible] దరఖాస్తులు పెట్టుకొన్నప్పటి, దానికేసి చూచినపాపాన
యెవరు పోవడములేదు అసలు ఈ P.W.D అలక్ష్యానికి నిలయము. రెడ్ టేపిజమ్ కు
ప్రఖ్యాతివడసినది. ఈ విషయాన్ని ప్లానింగ్ మంత్రిగారే, గౌహతి కాంగ్రెస్
మహాసభలలో, [illegible] చూచాము. ఉదాహరణకు ఒకటి
రెండు మనవిచేస్తాను. పాలే[illegible] చెరువు [illegible] దరఖాస్తు పెట్టుకొంటే,
"ఆ చెరువు బాగుచేసినట్లయితే, యింకో చెరువుకు నీరు రా"దని దరఖాస్తు పెట్టు
కొన్న రెండు సంవత్సరాలకు జవాబు పంపినారు. అట్లా కాదని సహేతుకంగా
మరొక దరఖాస్తు పెట్టుకొంటే యింతవరకు జవాబు లేదు. అట్లాగే మహబూబా
బాదు, చింతలపూడికి జరిగింది. [illegible] యింకో చింతలపూడి ఉన్నదని ఆ
చెరువును బాగుచేశారు. పోనీ P.W.D లో ఉద్యోగస్తులు తక్కువ ఉన్నారాఅంటే

వేలకొలది ఉన్నారు. ఛీఫ్ ఇంజనీర్లు ఏడుమంది ఉన్నారు. కాని వారందరూ అదొక మనస్తత్వంతో ప్రవర్తిస్తున్నారు. వారిని [illegible] యిష్టే మార్చివేస్తూ ఉంటారు. ప్రజలు 1/4 contribute చేస్తున్నారు, ఆ స్కీము లను వెంటనే తీసుకుంటామని ప్రభుత్వం చెప్పింది. కాని ఆచరణలో అట్లా చేయుటలేదు. ఇరిగేషన్ కమిటీలు, అడ్వయిజరీ [illegible] చెప్పారు. ఈ సంవత్సరం ఆర్డర్సు ప్యాసు చేశామని అంటున్నారు. కాని అవి అమలులోకి రావడానికి ఎంత కాలం పడుతుందో తెలియదు.

తెలంగాణాలో 1⅛ కోట్ల యెకరాలు వ్యవసాయమునకు లాయికీ అయిన భూమి ఉన్నది. 14% భూమి కాలవలవల్ల గ్యారెంటీడ్ యిరిగేషన్ కలసి అంటే 2 లక్షల ముప్పదివేలు యకరాల భూమి ఉన్నది. మిగతా రిస్ గానము చెరువులు, బావులు ఆధారంగా ఉన్న భూములు. అందుచేత తెలంగాణాలో గ్యారంటీ వ్యవసాయం చాల తక్కువ. అందు చేతనే మేము మైనరు ఇరిగేషన్ వసతులను మరమ్మతులు చేయమని పదేపదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. పోచంపాడు ప్రాజక్టు ప్రారంభించవలసి యున్నది. 5 లక్షల రూపాయలు కేంద్రం యిస్తానన్నప్పటికి మన రాష్ట్ర ప్రభుత్వం దానికి ప్లానులు తయారుచేయ నేలేదు. గత సంవత్సరం investigation చేస్తున్నాము అన్నారు. అవసరం అయితే నాగార్జునసాగర్ వద్ద నున్న సామాన్లను తరలిస్తామని చెప్పారు. కనీసం రెండవ పంచవర్ష ప్రణాళిక చివరి దశలోనైనా చేరుస్తారన్న నమ్మకం కలుగుటలేదు. నాగార్జున సాగర్ second stage scheme ను కేంద్రం అంగీకరించేటట్లు కని పించుటలేదు. అందువల్లనే దానిని, నేషనల్ ప్రాజక్టుగా, కేంద్రమే నడుపునట్లుగా ప్రయత్నించమని ప్రజలు ప్రజాప్రతినిధులు యెన్నో విజ్ఞప్తులు చేశారు. కాని దానివల్ల పెద్ద లాభ ముండదని ఈ మంత్రివర్గం పెడచెవిని పెట్టింది. ఈ విష యంలో మన రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం విఫలమైనదనే చెప్పాలి. నేషనల్ ప్రాజెక్టుగా కేంద్రం అంగీకరించితే, దానిని తుదివరకు కేంద్రమే కట్టవలసివస్తుంది.

కృష్ణాబారేజ్‌కు షట్టర్లకొరకు, ఉక్కు సప్లయిచేసే విషయంలో కేంద్రం ఎందుకు ఆలస్యం చేసినది? ఇంతవరకు వాటిని పంపలేదు. ఆ షట్టర్లు త్వరగా ఏర్పాటు చేయకపోతే బ్యారేజీ ఉనికికే ప్రమాదం సంభవిస్తుందని, ప్రముఖ యింజనీర్లు, ఎస్టిమేట్సు కమిటీవారు కూడ చెప్పారు. 1½ లక్షల యెకరాల భూమి దానిక్రింద సాగు అవుతున్నప్పుడు, యెందుచేత యింత కాలం అశ్రద్ధ వహించ వలసి వస్తున్నది? కేంద్రంపై ఒత్తిడితెచ్చి అయినా అది త్వరగా లభించేటట్లు చూడాలి.

మైనరు ఇరిగేషన్‌కు పదికోట్ల రూపాయలు డబ్బు రానున్నదని చెప్పారు. చివరకు 15 లక్షలు మాత్రమే వచ్చింది అన్నారు. రావలసిన విషయాలలో

రాష్ట్రప్రభుత్వం తగిన శ్రద్ధ వహించి, రాబట్టుటకు పూనుకోగలదని ఆశిస్తూ యింతటితో ముగిస్తున్నాను.

Sri D. Gopala Rao (Jaggampeta) : Mr. Speaker, Sir; I confine my observations and try to represent to this House and to the Government the disappointment of the people of Peddapuram Taluk in general in East Godavari District, for not having made any provision in this budget for the Eleru project. It concerns eight members of the Legislature ; and successive memoranda have been presented to the Government. If this project were to come into fruition, I am sure that more than a lakh tons of food-crops can be produced. The other day when the hon. Minister for Agriculture came to those parts he was presented with a memorandum ; he has seen the draught which played havoc and he was sympathising with the whole people ; but actually if we were to trace out the history of this Eleru project, it is a thing that has been sponsored by late Sri Prakasam Patulu when he was the Revenue Minister in Madras Govt. It was from that time onwards this project was being considered and investigated. The present Chief Minister, when he was the Minister for Public Works, was pleased enough te appoint a Committee and the investigation was completed. It is an ambitious scheme where waters of an erratic hill-stream were to be harnessed. It will give great benefit to several villages, at least six. Not only it gives alluvial water for the crops but also plays an important part in eradicating floods. This is a scheme which, I was told, would cost the Government about 2.75 crores and by the sale of the tank bund alone the Government would be able to realise 1.5 crores and by betterment and by extra irrigation of 50 thousand acres, the scheme will pay the Government at least seventy per cent. Why such an ambitious scheme was not given priority is a great disappointment. We have on the cabinet two hon. Ministers representing East Godavari District aud we are rather disappointed that they have not shown sufficient weight for the early fruition of this scheme.

There is also an alternative suggestion that if this scheme were to be taken up on a co-operative basis money would be found, provided the Government will give it to the co-operative Society or whatever it is and that after ten yeares the scheme might be handed over to the Government with no cost. This, as I was telling, is an erratic hill-stream and sometime when people need water they do not get water more often it damages the people when the ryots do not need water. So in the spring as well as in the rainy season, the ryots under this system of irrigation, which is an alluvial water, are suffering great havoc. I am told that even the economists have recommended to the Planning Commission to see that where quick results could be had

priority should be given to this and I hope the Government will at least provide some money for taking up this scheme as early as possible. I am told that the Superintending Engineer has kept the papers for long time with him but they are now with the Chief Consulting Engineer to the Government of Andhra Pradesh: and when these recommendations reach Sri Trivedi who was here as Governor and who knows something about the Eleru project and who is now in charge of of the Power and Irrigation section, I am sure he will have a soft corner, provided this Government will hasten up to send the papers. About this scheme, as I was telling, 8 members of the Legislature have been, in time and out of time, representing to the Government, but we are disappointed to see that no provision has been made even for the maintenance of the existing channel. Since it is a hill stream, sometimes floods come and just silt up the feeding channels, and the ryots to give a certain amount of money for the clearance of the silt. But after the Government have taken over these things, not even maintenance is done for this and the ryots under this are suffering a great lot.

It will not be out-of-place for me to say that with the disappointment of the people, there is no point for some of our assembly Members to continue there if this scheme is not taken up before the calendar year of 1959. We do hope that the Government would realise the importance of this scheme. It is a very self-supparting and equally returning one and I request the Government to pay special attention to this and bear our representation.

Thank you,

శ్రీ రామచంద్రరావు (సుల్తానాబాద్-జనరల్) : అధ్యక్షా! గౌరవనీయు నీటి పారుదలశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును నేను బలపరుస్తున్నాను. వ్యవసాయ అభివృద్ధికి నీటి పారుదల సౌకర్యాలు చాలా అవసరం. ఆంధ్ర ప్రాంతంలో సర్కారు జిల్లాలు ఈ నీటి పారుదల సౌకర్యాలవల్లనే అభివృద్ధి చెందాయి. ఈ సౌకర్యాలు లభించినట్లయితే మనం వ్యవసాయానికి ఎంతైనా సేవ చేయగలుగుతాము. భూసంస్కరణలు రావాలి. ఈ నీటి పారుదల సౌకర్యాలు ఉన్నప్పుడే భూసంస్కరణలు లాభిస్తాయి. తెలంగాణా ప్రాంతంలో పెద్ద లేక చిన్న ప్రాజెక్టులు అంత చెప్పుకోతగ్గవి లేని కారణాలచేతనే ఈ ప్రాంతం వెనుకబడి ఉంది. కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో ఏ రకమైన ప్రాజెక్టులుకూడ లేవు. ఆదిలాబాద్ జిల్లాలో కదం ప్రాజెక్టు నిర్మాణంవల్ల ప్రజలకు కొంత మేలు జరిగింది. ఈ ప్రాజెక్టు ప్రారంభించి చాలా సంవత్సరాలైంది. కానీ ఈ సంవత్సరం ఈ మంత్రిగారి శ్రద్ధవల్లనే పని చురుకుగా సాగి నిర్మాణం పూర్తైంది. అందుకు వారిని ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను.

17th March, 1958]

[Smt. T. Lakshmikantamma in the Chair.]

మంత్రిగారు చెప్పినట్లు మొత్తం తెలంగాణాకు, లాభం చేకూర్చాలంటే, "పోచంపాడు ప్రోజక్టు నిర్మాణం తొందరగా జరగాలి. మొత్తం ఆంధ్ర ప్రదేశ్, 20 జిల్లాలలో ఆదిలాబాదు, కరీంనగరు ఈ రెండు జిల్లాలే చాల వెనుక బడ్డ జిల్లాలు. కాబట్టి ఈ "పోచంపాడు" ప్రోజక్టు నిర్మాణం జరిగితేనే తప్ప, ఈ రెండు వెనుకబడ్డ జిల్లాలు అభివృద్ధి చెందడానికి వీలులేదు. దీనిని ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్పించుటకు తగిన కృషి చేయవలసి ఉన్నది. ఈ నాగార్జున సాగరం ప్రాజెక్టు యందు మొదటి పంచవర్ష ప్రణాళికలో లేసుండెను. కాని మన మంత్రి వర్గము ప్రయత్నము వలన దానిని నిర్మించే అవకాశం కలిగింది. కేంద్ర ప్రభుత్వాని ఒప్పించారు. కాబట్టి ఆ పని ఇప్పుడు చురుకుగా సాగుచున్నది. అదే విధంగా ఈ పోచంపాడు ప్రాజెక్టును గూడ శీఘ్రమైనంత త్వరలో survey చేయించి, ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలోనే పూర్తి చేయించాలని, మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక ఈ minor irrigation పనులకు ఎంతైనా ప్రాముఖ్యము ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ముఖ్యంగా తెలంగాణాలో, కుంటలు, చెరువులు, ఎక్కువగా నీటి పారుదల మీదనే ఆధారపడి ఉన్నవి. ఎన్నో తెగిపోయిన కుంటలు మరమత్తు లేక అలక్ష్యంగా పడిఉన్నాయి. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, వాటిని survey చెయ్యడంగాక వృధా కాలయాపన చేస్తున్నారు. తీరా survey చేసిన తరువాత, ఇవి feasible కావని, వీటివల్ల లాభం లేదని వెనుకపడేయడం జరుగుతున్నది. ఇది చాల శోచనీయమైన విషయం. వాటిని బాగు చేయడానికి ఆర్థికంగా స్తోమత్తు లేనప్పుడు Betterment Tax వేసి ఏదో విధంగా వాటిని పూర్తి చేయిస్తే పేద ప్రజలకు ఎంతో సౌకర్యం చేకూర్చిన వాళ్ళము అవుతాము. ఇవన్నీ చెడిపోయిన కారణంగా అక్కడి ప్రజలు ప్రొద్దస్తమానం కష్టపడి, చిన్న చిన్న కాలువలను త్రవ్వుకుంటూ వస్తున్నారు. ఒక్కొక్కప్పుడు, వాళ్ళల్లో వాళ్ళకే సరిపోక దెబ్బలాడుకొని ఆ సంవత్సరం కాలువలను త్రవ్వుకోనక పంటలు పండించ లేక పోతూ ఉన్నారు. కాబట్టి వీటికి Revenue depratment అయినా Irrigation departmant అయినా వారి స్వాధీనంలోకి తీసుకొని, ప్రతి సంవత్సరం కొంత డబ్బును అదనంగా వీటికొరకు కేటాయించి కాలువలను తీసేటట్లు ఏర్పాటుచేస్తే పంటలకు ఒక స్థిరత్వం, రైతులకు ఒక స్తోమతు ఏర్పడుతాయి.

కావున ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, ముఖ్యంగా ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలని మనవి చేస్తూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందులకు తమకు నా ధన్యవాదాలు అర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. సత్యనారాయణరాజు:-అధ్యక్షా ! ఈ దినము నీటి పారుదల శాఖ అమాత్యులు, వారి demand ను ప్రతిపాదిస్తూ, కొన్ని విషయాలు చెప్పారు. ముఖ్యంగా వారు, major projects గురించి చాల మట్టుకు చెప్పారు. వీటివల్ల ప్రజలకు ఎంతవరకు ఉపకారం కలుగుతున్నదో, ఇదివరకు మేము చాలా సార్లు చెప్పాము. వారి ఉపన్యాసంలో, కేవలం ఈ major projects గురించే వారు హెచ్చుగా కేంద్రీకరిస్తున్నట్లు కనబడుతున్నది. కాని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటి మీద ఉన్న శ్రద్ధను కొంచెము తగ్గించి, ఈ minor irrigation scheme లకు ఎక్కువ ప్రాముఖ్యము ఇవ్వవలసిందని, పదేపదే చెప్పినా, వారి యొక్క దృష్టి ఇటు మారినట్లు ఎక్కడా కనపడడములేదు.

వారి ఉపన్యాసంలో ఈ major projects నిర్మించే సందర్భంలో, ఎక్కువగా దుబారా ఖర్చులు జరుగుతున్నవని ఇదివరకు అందరూ ఆరోపించిన ఆరోపణలన్నీ, సత్యము కావని, సత్యదూరములు అని చెప్పడం చాల ఆశ్చర్యకరంగా ఉన్నది.

కడప-కర్నూలు, కాలువ గురించి జారీచేసిన రిపోర్టు ప్రకారంగా, రమారమి నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, దానివల్ల ప్రతిఫలం ఎంతవరకు పొందినారో ఆ రిపోర్టులో తెలిపారు అంత ఖర్చు పెట్టినా, అధికంగా ఈ సంవత్సరం, 300 ఎకరాలు మాత్రమే సాగు క్రిందకు వచ్చింది. అక్కడ ఖర్చు పెట్టింది అంతా వృధా అయినదని, చెప్పడానికి సంశయిస్తున్నాను. అంతే కాకుండా, దానికి ఇచ్చే cement concrete lining అంతా వెంటనే పోవడం, దాని కొరకు ప్రత్యేకంగా గత సంవత్సరం ఒక లక్ష రూపాయలు పైచిలుకు, మరమత్తు కోసం ఇవ్వడం, ఈ సంవత్సరం కూడ, ఒక లక్ష 70 వేల రూపాయలు కేటాయించి మరమత్తు చెయ్యడం జరుగుతున్నది. ఈ ఖర్చును ప్రభుత్వము ఏ విధంగా సమర్థిస్తారో చెప్పవలసి ఉన్నది.

అంతేకాక ఈసంవత్సరం రూ. 59 లక్షల 26 వేలు, ఖర్చు చేసినట్లు ఉన్నది. వచ్చే సంవత్సరం 26 లక్షల రూపాయల ఖర్చుతో further improvements చెయ్యడానికి ప్రభుత్వము తలపెట్టినట్లు చూపిస్తున్నది. ఈ విధంగా ఖర్చు చేస్తే దీనిని ఎలాగ సమర్థిస్తారో, ఇక ఇప్పటి నుంచి ఇది ఎంత లాభసాటిగా ఉంటుందో, ప్రభుత్వం జవాబు చెప్పవలసి ఉన్నది. మొత్తం మీద డబ్బును అప్పుగా తీసుకు వచ్చి దీనిమీద ఖర్చు పెడుతున్నాము. వడ్డీతోసహా ప్రతి సంవత్సరం దీనిని **maintain** చేసే సందర్భంలో, మొత్తం 5 లక్షల 75 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. దాని యొక్క ప్రతిఫలం ఏ విధంగ ఉంటుందో, ఏలెక్క ప్రకారం అంత ఖర్చు పెట్టడానికి సాహసిస్తున్నారో మంత్రిగారు చెప్పవలసి ఉన్నది.

ఇదేవిధముగా medium projects వున్నాయి. వారు ఎక్కడా దుబారా లేదని చెప్పడం ఆశ్చర్యంగా వున్నది. గంభీరమ్మగెడ్డ గురించి ప్రశ్నల సమయంలో చెప్పారు. దానికి ఎకరానికి 700 రూపాయలు ఖర్చు పెట్టవలసివస్తుంది. అది ఎట్లా remunerative అవుతోందో ఆలోచించారా అని ప్రశ్నిస్తే backward areas కాబట్టికొన్ని unremunerative projectsను కట్టబోతున్నాం అన్నారు. అటువంటి backward areas ఎన్నో వారి దృష్టికి తీసుకువచ్చాము. రమారమి 1950 సంవత్సరము నుంచి చీపురుపల్లి తాలూకాలో ఎన్నో ప్రాజెక్టులు వారిదృష్టికి తెచ్చాము. వాటిపై ఎకరానికి 200 రూపాయలు, 250 రూపాయలు, 300 రూపాయలు కంటె ఎక్కువ ఖర్చుకాదని చెప్పినా అవి remunerative కాదని త్రోసి వేస్తున్నారు. కాని ఆ సందర్భంలో అదే ప్రాతిపదిక తీసుకున్నట్లయితే గంభీరమ్మ గెడ్డ ఏ విధముగా సమర్థనీయ మవుతుందో మంత్రిగారే చెప్పాలి. అదికాక నారాయణపురం కట్టు ఒకటి తీసుకువచ్చారు. దానివల్ల యిదివరకు ఉపయోగం అయినదానికంటె అదనంగా నీరువచ్చేదిగా లేదు. కాని దానిమీద మరికొంత ఎత్తుగావున్న నందివాడదగ్గర కట్టినట్లయితే అధిక భాగానికి supply వస్తుందని ఎన్నోమార్లు వారిదృష్టికి తీసుకురావడమైనది. దానిపై కూడా శ్రద్ధ తీసుకోలేదు. దీనినిబట్టి చూస్తే ఇది లాభసాటి కాదని, ఇది ప్రయోజనకరం కాదని అవసరార్థం సమయానుకూలంగా దానిని అమలు చేయడం జరుగుతున్నదని బోధపడుతుంది. ఇది ప్రజలకు ప్రయోజనకరంగా వుంటుందా, వుండదా అని ఆర్థికమైన లెక్కలు తీసుకుని పని చేస్తున్నట్టుగా కనుపించదు. ఆ దృక్పథం మారవలసి వుంటుంది. అంతేగాని కొంతమంది వ్యక్తుల సిఫార్సులనుబట్టి చేస్తే అది లాభసాటిగా వుండదని మనవి చేస్తున్నాను. Minor Irrigation కు హెచ్చు ప్రాముఖ్యత యిస్తాం అన్నారు గాని ప్రస్తుతం యివ్వడంలేదు. దీనికి ⅓ వంతు contribution యిస్తే చేస్తామని మంత్రిగారు అన్నారు. ఆ విధముగా చాలమంది ముందుకు వస్తున్నారు. మా చీపురుపల్లి తాలూకాలో ఎన్నో చెఱువుల గురించి petitions పెట్టాము. ప్రతి సంవత్సరము వర్షాభావము చేత పంటలు చాలా మట్టుకు పోయినాయి. ఆ సంగతి నవంబరులో ముఖ్యమంత్రిగారికి అభ్యర్థన చేశాము. డిశంబరు 2 తేదీ నుండి 6 వరకు ఆయన పర్యటన చేశారు. అప్పుడు వారికి అనేక దరఖాస్తులు యిచ్చినాము. వాటిసంగతి చెప్పలేదు. పంటలు పోయినందువల్ల కలెక్టరు గారికి represent చేశాము. పోయిన పంటలసంగతి చెప్పగా వారు మమ్ములను తాలూకాలో పర్యటన చేసి వివరాలు తెలియ చేయుమన్నారు. నేను, శ్రీ కొత్తపల్లి పున్నయ్య, శ్రీ సత్యనారాయణ చౌదరి, మేము ముగ్గురము ప్రత్యేకంగా తాలూకాలో పంటపోయిన గ్రామాలు తిరిగి, అంకెలు సేకరించి, కలెక్టరుగారి ముందు పెట్టాము. ఇప్పటికీ ఏ రిపోర్టు యిచ్చారో తెలియదు.

మొన్నకూడా రివిన్యూ మంత్రిగారు చీపురుపల్లి తాలూకాను కరువు ప్రాంతంగా చేసే విషయంలో కలెక్టరు రిపోర్టుకోసం వ్రాస్తున్నామని సెలవిచ్చారు. 2 మాసాలైనది. ఇప్పటికీ రిపోర్టువచ్చిందో లేదో తెలియదు. చీపురుపల్లి తాలూకాలో తీవ్రపరిస్థితులున్నాయి. ఇప్పటికైనా సరే నీటిపారుదల శాఖా మంత్రిగారు భోగట్టాచేసి చీపురుపల్లి తాలూకాకు అధిక ప్రాముఖ్యత ఇచ్చి అది కరువు ప్రాంతమని నిర్ధారణచేసి అక్కడి గడ్డలకు ఆనకట్టలు కట్టి కరువు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ తాలూకాలోని గడ్డలకు ఆనకట్టలు కట్టాలని 1955 వ సంవత్సరం నుంచి విజ్ఞప్తిచేస్తున్నాను. తరువాత వాంద్రంగి Channel కు 5 సంవత్సరాల క్రిందట Proposal పెట్టినాము. 96 వేల రూపాయల ఖర్చుతో సుమారు నాలుగయిదు గ్రామాలకు పనికి వచ్చేది ఆ ప్రాజెక్టు. ఎకరానికి 250 రూపాయలు మాత్రమే ఖర్చవుతుంది. అది Remunerative Scheme కాదని ప్రభుత్వం ఉంచేశారు. ఈ రెండు గడ్డల గురించి మంత్రిగారు వెంటనే శ్రద్ధ తీసుకోవలసినదని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వీరయ్య (నర్సపూర్) : అధ్యక్షా! నీటి పారుదల మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని విషయాలు సంగ్రహంగా వారి దృష్టికి తేదలచుకున్నాను. తెలంగాణాలోనూ, మన దేశంలోనూ చాల మట్టుకు ఆహార కొరతవుంది. ఆహార కొరత పోవాలంటే రైతులకు నీటి పారుదల సౌకర్యములు కలిగించాలి. నీటి పారుదల సౌకర్యములవలన పంటలు ఎక్కువగా పండిన ఆహార కొరత పోవును. పెద్ద ప్రాజెక్టులవలన అన్ని ప్రాంతాల రైతులకు చాలా లాభం కలుగదు. పెద్ద ప్రాజెక్టులకు ధనం చాలా వ్యయమగును గాని వాటి వలన కొన్ని ప్రాంతాలకు మాత్రమే లాభము కలుగును. అట్టి ప్రాజెక్టులక్రింద భూములు సాగులోకి వచ్చేవరకు కనీసం 10 సంవత్సరములు పట్టును. అంత వరకు వాటిపై ద్రవ్యం ఖర్చు చేయవలసివస్తుంది. మనరాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టులు కొన్ని వున్నవి. చిన్న చెఱువులు, కుంటలు కూడా చాలవరకు ఉన్నవి. వాటి పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. తెలంగాణాలో జాగీర్లు రద్దయిన తరువాత కొన్ని చెఱువులు, కుంటలు మరమ్మతు లవుతూ వున్నవి. జాగీరు గ్రామాలలో జాగీర్దారులు తమ కాలములో వాటిపైన ఎలాంటి శ్రద్ధయు చూపలేదు. కట్టలు, అలుగులు, తూములు పాడుపడివున్నాయి. జాగీరులు రద్దయిన తరువాత చెఱువులు, కుంటల మరమ్మతు ప్రభుత్వంవారు చేస్తున్నారు. కాని చాలమట్టుకు అవి చేయక పోతేనే బాగుండేది అనే స్థితికి రైతులు వచ్చినారు. ఎందుకంటే 9 గజాల లోతు నీరున్న చెఱువును మరమ్మత్తులు చేసి, అలుగులు దించి low level చేసి ఎక్కువ నీరు నిలువలేకుండా చేస్తున్నారు. ఎక్కువ డబ్బు అలుగులపైన ఖర్చుపెడు

యున్నారు. చెరువు కట్టలపైన మన్ను పోసి వాటిని ఎత్తుచేసి తూములు బాగుచేసి నీరు నిలిచేటట్లు చేయక అలుగులు దించుటవలన నీరు నిలువ తక్కువయినందు వలన పూర్వం సాగుబడి అయే భూమికంటె తక్కువ సాగుబడి అగుచున్నది. దానికి 7 వేల రూపాయలు ఖర్చుపెడితే అది యేమి లాభసాటి ఖర్చో మంత్రి గారు గమనించవచ్చు. "చెరువుకట్టను ఎత్తుచేసి అలుగులుకూడా ఎత్తు చేస్తే ఇంకా ఎక్కువ భూమి సాగులోనికి వచ్చే ప్రయత్నం చేయాలంటే, మాకు ఎకరానికి 200 రూపాయలు మాత్రమే మంజూరవుతుంది; 200 రూపాయలుకంటె ఎక్కువ ఖర్చుచేయజాలము. అందుచేత దీని కట్టలు పెంచజాలము" అంటారు. కట్ట, తూములు మరమ్మత్తులకు కాక, అలుగులు దింపించి నీళ్ళు పోయే త్రోవలు చేయడానికే ప్రభుత్వమువారు అత్యధికంగా ఖర్చుచేస్తారు.

నరసాపురము తాలూకాలోని పూరాపాయిగా జాగీరు గ్రామాలలోని చెరువులను మరమ్మత్తు చేస్తూనేవున్నారు. కాని వారు చెయ్యి పెట్టి బాగుచేయించిన చెరువులన్నీ మరీ అధ్వాన్నస్థితిలోనికి దిగుతున్నవి. అక్కడి రైతులు అసంతృప్తిని పొందుతున్నారు. సర్వే పార్టీవారు సర్వేచేసి Plan ను పైకి పంపిస్తే యే నజారతునుంచో, లేక Chief Engineer నుంచో ఆ స్కీమును రద్దొబదులు చేసి క్రిందికి పంపుతారు. ఒక విషయము గుర్తు చేస్తున్నాను. చాల కాలము నుంచి ఒక అలుగు వుంది. ఆ సర్వేపార్టీ వారు అలుగు అక్కడనేవుంది అని Plan పంపిస్తే Chief Engineer ఆ అలుగు యొక్క దిశ మార్చి ఇంకొక దిశ నుంచి పెట్టమనడంవల్ల సాగుబడే అయ్యే భూమి కూడా కయ్యలుపడి సేద్యానికి పనికి రాకుండా పోతున్నది. నేను కలెక్టరుగారికి 50 చెరువుల list యిచ్చినాను. మొకాబు పోయి చూసి వచ్చిన తరువాత Executive Engineers పిలిపించారు. వారికి ఆ 10, 12 చెరువులను చూపించాను. అక్కడి రైతుల అభిప్రాయము సరియైనదనే కలెక్టరుగారు కూడా అన్నారు. కాని ఇది technical work కాబట్టి మనకు తెలియదు. వారు ఏది చేసినా మంచిదే అంటారు. అక్కడి గ్రామస్థులు వందలాది సంవత్సరాలనుంచి నివసిస్తున్నారు. ఈనాడు survey పార్టీవారు మాచి ఈ అలుగు ఇక్కడ పనికిరాదు; తూము ఇక్కడ కాకుండా పైకి పెట్టాలి అంటే అక్కడి రైతులకు ఎలాంటి ప్రయోజనమున్నదో ఆలోచించాలి. సర్వే అయిన తరువాత 3, 4 సం॥ ల వరకు మంజూరు వచ్చుట లేదు. ఈ జాగీరు గ్రామాల్లో ఎన్నో చెరువులు గండ్లుపడి మరమ్మత్తులుకాలేదు. సర్వే మాత్రమే అవుతున్నవి. కాని మరమ్మత్తులు అవటములేదు. చెరువు కట్టలు, తూములు బాగుచేస్తున్నారు. కట్టు కాలువలు బాగుచేయనంత వరకు ఆ చెరువులలోనికి నీరు సరిగారాదు. చెరువు కట్టలు ఎంతవరకైతే బాగుచేయమో అంతవరకు ఆ చెరువులలోనికి నీరు రాజాలదు. చెరువుకట్టలపైన మన్ను పోయుచున్నారు. మూడు గజముల

వెడల్పు కట్ట వుంటూ వుంటుంది. క్రొత్తగా మరమ్మత్తు అయ్యే చెరువులపైన ఒక గజము గట్టునే పోస్తున్నారు, వానపడిన తరువాత ఆ మన్ను క్రిందికి జారిపోతుంది. చెరువు కట్టమీదనుంచి వున్నస్రోవలు చెడిపోయినవి. మెదక్ జిల్లాలో ఏమొక్క పెద్ద ప్రాజెక్టు లేదు. నిజామాబాద్ జిల్లాలో నిజామ్‌సాగర్ ప్రాజెక్టు వుంది విద్యుచ్ఛక్తి కొరకు దేవునూరు ప్రాజెక్టు వుంది. కాని ఏదో కారణములవల్ల ఆ ప్రాజెక్టుపని నిలచిపోయింది అని తెలుస్తున్నది. నక్కవాగు హల్ది ప్రాజెక్టు, నల్లవాగు ప్రాజెక్టు కట్టాలనే ఉద్దేశ్యముతో ఇదివరకే సర్వేచేసి Estimates తయారుచేసి వున్నారు. కానిఇప్పటి బడ్జెటులోగాని, యీ పంచవర్ష ప్రణాళికలోగాని చేర్చినట్లు కనపడదు. మెదక్ జిల్లాకు ఈ మూడు ప్రాజెక్టులు అవసరము. అన్ని జిల్లాలకంటె ఒకటే జిల్లాలో తరి సేద్యము ఎక్కువ అవుతున్నది. నీటి పారుదల సౌకర్యములు రైతు లకు కల్పించనంత వరకు ఆహార కొరత తీరదు. ఎక్కువ భూమి సాగుబడి కావా లంటే కట్టలను ఎత్తుగా పోయించి ఎక్కువ నీరు నిలువచేసే ప్రయత్నాలు చేయు వలయును. ఇట్లు చేసిన రెండు పంటలు పండుతవి. ఎక్కువ ధాన్యాన్ని పండించ టానికి అవకాశం వుంటుంది. చిన్న గుంటలు ఆంధ్ర ప్రాంతములో Revenue Department మరమ్మత్తు చేస్తారు. తెలంగాణా ప్రాంతములో అటువంటి అధికా రాలు Revenue Department కు యివ్వడం లేదు. 40 వేలు రూ॥లు Minor Irrigation కొరకు కేటాయించామని చెప్పారు. ఏ పరిస్థితులలో అయినా చెరువు కట్టలు తెగిపోతే వాటికి మరమ్మతు చేయడానికి పూనుకోవాలి. చిన్న ఆయకట్టు కలిగిన చెరువులకు Revenue Department వారు చూడడము లేదు. Irrigation Department వారు చూచుట లేదు. పరిస్థితి చాల అధ్వాన్నముగా వుంది ఈ కుంటలనుంచి సాగు అయ్యే భూమికి శిస్తువసూలు చేస్తున్నారు. కాని వాటిని మాత్రము సరిచేయడము లేదు. నీటి పారుదల సౌకర్యాల కొరకు వారినుంచి శిస్తు వసూలు చేస్తున్నాము కాబట్టి వారికి సౌకర్యాలు కలిగించే బాధ్యత ప్రభు త్వము మీద వుంది. చిన్న కుంటల మరమ్మతు చేయించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. కొండలరావు (వేమునూరు) : అధ్యక్షా! ఈ రోజున గౌరవనీయు లైన ఇరిగేషన్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు మీద్వారా మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములో చాల మంది వ్యవ సాయము మీద ఆధారపడి వున్నారు. మన రాష్ట్రముయొక్క గాని, దేశము యొక్కగాని ఆర్థిక వ్యవస్థ బాగుపడాలంటే ఇరిగేషన్ కార్యక్రమాలు ఎక్కువ అభివృద్ధి కావాలి. వాటిని దృష్టిలో పెట్టుకొని రెండవ పంచవర్ష ప్రణాళిక కాల ములో ఇరిగేషన్ కార్యక్రమాలు రూపొందించిరి. ఈ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వంవారు రూపొందించి వాటిని అమలు జరుపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వా లకు ఆదేశాలు ఇచ్చారు. వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి పనికి ప్రాముఖ్యము

యిచ్చే డిమాండును మనం ఈ రోజు తీసుకొంటున్నాము. ఇరిగేషన్ కార్యక్ర మాలను మూడు రకాలుగా విభజించవచ్చు. minor irrigation కార్యక్రమాలను గురించి ఆలోచించి నట్లయితే ఒకటి రెండు విషయాలు చెప్పవలసి వుంటుంది. పోచంపాడు ప్రాజెక్టుకు సర్వే అయినా ఇంత వరకు జరుగలేదు. శ్రీ కె యల్. రావుగారు హైదరాబాదు వచ్చినపుడు ఈ ప్రాజెక్టు విషయములో కనీసము 5 కోట్లు ఖర్చుపెట్టిన 3 లక్షల ఎకరాలు సాగులోనికి తీసుకొని రావచ్చునని చెప్పారు. అది పూర్తి చేసినచో చక్కని అవకాశాలు కలుగుతవని చెప్పుతున్నాను. ఈ ప్రాజెక్టు ఇప్పుడయినా మొదలు పెట్టడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారని మనవి చేస్తున్నాను కృష్ణాబరాజ్ పూర్తి అయింది. రాకపోకలు జరుగుతున్నవి. కాని దానికి కావలసిన shutters మాత్రం అందుబాటులో లేవు. సెంట్రల్ గవర్నమెంటుపై ఒత్తిడి తీసు కొని వచ్చి దానికి కావలసిన ఉక్కు సరఫరా చేసి యీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారని మనవి చేస్తున్నాను. తెలంగాణాకు సంబంధించినంత వరకు minor irrigation కార్యక్రమాలు ప్రాధాన్యము వహిస్తున్నాయి. తెలంగాణాలో అనేక medium irrigation కార్యక్రమాలు వున్నవి. వాటిలో కొద్ది ప్రాజెక్టులు మాత్రమే అమలు జరుపబడుతున్నవి. నానిఝోజక వర్గములో మానులంకాసాగర్ ప్రాజెక్టు వుంది. 1950 సంలో సర్వే చేయబడింది. ఈ కార్యక్రమము మొదలుపెట్టి 1 లక్ష 50 వేలు ఖర్చు పెట్టిన తరువాత ప్రభుత్వము ఆకార్యక్రమాన్ని ఆపుచేసింది. 10 సంవత్సరాలైనా యీ ప్రాజెక్టు ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఇది ఏ పరిస్థితిలో వున్నదో ప్రభుత్వము చూడవలసివున్నది. దానిని ఎపుడు తీసుకొనడానికి నిర్ణయిం చింది చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మీడియం ప్రాజెక్టులను అమలు జరిపినట్లయితే తొందరగా ఫలితములు కలు గుటయే కాకుండా పేద ప్రజలకు పనులు కల్పించడానికి అవకాశము ఏర్పడుతుంది. తెలంగాణాలో మరమత్తు కావలసినవి మూడు వేల వీడువందల చెరువులు ఉన్నట్లు మొదటి పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన అంచనాల ప్రకారము తేలినది. కాని వాటిలో వెయ్యి చెరువులు మాత్రమే బాగుచేయించడము జరిగింది. తెలంగాణాలో మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ వల్లనే చాలవరకు భూమి సాగవుతున్నది. కనుక కేంద్ర ప్రభుత్వంనుంచి సాధ్యమైనంతవరకు హెచ్చు సహాయము సంపాదించి కట్టలు తెగిన చెరువులను త్వరలోనే బాగుచేయించవలెనని కోరుతున్నాను.

బెజవాడనుంచి ధవళేశ్వరంవరకూ ఉన్న ఫ్లడ్ ఇరిగేషన్ స్కీమ్సు అమలు పరచే నిమిత్తము కేంద్ర ప్రభుత్వం 40 లక్షల రూ. లు ఇచ్చినట్లు చెప్పారు. మా ఖమ్మం జిల్లాలో పుట్టి పశ్చిమ గోదావరి జిల్లాగుండా ప్రవహించి సముద్రంలో చేరే ఎఱ్ఱకాలువవల్ల ఆ జిల్లాలోని రెండు మూడు తాలూకాలలో వేలాది ఎకర ముల పంటకు ప్రగి సంవత్సరం నష్టం వస్తున్నది. అచటి ప్రజలు ఎన్నో మహా

సభలు జరిపి మహజరులు పంపి ఆందోళన చేస్తున్నప్పటికీ కూడ ఇంతవరకూ దానిని గురించి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. దీని విషయమై ఆలోచించమని కోరుతున్నాను. ఫ్లడ్ ఇరిగేషన్ స్కీమ్సు క్రింద తెలంగాణాకు ఎట్టి కేటాయింపు లేదు-ఇచ్చటకూడా కొంతడబ్బు కేటాయించి కొన్ని ముఖ్యమైన పథకములను అమలు పరచమని కోరుచున్నాను.

డిస్ట్రిక్టు ఇరిగేషను కౌన్సిల్సును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వమును మనం అభినందించవలసి యున్నది. జిల్లాలలో ఉన్న అధికారులూ, అనధికారులూ ఒక చోట సమావేశమై ఆ జిల్లాలో ఉన్న ఇరిగేషన్ స్కీమ్సు అన్నిటిని పరిశీలించి వేటిని, వేటిని ముందు అమలు చేయవలెను. వేటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చినట్లయితే ప్రభుత్వం వాటిని సత్వరమే అమలు చేయగలిగి వీలుంటుంది. వాటి ద్వారా సాధ్యమైనంత త్వరలో సత్ఫలితాలను సాధించవచ్చును. కాంట్రాక్టరులను నియమించే విషయమై ఇంజనీర్సుతో మాట్లాడినపుడు ఉద్యోగులు తగినంత మంది దొరకనందువలన సరైన కాంట్రాక్టర్సు లభించనందువల్ల కొన్ని పనులు త్వరగా చేయుటకు వీలుకలుగుట లేదని కొందరు అంటున్నారు. కాబట్టి స్థానికంగా ఉండేవారికి యీ కాంట్రాక్ట్సును అప్పగించినట్లయితే చిన్నచిన్న పనులు తొందరగా చేయడానికి వీలుంటుందని తెలియచేస్తున్నాను. బ్లాకు డెవలప్‌మెంట్ పథకముల క్రింద మూడులక్షల రూపాయలవరకూ ఇరిగేషన్ పనులమీద ఖర్చు చేయవలసి యున్నది. ఐతే తగినంత సిబ్బంది లేనందువల్ల అక్కడ పనులు సరిగా జరగడంలేదు. ఇట్టి పనులను పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటువారు అమలు జరిగినట్లయితే త్వరలో విజయవంతముగుటకు అవకాశముంటుంది. సి. డి. బ్లాకుల ఉద్యోగులు తావులుతప్ప కార్యక్రమాలు అమలు జరపడానికి అవకాశము లేకుండా పోతున్నది. కాబట్టి యీ విషయాన్ని ప్రభుత్వంవారు ఆలోచించవలెనని కోరుతున్నాను. చిన్న చెరువులకు సంబంధించినంతవరకు ఆంధ్ర ప్రాంతంలో ఒక విధానము, తెలంగాణాలో ఇంకొక విధానము అమలులో ఉన్నది. ఆంధ్ర ప్రాంతమునకు సంబంధించినంతవరకు రెండువందల ఎకరములు ఆయకట్టువరకు ఉన్న చెరువులు రెవిన్యూ డిపార్టుమెంటు క్రింద ఉన్నవి. కాని తెలంగాణాలో 10 ఎకరముల ఆయకట్టువరకు ఉన్నవాటిని మాత్రమే రెవిన్యూ టాంక్సుగా భావిస్తారు. రెండువందల ఎకరముల వరకూ ఆయకట్టుఉన్నట్లయితే రెవిన్యూ డిపార్టుమెంటువారు సక్రమంగా పనులు చేయడానికి వీలుండదు. కాబట్టి తెలంగాణాలోని పది పదిహేను ఎకరాలలో ఆయకట్టు ఉన్నటువంటి వరకూ రెవిన్యూ డిపార్టుమెంటు క్రిందనుంచి మిగిలినవాటిని పి. డబ్ల్యు. డి. కి మార్చవలెనని కోరుతున్నాను. ప్రతి జిల్లాలోకూడా ఇరిగేషన్ శాఖ సిబ్బంది తక్కువగా ఉన్నారు. తగినంతమంది టెక్నికల్ స్టాఫ్‌ను నియమించనిదీ పన్నులు తొందరగా సాగవు.

ప్రతిజిల్లాలో ఉండే శాసనసభ్యులు తదితర పెద్దలు అధికారులు ఒకచోట కూర్చొని అన్ని పథకములను పరిశీలించి ఏ స్కీముకు ప్రయారిటీ ఇవ్వవలెనో నిర్ణయించి ప్రభుత్వానికి తెలుపునట్లును: వాటిని ప్రభుత్వము అమలు చేయునట్లును ఏర్పాటుచేయవలెనని మనవి చేస్తున్నాను.

గోదావరీ డెల్టాలో రెండవ పంటకు నీరు సరిగా సరఫరా కావడంలేదు. లోకలైజేషన్ స్కీమును వెంటనే అమలు పరచకపోతే రైతులకు చాల ఇబ్బందిగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ విషయముల నన్నింటినీ మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని వీటన్నటికి సమాధానమిస్తారని ఆశిస్తూ శెలవుతీసుకుంటున్నాను

శ్రీ కె. జగన్మోహనరెడ్డి (పరిగి) : అధ్యక్షా! ఇరిగేషన్ శాఖ మంత్రిగారు ప్రతి పాదించిన పద్దును విమర్శిస్తూ కొన్ని సూచనలు తెలుపదలచుకొన్నాను. మన దేశం సుభిక్షంకావాలంటే ప్రాజెక్టులు అవసరము. నీటిపారుదల చాలఎక్కువ చేసుకోవడం చాలముఖ్యము. ఈ పథకం వలన మేజర్, మైనర్, మీడియం ప్రాజెక్టుగా మనము విభజించుకున్నాము. వాటికి మనము ప్రణాళికలను వేసుకున్నాము. ఆ ప్రణాళికలన్నీ కాగితములలోనేయున్నాయి. కాగితములపైననే మనదేశము సుభిక్షమవుతుందని మనము మురిసిపోతున్నాము. చెప్పడం మాత్రం అధికం. చేయడంమాత్రం చాలా తక్కువని తమ ద్వారా మనవిచేస్తున్నాను. మేజరు ఇరిగేషను స్కీములను సంబంధించినంతవరకు నాగార్జున సాగర్, తుంగభద్రా ప్రాజెక్టు అనేరెండూ పెద్దవి మాత్రమే మనమీనాడు ఏదోవిధంగా అమలు జరుపు కున్నాము. తెలంగాణాలో యీ రెండు ప్రాజెక్టులవలన సాగుకువచ్చే భూమికన్నా, ఎంతో మెట్టభూమి ఇంకా సాగు సౌకర్యములు లేకుండాఉన్నది. ఈ భూములను సాగులోనికి తీసుకొనిరావలెనంటే గోదావరీనదిపైన ఇచ్చంపల్లి, పోచంపాడులవద్ద ప్రాజెక్టులనిర్మించడం అత్యవసరము. ఈ రెండు ప్రాజెక్టులను నిర్మించినతరువాతనే దుర్భిక్షము, దురదృష్టము, తెలంగాణాకు దూరమవుతాయని మాత్రము మనవిచేస్తున్నాను. అదిలాబాద్, నిజామాబాద్ ,కరీంనగర్, వరంగల్లు నల్లగొండ జిల్లాలలో నీటిపారుదల పథకములకు ఎన్నో అవకాశములున్నాయి. వాటిని ప్రభుత్వం అమలు చేయవలెనని కోరుతున్నాను.

పదకొండు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను అమలుచేయవలెనని ప్రభుత్వ కాగితములలోఉన్నది. ఐతేవీటిలో ఐదింటినిమాత్రమే అమలు జరుపదలుచుకున్నట్లు తెలిసినది. ఈ ఐదింటిలోకూడ మూడు స్కీములను మాత్రమే ప్రారంభించారు. తక్కిన రెండు ప్రాజెక్టులు ప్రారంభింపనందుకు ప్రభుత్వమును విమర్శించుతున్నాను. మహబూబ్‌నగరుజిల్లాలో సరళా సాగర్ ప్రాజెక్టు విషయంలో ఎంత పనిజరిగింది, డబ్బు ఏవిధంగా ఖర్చుఅవుతున్నదీ గమనించినట్లయితే ఈ ప్రభుత్వము

ఎంత శ్రద్ధతో పనులుచేస్తున్నదో అర్థమవుతుంది. మహబూబ్‌నగరు, హైదరాబాదు జల్లాలు చాలా దురదృష్టవంతమైన జిల్లాలు. అక్కడ పెద్ద నదులులేవు. నీటిపారుదల అవకాశములు చాలా తక్కువ. కాని అదృష్టవశాత్తూ అప్పర్ కృష్ణా భీమా, కాగ్నా ప్రాజెక్టులవల్ల కొంత సౌకర్యము కలుగవచ్చు. ఈ ప్రాజెక్టులు ఇంతవరకూ ప్రభుత్వ కార్యకలాపాలమీదనే ఆలోచింపబడుతున్నవి. ఈ ప్రాజెక్టులను త్వరలో అమలుపరచి మహబూబ్‌నగరు హైదరాబాద్ జిల్లాలకు నీటి సౌకర్యములను కలుగ చేయవలెనని కోరుతున్నాను. హైదరాబాదు జిల్లాలో లక్కవరం, జుంటపల్లి, చినమూసి మొదలయిన ప్రాజెక్టులను ప్రారంభచేస్తామని చెప్పారు. ఇంతవరకు ప్రతి సంవత్సరము యీ ప్రాజెక్టులు నిమిత్తము డబ్బు కేటాయించడమేకాని అందులో చిల్లిగవ్వకూడా ఖర్చు పెట్టడంజరుగలేదు. ఈ విధంగా చేసినట్లయితే దేశం ఎలాముందుకు పోగలదో అర్థంకావడం లేదు. ఎస్టిమేట్సు పంపించామని ఇంకా శాంక్షన్‌కాలేదని మాత్రమే చెబుతున్నారు. ఎంతకాలం యీ ఎస్టిమేట్సు పరిశీలనలోఉంటాయో ఎపుడు యీ స్కీములను అమలు పరుస్తారో అర్థంకావడంలేదు. ప్రభుత్వము కేటాయించిన డబ్బును వెంటనే ఖర్చుచేయమని మనవిచేస్తున్నాను. మహబూబ్‌నగరు జిల్లాల్లో చెరువులు, గుంటలు, బావులు చాలా ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాదు జిల్లాలో చెరువులు, గుంటలు తక్కువగాయున్నా భావులు అత్యధికముగా ఉన్నాయి. మహబూబ్‌నగరుజిల్లాలో అతివృష్టివల్ల దాదాపు 15 వందల కుంటలు, చెరువులు తెగిపోయినాయి. కాని వాటికి ఇంతవరకు మరమ్మతులు చేయలేదు. వీటిని తొందరగా మరమ్మతుచేయించి పంటలు పండునట్లు చేయవలెనని కోరుతున్నాను. హైదరాబాద్ రాజధానీ నగరంగా నవాబుల కాలం నుంచీ ఉన్నది. హైదరాబాదు జిల్లా చాలావరకు జాగీరుదారుల పాలనక్రింద ఉండేది. ఇదివరకు యీ జిల్లాలలో ఉండే 5 తాలూకాలు ఇపుడు దీనిలోచేర్చ బడినాయి. మూడు తాలూకాలు చాల వెనుకబడిన ప్రాంతాలు. ఈ ప్రాంతములోనే చెరువులను, గుంటలను మరమ్మతు చేయించవలసినదని ఎన్ని సార్లు ప్రభుత్వదృష్టికి తీసుకొని వచ్చినా వీటిని మరమతు చేయడంలేదు. జాగీరుదారులు రైతులతో ఎంత సన్నిహిత సంబంధం కలిగిఉండేవారో యీ నాడుకూడా యీ ప్రభుత్వం రైతులతో అట్టి సన్నిహిత సంబంధాన్నే కలిగిఉన్నదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకొని దేశంలో నీటిపారుదల సౌకర్యములు కలుగచేయడానికి ప్రభుత్వం తగినంతగా ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను. పెద్ద ప్రాజెక్టులు కట్టినంతమాత్రమువనే మన సమస్యలన్నీ పరిష్కారమవుతాయని సంతోషించడానికి వీలులేదు. ఇంతవరకు పెద్ద పెద్ద ప్రాజెక్టుసు, నిజామ్‌సాగర్, తుంగభద్ర ప్రాజెక్టుసు కట్టుకొన్నాము. వాటిక్రింద సాగు కావలసిన భూమి అంతా సాగు కావటంలేదు.

[7th March, 1958]

ఆ భూమినంతా సాగులోకి తేవటానికి ఏమి ప్రణాళికలు వేసినారో తెలియదు. పోరంబోకులు, బంజర్లు, రాళ్లు, గుట్టలు — హరిజనులకు, వెనుకపడిన జాతులకు పంచిపెడుతున్నామని, దాన కర్తలమని అనుకొంటున్నారు. కాని అటువంటి ప్రాజెక్టుల క్రింద వాళ్లకు కాలనీస్ కట్టించి అక్కడ అభివృద్ధికొరకు ప్రణాళికలు వేసి ఆ భూములను సాగుచేయించే కార్యక్రమం మన ప్రభుత్వమునకు ఉన్నదా అని అడుగుతున్నాను. తుంగభద్ర ప్రాజెక్టు కాలవలలో 30, 40 మైళ్ల వరకు నీరు రావడం, ఆ నీటిని సరైనా పంథాలో ఉపయోగించుకొనక పోవడంవలన, దానిని తిరిగి తుంగభద్రకు డైవర్ట్ చేయడం కళ్లారా చూస్తున్నాం. ఇటువంటి లోపాలు మనం సవరించుకోవాలి. మనము కోటానుకోట్ల రూపాయలు పరదేశాల నుంచి అప్పులు తెచ్చి పెద్ద ప్రాజెక్టులమీద ఖర్చుచేసి, వాటిని సద్వినియోగము చేసుకొని లాభం పొందలేక పోతే ఎంత డబ్బు నష్టమో, దానికి మితి ఎంత పడుతుందో— ఆలోచించాలని కోరుతున్నాను. ఒక పెద్ద ప్రాజెక్టును కట్టి, దానిని అభివృద్ధికి తేవడంలో 15, 20 సంవత్సరములు పడుతూ, యీ విధంగా ఒక తరం దాటిపోతోందని మనవి చేస్తున్నాను. కృష్ణా బారేజిని మన నిపుణులు నిర్ణీత సమయంలో పూర్తిచేశారు. నాగార్జున సాగర్ కూడా అదేవిధముగా పూర్తి అవుతుంది. అందుకు మన నిపుణులను ప్రశంసించక తప్పదు. వారికి నా ధన్యవాదములు. కొన్ని లోపాలుకూడా ఉంటాయి. అవి దృష్టిలో పెట్టుకొని వాటిని యీ ప్రభుత్వం సవరించవలసిన అవసరం ఉన్నది. నాగార్జున సాగర్ — యీ పెద్ద ప్రాజెక్టు కట్టే సందర్భంలో — క్వాంటిటీ అభివృద్ధి అవుతున్నదిగాని, క్వాలిటీ తగ్గిపోతున్నదని నిపుణులు అనుకుంటున్నారు. కే. సి. కెనాల్ విషయంలో జరిగి నటువంటి లోపాలు, రిపోర్టులవల్ల మనకు తెలుసు. వాటినన్నిటినీ దృష్టిలో పెట్టుకొని, అటువంటి లోపాలు జరగకుండా చూడవలెనని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా అక్కడ పనిచేసేవారికి, లేబరుకు ఇండ్లసౌకర్యం, వైద్య సౌకర్యం చేకూర్చవలెను. అది మన విద్యుక్త ధర్మము.

శ్రీ ఎ. వెంకటరామరాజు :-అధ్యక్షా ! ఈడిమాండుకు సంబంధించి పోయిన సంవత్సరం బడ్జెటు సందర్భంలో ఈ శాఖామంత్రిగారు చేసిన వాగ్దానాన్ని తిరిగి పునరుల్లేఖించి గోదావరి ఆనకట్టకు సంబంధించిన షట్టర్సు విషయంలో పరిశోధనలు చేస్తున్నామని చెప్పినందుకు అభినందిస్తున్నాను. కాని ఈ షట్టర్సు విషయంలో, మన వర్క్‌షాప్స్ కెపాసిటీని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు. నూతన పద్ధతులలో ఇంట్రొడ్యూస్ చేయబోయే షట్టర్సువల్ల చాలా కాలయాపన జరుగుతుందనే అభిప్రాయం ఉన్నది. అందువల్ల యిదివరకు కృష్ణ ఆనకట్టకున్న షట్టర్సు మాదిరివే తయారు చేయించుటకు పూనుకుంటే త్వరలో పని అగుటకు, వేగంగా ఆచరణలో ఉపయోగపడుటకు వీలుంటుందనే అభిప్రాయం కొంతమందిలో ద్యోతకం అవు

తోంది చాలా తక్కువ ఖర్చుతో యీ షట్టర్సును తయారు చేసుకొనే వీలున్నది. కృష్ణ ఆనకట్టమీద తీసేసిన షట్టర్సునుకూడా మనం ఉపయోగించుకోడానికి వీలవు తుంది. కాలయాపన లేకుండా త్వరలో పని జరుగుతుంది. కాబట్టిన్యూ మాడెల్స్ కాకుండా, పాత పద్ధతిని షట్టర్సు పెట్టించే ప్రయత్నంచేస్తే బాగుంటుంది. కాల యాపన జరుగుతోందనే గోదావరిప్రాంత ప్రజల ఆందోళనను గమనించవలెనని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

ఇర్రిగేషన్ కమిటీల విషయంలోకూడా వారు ఒక సలహా యిచ్చారు. అది చాలా ఉత్తమోత్తమమైన విషయం. ఈ సంవత్సరం గోదావరి డెల్టాలో అడిష నల్ ఏరియా యివ్వడంలో చాలా అవకతవకలు జరిగాయి. ఇది సబ్జెక్టివ్ రియా క్షన్‌గా తీసుకొనుట సరైనదికాదు. ఇదివరకు రొటేషన్ జోన్, పర్మనెంట్ జోన్ ఉన్నది. 50 వేల ఎకరాలున్నవి. ఈ సంవత్సరం యీ ప్రభుత్వం అవలంబించిన విధానంవల్ల, అడిషనల్ ఏరియాకు యిచ్చే పద్ధతిలో అవలంబించిన పద్ధతుల్లో పొరపాట్లవల్ల రొటేషన్ ఏరియాలో, 50 వేల ఎకరాలలో సగం పంట పోయే ప్రమాదం ద్యోతకం అవుతోంది. 20, 25 వేల ఎకరాల పంట కోల్పోయే ప్రమాదం ఉన్నదని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి అలాంటి ప్రత్యేక పరిస్థితులు మనం జాగ్రత్తగా పరిశీలించకుండా, ఏ ప్రాంతం నుండియో వచ్చిన వత్తిడికి లొంగిపోయి, అదనంగా రెండవపంట ఇచ్చినటువంటి ఏరియావల్ల మన రొటేషన్ దెబ్బతింటున్నది. గత ఐదు సంవత్సరాలలోను యీ ఎడిషనల్ ఏరియా ఇవ్వటం సందర్భంలో కొన్ని రూల్సు అండ్ రెగ్యులేషన్స్ మనం అవలంబిస్తున్నాము. ఏ ఛానల్‌లో అయినా, క్రిందిభాగంలో పర్మినెంట్‌గా రొటేషన్ జోనల్ ఏరియాస్ ఉన్నప్పుడు ఆ ఛానల్ పై భాగంలో ఎడిషనల్ ఏరియా ఇవ్వకూడదనే సూత్రాలను ధిక్కరించి, రూల్సు అండ్ రెగ్యులేషన్స్‌ను పాటించకుండా, రెగ్యులేషన్ బౌండరీస్ చూడకుండా, యీ సంవత్సరం ఎడిషనల్ ఏరియా ఇచ్చారనే విషయం మనం గమనించవలసి ఉన్నది. ఉదాహరణకు, "సెకండ్ క్రాప్ అయిన తర్వాత, ఎన్ని ఎకరాల భూమి గోదావరి డెల్టాలో ఫైయిల్ అయింది; దానివల్ల ఎంత పంట నష్టమైనది? ఇవాళ ఇచ్చిన ఎడిషనల్ ఏరియా నష్టపోయిందా, లేక ఇదివరకు ఉన్నటువంటి రొటేషన్ జోనల్ ఏరియా నష్టపోయిందా" అన్నది పి. డబ్ల్యు. డి. మినిస్టర్‌గారు పరిశీలిస్తే. మనం చేసిన లోపము ఏమిటో తెలుస్తుంది. కాబట్టి, ప్రభుత్వం దీనిని శ్రద్ధగా గమనించి వచ్చే సంవత్సరంలోనైనా, యీ లోపాలు జరగకుండా చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇతర డెల్టా ప్రాంతాల్లో ఎలా ఉన్నదో నాకు తెలియదుగాని, గోదావరి డెల్టాలోమాత్రం ద్వంద పరిపాలన ఉన్నది. రెవిన్యూ డిపార్టుమెంటు, పి.డబ్ల్యు.డి. డిపార్టుమెంట్స్ యొక్క ద్వంద పరిపాలనా విధానంవల్ల కొన్ని ఆటంకాలు, ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోవలసివస్తోందనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. బ్రీచ్ ఇరిగేషన్ గత పది సంవత్సరాలలో, తీవ్రమైన అరాచక స్వరూపంలో గోదావరి డెల్టా ఏరియాలో ప్రవేశించింది అన్నది ముఖ్యమైన విషయము. అయితే ఇది కొనసాగటానికి, విస్తృతం కావటానికి ఉన్నటువంటి అవకాశం గురించి పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంట్ ఆ లోపాన్ని బుక్ చేసినప్పుడు, ఆ లోపాన్ని రెవిన్యూ డిపార్టుమెంట్ కూడ బుక్ చేస్తేనే, అది కేస్ అవుతుంది; లేకపోతే అది కేసు కాకుండా పోతుంది. అసలు యీ ద్వంద విధానం అనవసరమని నేను చెబుతున్నాను. దేశంలో పరాయి ప్రభుత్వం ఉన్న రోజుల్లో, బ్రిటిష్ ప్రభుత్వము ఉన్న రోజుల్లో, అన్ని డిపార్టుమెంట్లను తన చేతుల్లో పెట్టుకొని కమాండ్ చేసుకోవటం ఆనాటి ప్రభుత్వానికి అవసరం కనుక, ఆ విధంగా ద్వందవిధానాన్ని ప్రవేశపెట్టింది. కాని ఇవాళ ప్రజాప్రభుత్వం వచ్చింది. మనం ఎడ్వయిజరీబోర్డ్సు వేస్తున్నాము; కొన్ని కమిటీస్ వేస్తున్నాము. స్థానికంగా ఉన్న అనేకమంది ప్రముఖులతోటి కమిటీలు వేస్తున్నాము. ఈ తర్జన భర్జనలన్నీ అయిన తర్వాత కొన్ని ప్రతిపాదనలు మనం తీసుకొంటున్నాము. ఈ సందర్భంలో యీ ద్వంద విధానం అనవసరమని నేను తెలియజేస్తున్నాను. ఈ ద్వంద విధానంవల్ల చాలా నష్టాలు, ఇబ్బందులు కలుగుతున్నాయి. రెవిన్యూ, పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంట్సు మధ్య సరిఅయిన సన్నిహితత్వం ఉండటంలేదు. ప్రతిదానికి ఆ రెండుడిపార్టుమెంట్స్ మధ్యవ్యతిరేకతఉన్నది. ఒక డిపార్టుమెంట్ చెప్పింది మరొకడిపార్టుమెంట్ కాదనటం ఒక ప్రిన్సిపుల్ గా పెట్టుకోవటం జరుగుతున్నది; అన్న విషయాన్ని మంత్రిగారు గమనించవలసి ఉన్నది. పి. డబ్ల్యు. డి. వారు చెప్పింది ఎంతమంచిది అయినా, రెవిన్యూ డిపార్టుమెంటువారు అంగీకరించకపోవడం ఒక సూత్రంగా పెట్టుకొన్నారు. అట్లాగే రెవిన్యూ డిపార్టుమెంటు చెప్పింది పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటువారు అంగీకరించకపోవటం ఒక సూత్రంగా పెట్టుకోవటం జరిగింది. దీనివల్ల ప్రాక్టికల్ గా మనకు చాలా తీవ్రమైన నష్టం వస్తున్నదని నేను మనవి చేస్తున్నాను. రాష్ట్రవ్యాపితమైన ప్రధానమైన విషయాలు వచ్చినపుడు, డిపార్టుమెంట్స్ యొక్క సలహాలు తీసుకోవాలి. సాధారణంగా 'డేటు డే' ఎడ్మినిస్ట్రేషన్ కు సంబంధించినంతవరకు, టెక్నికల్ యాస్పెక్ట్సు కంప్లీట్ గా పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటే నిర్వహించేటటువంటి పద్ధతి పెట్టకపోతే ఏ కార్యకలాపాలు సాగకుండా పోయే పరిస్థితులు ఉన్నవి. కనీసం రాజకీయపార్టీల మధ్యఉండే స్నేహం కూడ, పి. డబ్ల్యు. డి. రెవిన్యూ డిపార్టుమెంట్సు మధ్య లేదు. ఈ విషయాన్ని మంత్రిగారు చాలా సీరియస్ గా తీసుకోవాలని కోరుతున్నాను.

[17th March, 1958

గోదావరి డెల్టాకు సంబంధించిన రిమోడలింగ్ స్కీము వ్యవహారంగురించి చెబుతాను. దాదాపు ఏడెనిమిది సంవత్సరాల క్రితం యీ స్కీమును ఇంట్రడ్యూస్ చేశారు. రెగ్యులేటర్స్ కట్టటం అన్నది ఆ రిమోడలింగ్ స్కీములో ఒక అయిటమ్. అది పూర్తిఅయిపోయింది. కాని పైపింగ్ రెగ్యులేషన్ మొత్తంగా జరుగలేదు. దీనివల్ల గోదావరి డెల్టాలో ఇదివరకు కట్టిన రెగ్యులేటర్స్ అన్నీ బ్రిడ్జల కొట్టటం జరుగుతున్నది. అంటే, యీ స్కీములోని రెండవభాగం పూర్తిచేయనందువల్ల మొదటి భాగాన్ని రిమూవ్ చేస్తున్నారన్నమాట ఇది మొత్తం అన్ని ఛానల్స్‌లోను జరుగుతున్నటువంటి అపాయకరమైన విషయము. కాబట్టి మంత్రిగారు యీ పరిస్థితులన్నీ పరిశీలించాలని కోరుతున్నాను.

లోకలైజేషన్‌కు సంబంధించి, దాదాపు 4 సం. నుండి ఇరిగేషన్‌బోర్డ్సు తీర్మానాలు చేసి మంత్రిగారి దృష్టికి తీసుకురావటం జరిగింది. వీటిని ఒకసారి రివైజ్ చేయాలని కోరటం జరిగింది. దీనిని ఆరు సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ కోసం ఇంట్రడ్యూస్ చేశారు. ఆ ఎక్స్‌పీరియన్స్ 1949 నాటికి పూర్తి అయిపోయింది. బ్రహ్మాండమైన అనుభవాలు వచ్చినాయి. వ్యక్తులు ఇచ్చిన రిపోర్టులున్నవి. డిపార్టుమెంటు ఇచ్చిన రిపోర్టులున్నవి. దానిని రివైజ్ చేయాలి. దానిని రివైజ్ చేయకపోతే మనకు ఇప్పుడున్నటువంటి అవకాశాలు — కొత్త నిర్మాణాలు చేయనక్కరలేకుండా, వినియోగించుకోతగ్గ అవకాశాలుకూడ — సద్వినియోగం చేసుకోలేని పరిస్థితిలో ఉంటాయని మంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను. మంత్రిగారు వీటిని తొందరగా పరిశీలిస్తే, మనం వెంటనే పూర్తి ఫలితాలను పొందగలుగుతామని తెల్పుతున్నాను.

షట్టర్స్ విషయంలో ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ మోడల్ షట్టర్స్ మనం ఇంట్రడ్యూస్ చేస్తే అనతికాలంలో సత్ఫలితాలు పొందగలము, అన్నది ఆలోచించాలి.

వీటికి ఒక కోటి 5 లక్షల రూపాయలు అవుతుందని మన మంత్రిగారు గత సంవత్సరం బడ్జెట్ చర్చ సందర్భంలోను చెప్పారు. ఇప్పుడూ చెబుతున్నారు. అయితే, మనము పాత షట్టర్ పెట్టినందువల్ల ఓ ముప్పయి లక్షల రూపాయలలో పూర్తిచేసుకోవచ్చును' అని కొంత మంది అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. ఈ షట్టర్ 'సిక్స్‌ఫీట్' చేసినందువల్ల 50 వేల ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకురావచ్చును. గోదావరి డెల్టాలో 50 వేల ఎకరాలు సాగులోకి తీసుకురావటమంటే అదనంగా 5 లక్షల బస్తాలు ధాన్యం పండించబడినట్లు అవుతుందన్నమాట. 5 లక్షల బస్తాలకు ఒక కోటి రూపాయలు ఆదాయం వస్తుంది. అంటే మన నేషనల్ ఇన్‌కం ఒక కోటి రూపాయలు పెరుగుతుంది. మనం విదేశాలనుండి తెప్పించుకొనే ధాన్యా

నికి పెట్టుతూన్న ఖర్చులో ఒక కోటి రూపాయలు మిగులుతాయి అన్నమాట. ఈ విధంగా 50 వేల ఎకరాలు అదనంగా సాగులోకి తేవటంవల్ల, ప్రతి సంవత్సరం 3, 4 లక్షల రూపాయలు ప్రభుత్వానికి రెవిన్యూటాక్సుగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.

శ్రీ పి. నరసింహప్పారావు : అధ్యక్షా ! ఇరిగేషన్ మంత్రిగారు తీసుకు వచ్చిన డిమాండు గురించి మాట్లాడదలచు కొన్నాను. వారి డిమాండులో సూచించిన విషయాలు చూస్తే, నాకు ఆశ్చర్యము కలుగుతున్నది. శ్రీకాకుళం జిల్లా విషయమే అందులోలేదు. అసలు శ్రీకాకుళం జిల్లా ఉన్నదన్న సంగతి వారి దృష్టిలో ఉన్నదా, అని అడుగుతున్నాను. నూరు సంవత్సరాలనుంచి ఆలోచిస్తు న్నటువంటి నందివాడ ప్రాజెక్టును కోల్డు స్టోరేజ్‌లో పెట్టేశారా అని అడుగు తున్నాము. నందివాడ ప్రాజెక్టు కట్టమని నూరు సంవత్సరాలనుండి అడుగు తున్నాను. ఆ ప్రాజెక్టు అట్లాగే ఉన్నది. కాని ఆ తరువాత వచ్చిన ప్రాజెక్టులకు లక్షల కొలది డబ్బు ఖర్చు పెడుతున్నారు. వీటన్నింటికి ఎస్టిమేట్సు తయారౌ తున్నాయిగాని, నందివాడ ప్రాజెక్టు మంత్రిగారి దృష్టిలో ఉందోలేదో తెలియదు. నూరు సంవత్సరాల క్రితం దానికి ఎస్టిమేట్స్ తయారైనవి. కాని, అప్పటినుండి ఇప్పటి వరకు దీనికి అతీగతీ లేదని మనవి చేస్తున్నాను. ఇదివరకు నారాయణపురం ప్రాజెక్టు విషయం వచ్చినపుడు, త్రివేదిగారు, అది అవసరంలేదు, నందివాడ ప్రాజెక్టు కావాలని రెండు సంవత్సరాలుగా డిమెయిన్ చేశారు. దానికి కారణం ఏమిటి? నందివాడ ప్రాజెక్టు చాలా అవసరం. అక్కడ మూడు నదులు కలుస్తు న్నాయి. స్వర్ణముఖి, వేదవతి, నాగావళి నదులు కలుస్తున్నవి. ఈనదులకు వరదలు వచ్చినప్పుడు దిగువన ఉన్న ఎన్నో విలేజెస్ కొట్టుకుపోతున్నవి. 40, 50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నట్లయితే లక్ష ఎకరాలు సాగులోకి వస్తాయి. ఎక్కువ పంట పండే అవకాశాలు ఉన్నాయి. ఒక్కప్రక్క పంట హెచ్చు చేయాలని చెబు తున్నారు. ఎక్కువ పంట పండించాలని అంటున్నారు. "మేము శిస్తులు ఇచ్చు కొంటున్నాము. మీరు వేసిన బెటర్‌మెంటు చార్జెస్ ఇచ్చుకొంటున్నాం, మాకు ఆ ప్రాజెక్టు కట్టండి" అని రైతులు మంత్రులకు మెమోరాండాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టుకు ఎస్టిమేట్స్ తయారైనవి అన్నారు. ఎన్నాళ్లక్రిందట ఎస్టిమేట్స్ తయారైనవి? ఇంతవరకు ఆ ప్రాజెక్టుకు ఏమి పని జరిగింది? ఇప్పటికైనా మంత్రి గారు శ్రీకాకుళం జిల్లానుకూడ దృష్టిలో పెట్టుకొని "శ్రీకాకుళం జిల్లా అన్నది ఒకటి ఉంది, అక్కడ ఉన్నదీ ప్రజలే" అన్నది గుర్తుంచుకొని, ఆ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రయత్నించాలని కోరుతున్నాను. ప్రభుత్వంవారు చాలా రుచిగా మాట్లాడుతూ ఉంటారు "మీ ప్రాంతంలోని నదులపేర్లు చాలా అందంగా ఉంటాయి" అంటారు. కాని అక్కడ పనులుమాత్రం ఏమీ చేయటంలేదు. కాబట్టి

ఇప్పటికైనా మంత్రిగారు యీ ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని కనీసం వచ్చే సంవత్సరమైనా కొంత వర్క్ చేస్తారని ఆశిస్తున్నాను. నూరు సంవత్సరాలక్రితమే ఎస్టిమేట్స్ అయిన ప్రాజెక్టులను వెనకకు నెట్టి, తర్వాత వచ్చినవాటిని తొందరగా కడుతున్నారు. అనవసరమైనవాటిని త్వరగా చేయటం, అవసరమైనవాటిని వెనక్కునెట్టటం చాలా శోచనీయమైన విషయమని మనవిచేస్తున్నాను. మా జిల్లాలో ఎస్టేట్సు హెచ్చు. ఎస్టేట్సు ఉన్నప్పుడు మా ప్రాంతంలో ఇరిగేషన్ వర్క్స్ బాగా జరిగేవి. వారు స్పెషల్‌గా సిబ్బందిని వేసి నీరు అందించేవారు. ఇప్పుడు గవర్నమెంట్ తీసుకొన్న తర్వాత, పరిస్థితులు మరీ అధ్వాన్నంగా ఉన్నాయి. ఇదివరకు రెండు పంటలు పండించుకొనే లాండ్స్ ఉన్నవి. పదివేల ఎకరాలలో రెండు పంటలు పండించేవారు. వారికి రెండు పంటలకు శిస్తు వేస్తున్నారు. బొబ్బిలి ఎస్టేటు ఉన్నప్పుడు, అక్కడ స్పెషల్‌గా ఓవర్‌సీర్‌ను, సూపర్‌వైజర్స్‌ను ఏర్పాటుచేశారు. ఇప్పుడు దానిని పి. డబ్లు. డి. కు అంకెపెట్టారు. రెండు పంటలకు శిస్తు కడుతున్నారుగాని, వారికి ఆ పదివేల ఎకరాలకు నీరు ఇవ్వటంలేదు. దానిని గురించి పి. డబ్ల్యు. డి వారిని అడిగితే "మాకు స్పెషల్ స్టాఫ్ లేదు, యీ స్టాఫ్‌తోనే ఎడ్‌జస్ట్ చేసుకోవాలి" అని చెబుతున్నారు. "ఇదివరకు బొబ్బిలి ఎస్టేటు ఉన్నప్పుడు ఏ విధంగా చేశారో, అదేవిధంగా ఇప్పుడుకూడ ఒక సూపర్‌వైజర్‌ను వేసి, ఆ కాలవలక్రింద పంటలు పండించేందుకు వీలు కల్పించి, మీ శిస్తు మీరు పుచ్చుకోండి" అని మేము రెండుసార్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారికి చెప్పాము. వారు "మాకు స్టాఫ్ లేదు, ఏమి చేయమంటారు" అని చెబుతున్నారు. బొబ్బిలి ఎస్టేటులో శాయన్న ఛానల్, రేగడి ఛానల్ వగైరా ఛానల్స్ ఉన్నవి అక్కడ పంటలు పండే ఫస్ట్‌క్లాస్ భూములు ఉన్నాయి. పట్లో నీరు ఉన్నది. ఆ నీరు అంతా నిష్కారణంగా దిగువకు పోతోంది. "మీరు స్పెషల్‌గా సూపర్‌వైజరులు వేయండి; మేము మంచి పంటలు పండించుకొంటాము; ఇదివరకు ఆవిధంగా వేశారు" అని రైతులు మెమోరాండాలుపెట్టుకొన్నారు. దానికికూడా అతీగతీ లేదు.

ఇవి అన్నీకాక చీపురుపల్లి తాలూకాలో ఉన్న భూములు, శాయన్న చెరువు క్రింద భూములు, పాలకొండ తాలూకాలో ఉన్న భూములు, దేశాయి ఛానల్ క్రింద భూములు, వగైరాలు అన్నీ చేర్చి ఒక లక్ష ఎకరాలకుపైగా అవుతాయి. నందివాడ ప్రాజెక్టు కట్టినట్లైతే, యీ లక్ష ఎకరాలు అదనంగా సాగులోకి వస్తాయి. దీనికి అరవై లక్షలు మాత్రమే ఖర్చుఅవుతుంది. ఈ ప్రాజెక్టు కట్టించండి. **Betterment tax** కూడ ప్రభుత్వం నిర్ణయించిన వాయిదాల ప్రకారము యిస్తాము అని అక్కడ ప్రజలు ఎన్నో సార్లు మీటింగులు ద్వారా తీర్మానాలతో విజ్ఞప్తులు చేసినను, ప్రభుత్వం యీ ప్రాజెక్టు విషయమే ఎత్తుకోవడములేదు.

కాబట్టి యిప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధవహించి ఆ ప్రాజెక్టు కట్టించే ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇది కాక మరొక విషయమున్నది. డిపార్టుమెంట్లలో లంచగొండి తనము ఎక్కువగా ఉన్నదని, దీనిని అరికట్టే ప్రయత్నము చేయవలసిందని నేను ప్రతి శాసనసభా సమావేశములో కూడ చెబుతూనే ఉన్నాను. దీనిని సరిచేయడము నిజముగ కష్టమేననుకొండి. అయినను ప్రభుత్వము కూడ కొంతవరకు ఏదైనా కఠిన చర్యతీసుకుంటే తప్ప యీ లంచగొండితనము వదలిపోయేటట్లులేదు. పూర్వము అల్లాఉద్దీను హయాములో లంచములు తీసుకుంటున్నారని తెలిసి, ప్రక్కన ఉన్న కొండమీద పెద్ద అండాలో నూనెపోయించి కళకళ కాగబెట్టించేవాడట. లంచములు తీసుకున్నవారిని తీసుకునిపోయి అందులో వేస్తారని ప్రకటన చేశాడట. ప్రజలకు ఆ విషయము తెలిసి, అందుకు భయపడి లంచగొండితనమును పూర్తిగా మాని వేశారట. అదేమాదిరిగా ప్రభుత్వము కూడ అలాంటి మార్గము కనిపెట్టితే బాగా ఉంటుందని నా అభిప్రాయము. అమాయక ప్రజల నుంచి లంచములు తీసుకొవడము చాలా అన్యాయముగ ఉన్నది. ప్రభుత్వానికి లంచగొండితనము తగ్గించాలని ఉద్దేశ్యము ఉంటే ఉండవచ్చు. కాని లంచములు ఇచ్చేవారు, పుచ్చుకునేవారు, ఇప్పించేవారు, తయారవుతూంటే, ఇంటి దొంగను ఈశ్వరుడు అయినా పట్టుకోలేడన్న సామెతగా, యీ లంచగొండితనమును కనిపెట్టటము నిజముగ కష్టమైన వ్యవహారమే. అయినా ప్రజలలో కూడ ఇచ్చేవారికి పుచ్చుకునే వారికి, యిప్పించే వారికి యిది నీచమైన పని అని, ఒక నీతి అనేది ఏర్పడితే తప్పయింక ఏలాంటి విధానముగాని, చర్యగాని అవసరముండదు. ఏమైనప్పటికినీ ప్రభుత్వము కొంత వరకు కఠిన చర్యతీసుకొవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మా జిల్లా చాలా backward జిల్లా అని అందరికీ తెలుసు. ప్రజలు పండించుకుని జీవించటానికి ప్రభుత్వము దోహద మివ్వటానికి మంత్రిగారు శ్రద్ధ వహించి, యీ నందివాడ ప్రాజెక్టును తొందరలో కట్టించటానికి ప్రయత్నించవలసిందిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీమతి కె. జయలక్ష్మీదేవమ్మ (అలంపూర్) :- అధ్యక్షా ! Irrigation శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు వారిదృష్టికి తీసుకుని వస్తున్నాను. ముఖ్యంగా మా మహబూబ్ నగర్ జిల్లాలో యిప్పటికి ఇరవై సంవత్సరాలుగా తెగిపోయే చెరువులు వర్షాకాలములో తెగిపోతూనే ఉన్నవి. ఇంతవరకు వాటిని బాగుచేయటానికి ప్రభుత్వం ఎలాంటి చర్యతీసుకోలేదు. అందువల్ల రైతులు పంటలు పాడైపోయి చాలామటుకు నష్టపడుతున్నారు. అందువల్ల ఇప్పటికైనా మంత్రిగారు శ్రద్ధ

వహించి ఆ చెరువులను త్వరలో రిపేరు చేయించవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయమును గురించి నేను గత బడ్జెటు సమావేశములో గూడ చెప్పయున్నాను. కాని అక్కడ ఇంజనీర్లు చాలా మందగొడిగా పనులు చేస్తున్నారు. Contractors కు సకాలములో వారి యొక్క బిల్సును pay చేయకపోవడమువల్ల, వారు కూలీలకు యిచ్చే కూలీలు గూడ యివ్వక యిబ్బంది పెట్టుతున్నారు. ముఖ్యంగా మా అలంపూరు తాలూకాలో గూడ చెరువులు చాలాభాగము చెడి పోయియున్నవి. ఎంతో కాలముగవాటికి మరత్మ్ములు లేవు. వర్షాకాలములో చెరువులలో నీరు ఉండదు. వీటిని వెంటనే రిపేరు చేయిస్తే రైతులకు ఎంతో ఉపయోగముగ ఉండ గలవు. ఇదిగాక ఆ తాలూకాలో త్రాగటానికి నీరు లేదు. అలాంటి పరిస్థితులు అభివృద్ధి చేయటానికి ప్రయత్నించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అలంపూరు తాలూకాలో విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవము జరిగిన సందర్భములో చుట్టు ప్రక్కల గ్రామాల వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తామని మంత్రిగారు చెప్పియున్నారు. ఈ విషయమును గురించి మంత్రిగారికి జ్ఞాపకము చేస్తున్నాను. త్వరలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయిస్తారని ఆశిస్తున్నాను. ఆ తాలూకాలో ప్రస్తుతము ఉంటున్న క్లిష్ట పరిస్థితులు తొలగించటానికి చెరువులు బాగుచేయించడమనేది, తొందరలో take up చేస్తారని ఆశిస్తున్నాను. ఇది గాక minor irrigation schemes ఎన్నో ఉన్నవి. అవి అన్నీ take up చేస్తే పేద ప్రజలకు పని కల్పించినట్లవుతుంది. పంటలు ఎక్కువగ పండించటానికి వీలుకలుగ జేసినట్లవుతుంది. పల్లెలలో ప్రస్తుతము తాండవమాడుతున్న క్షామమును తొందరలో తొలగిస్తారని ఆశిస్తున్నాను. మా తాలూకాలో ప్రతి సంవత్సరము కరువు వస్తూ ఉంటుంది. చెరువులు మరమ్మతు చేయిస్తే, కరువును చాలామటుకు నివారించటానికి వీలు అవుతుంది. రాజోలి బండ ప్రాజెక్టు విషయములో యింతవరకు tenders call for చేసినట్లు లేదు. కరువు పనులు కూడ చేయిస్తానని అక్కడ ప్రజలకు మంత్రిగారు హామీ యిచ్చారు. కాబట్టి తొందరలో tenders call for చేయించడము, చెరువుల మరమ్మతు, minor irrigation schemes take up చేయడము చాలా అవసరమైన పనులు ఇవి తొందరలో ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను. మా అలంపూరు నియోజకవర్గమునకు సంబంధించిన శ్రీరంగాపురము ఫిర్కాలో గుమ్మడము చెరువు అని ఒకటి ఉన్నది. దానికి ఆనకట్ట కట్టిస్తే చెరువులో నీరుఎంతైనా నిలుస్తుంది. అది చేయించమని ప్రజలు విజ్ఞప్తి చేసియున్నారు. దానికి ఆనకట్ట కట్టినట్లైతే సుమారు తొమ్మిది వందల ఎకరాలభూమి సాగులోకి వస్తుంది. ఈ ఆనకట్ట త్వరలో కట్టిస్తారని ఆశిస్తున్నాను. ఇదిగాక సూగూరు చెరువు అని ఉన్నది. దీని మరమ్మతుకు ఇప్పటికి మూడు సంవత్సరముల క్రిందట tenders call for చేసి, Contractors కు ఆ పని వప్పగించారు. కాని ఖ్యా

మూడు సంవత్సరముల నుంచి కూడ ఆ పని పూర్తికాలేదు. ఈ విధముగ ఆలస్యముచేస్తే కంట్రాక్టర్లకు యిలాంటి పని యివ్వకూడదని నా అభిప్రాయము. చెరువు మరమ్మతులు వగైరా పనులు అప్పటి కప్పుడు పూర్తిచేసేటట్లుగా కంట్రాక్టర్లను ఏర్పాటుచేసి పూర్తిచేయించాలి గాని, ఏ పనిని యిచ్చినా, 3 సంవత్సరములు, 4 సంవత్సరములు తీసుకుంటే, ప్రజలకు ఆ చెరువువల్ల మూడు నాలుగు సంవత్సరములదాకా పంటలు లేకనే ఉండవలసి ఉంటుంది. మంత్రిగారు యీ విషయము గుర్తిస్తారని అనుకుంటాను. కొన్ని చెరువులకు పెద్ద పెద్ద గండ్లుకూడ ఏర్పడి యున్నవి. అవి అన్నీ త్వరలో రిపేరు చేయించాల్సి ఉంటుంది. మంత్రి గారికి నేను ముఖ్యంగా మనవి చేసేది ఏమిటంటే, Engineers త్వరలో శ్రద్ధ వహించి పని చేసేటట్టు ఆదేశించాలి. శరీరమునకు వెన్నెముక ఎలాంటిదో పల్లె ప్రాంతాలు కూడ ప్రభుత్వానికి, రాష్ట్రానికి అలాంటివేనని గుర్తించాలి. ప్రజల శ్రేయోభివృద్ధియే ప్రభుత్వముయొక్క శ్రేయోభివృద్ధి గనుక మంత్రిగారు యీ పనులు చేయించటానికి శ్రద్ధవహించాలి అంటున్నాను. పల్లె ప్రాంతాలలో చాలా క్లిష్టపరిస్థితు లుంటున్నవి ఇవి అన్నీ విచారించటానికి యీ పనులు తొందరలో చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. నాకు యీ అవకాశము యిచ్చినందులకు అధ్యక్షుల వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి వై. సీతాకుమారి (భాన్సువడ):-అధ్యక్షా ! Irrigation మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను నేను బలపరుస్తూ, కొన్ని ముఖ్యమైన విషయములు నేను వారి దృష్టికి తేదలచుకొని మాట్లాడుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మొత్తముమీద ఎక్కడెక్కడ ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ అవసరమైన పనులున్నవో అవి అన్నింటిని గురించి వారు విపులముగ విశదీకరించారు. వారు చాలా సమర్థతతో యీ ఇరిగేషను పనులు చాలా చురుకుగా నిర్వహింప జేస్తున్నందులకు నా సంతోషమును వెలిబుచ్చుచున్నాను. అది చాలా గర్వనీయమైన విషయము అని చెప్పక తప్పదు. నా నియోజక వర్గములోనికి ఒకటి రెండు విషయాలు మీ ద్వారా వారి దృష్టికి తెస్తున్నాను. నా నియోజక వర్గములో ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మించేటప్పుడు మొదట్లో దాని క్రింద 2 లక్షల 75 వేల యకరాలు సాగు అవుతుందని, దాని క్రింద 2 లక్షల 25 వేల యకరాలే సాగులోనికి వచ్చి నీరు అంతకే సరిపోతుందని అంచనా వేశారు. కాని ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత నీరు చాలదని యిప్పుడు ఒక లక్ష 70 వేల ఎకరాలకే నీరు యిస్తున్నారు. ఈ తేడా ఎందువల్ల వచ్చిందో విచారించవలసిందిగా ఎన్నోసార్లు విజ్ఞప్తులు పంపించారు. ఇంత తేడా రావటానికి మొదట్లో వేసిన అంచనాలోతప్పు ఏమైనా ఉన్నదా, లేక యిప్పుడు యీ తప్పులుండుటవల్ల వచ్చింది అని విచారించటానికి ఒక Experts Commitee ని కాని, మరల అంచనా గాని వేయించి ఇంకా నీరు

ఎంత వరకు ఇవ్వటానికి వీలుఅవుతుందో విచారించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. విచారణ పూర్తి అయినా తరువాత దాని యొక్క పర్యవసానము ప్రజలకు తెలియపరచవలెనని కోరుతున్నాను.

నిజాంసాగర్ దగ్గరవున్న భూములకు నీటిని సరఫరా చేయకుండా దూరంగా ఉన్న ప్రాంతాలకు అందజేస్తున్నారు. అందువల్ల దగ్గరగా ఉన్న ప్రజలు నష్టపడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వంవారు దృష్టిలో పెట్టుకొనవలసి యున్నది. అక్కడి రైతులు దాదాపు 10 సం॥ల నుంచీ అడవులు, గుట్టలు కొట్టుకొని, ఎన్నో వేల ఎకరాల భూమిని సాగుచేస్తున్నారు. వారికి నీరు దొరకక పోవడంవల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. నిజాంసాగర్‌కు దగ్గరగా ఉన్న భూములే మెట్ట భూములై పోతున్నాయని ప్రజలు చాలా అందోళన పడుతున్నారు. వృథాగా పోయేనీటితో భూమిని సాగుచేసుకొంటూండే రైతులమీద ఎక్కువగా **Penalties** విధిస్తున్నారు. ఈ విధంగా అనేక వేల ఎకరాలమీద పెనాలిటీ పడుతున్నది. బీద రైతులందరూ మొరపెట్టుకొంటున్నారు. మంత్రిగారు యీ విషయాలన్నింటినీ వివరంగా విచారించవలసి యున్నది. క్రిందటి సంవత్సరం మంత్రిగారు ఆ ప్రాంతానికి వచ్చినారు. ఈ సంవత్సరం కూడా పర్యటించి అక్కడి ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా పేదరైతులు పడుతున్న బాధలను గమనించాలి. మనకు ఆహారసమస్య ప్రధానమయినది. నిజాంసాగర్ చెరువుక్రింద వరిధాన్యం, చెఱకు పండుతున్నవి. ప్రభుత్వానికి చాలా రెవిన్యూ వస్తున్నది. ఇటువంటి ముఖ్య విషయాలపై మంత్రిగారి దృష్టిని కేంద్రీకరింపవలసి వుంటుంది. దేవనూరు ప్రాజెక్టుకోసం ప్రజలు ఎంతోకాలంనుంచి ఎదురు చూస్తున్నారు. అది రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినదని మంత్రిగారు సెలవిచ్చారు. తప్పకుండా యీ ప్రణాళికా కాలంలో దానిని పూర్తిచేయవలసినదని కోరుతున్నాను. అది వెంటనే పూర్తి అయితే ఆ నీటిని తీసుకువచ్చి నిజాంసాగర్‌కు కలిపి ఎక్కువగా వినియోగించుకోడానికి వీలుంటుందని మంత్రిగారే సెలవిచ్చారు. కాబట్టి, దేవనూరు ప్రాజెక్టును త్వరగా నిర్మించాలని కోరుతున్నాను.

Minor Irrigations విషయంలో దాదాపు 1600 చెరువులు, కుంటలు నిజామాబాద్ జిల్లాలో ఉన్నాయి. వాటిలో అనేక చెరువులు గండ్లుపడి రైతులకు ఉపయోగం లేకుండా ఉన్నాయి. వెంటనే, వీటిని బాగుచేయించినట్లయితే ఆహార సమస్య చాలావరకు తీరిపోతుంది. ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా వస్తుంది. కాబట్టి ప్రభుత్వంవారు మైనర్ ఇరిగేషన్ విషయంలో కూడా దృష్టిపరచి త్వరగా వాటిని బాగుచేయించవలసినదని కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదా లర్పిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరెడ్డి (నందిపాడు) : అధ్యక్షా ! నేను యీ సమావేశంలో మాట్లాడుటకు యింతవరకూ chance దొరకలేదు. General discussion లో కూడా నేను పేరుపంపించినా నన్ను మీరు పిలవలేదు. ఇప్పుడుకూడా నేను పేరు ఇచ్చినాను. ఇప్పుడైనా అవకాశం ఇస్తారా ?

మిస్టరు స్పీకరు :—ఈవేళే మీకు అవకాశం వస్తుందో, రాదో చెప్పలేను. వీలయినప్పుడు అవకాశం యిస్తాను.

[Sri. K. Venkata Reddy rose in his seat]

మీరు అడిగినప్పుడే అవకాశం యివ్వడం సాధ్యంకాదు. ముఖ్యమైన డిమాండుమీద చాలా మంది మాట్లాడతామంటారు. మాట్లాడనివారు "కొంత వరకూ మాట్లాడలేదు" అని ఒక కాగితంలో వ్రాసి పంపిస్తే వారివిషయం ఆలోచిస్తాను. ముఖ్యమైనవారు (Prominent members) 2, 3 సార్లు మాట్లాడతామని అడుగుతారు. మాట్లాడనివారికే అవకాశం యివ్వడం మంచిదని నా Principle. కాబట్టి యిప్పుడు మీకు అవకాశం వస్తుందో, లేదో నేను చెప్పలేను.

శ్రీ కె. వెంకటరెడ్డి :—ఇది చాలా ముఖ్యమైన డిమాండు. మాది చాలా వెనుకబడినప్రాంతము. Irrigationకు సంబంధించిన కొన్నిముఖ్యమైనవిషయాలను చెప్పవలసియున్నది. కాబట్టి అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి. కేశవరెడ్డి :-బడ్జెట్ పై సాధారణ చర్చ సందర్భంలో మాట్లాడుటకు అవకాశందొరకనివారు మీకు వ్రాసుకొన్నట్లయితే అవకాశంయిస్తాననియిదివరకు ఒకసారి చెప్పారు; ఇప్పుడుకూడా వాగ్దానం చేశారు. నేను మూడుసార్లు తమకు చీటీలు పంపించుకున్నాను. ఇంతవరకూ పిలువలేదు. మీరు అవకాశం యిస్తానన్నారు, కనుక నా పేరుకూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను

మిస్టరు స్పీకరు .- ఈ బాధ్యత మీ పార్టీల whips ది. నాకు అంతగా జ్ఞాపకం ఉండదు. నా దృష్టిలోకి వస్తే తప్పకుండా అవకాశం ఇస్తాను.

శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు (రేవడి) : అధ్యక్షా ! మంత్రిగారు ప్రతిపాదించిన Irrigation Demand చాలా ప్రధానమైనది. మొత్తము రాష్ట్రంలో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నట్లు తెలియజేశారు. కాని, ఆ ఖర్చు చేసేది ఏ విధంగా ఖర్చు అవుతున్నది, మనకు ఎంత వరకూ ఉపయోగపడు తున్నవి; అనేవి యీనాటి ప్రధాన సమస్యలు. ఈ ఇరిగేషన్ విషయంలో యీ సభ వారంతా బాగా discuss చేయవలసినది కె సి. కెనాల్ గురించి అని జ్ఞాపకము పెట్టుకోవాలి. కె. సి. కెనాల్ కు సుమారు 4 కోట్లు రూపాయలు ఖర్చుచేశారు. అది ఏ విధంగా ఖర్చుచేయబడిందనే విషయాన్ని మనం బాగా ఆలోచించాలి.

అక్కడ పని ఎట్లా జరిగింది, దాని మీద administration ఎట్లా watch చేసింది; అనే విషయాలపై మన అసెంబ్లీనుంచి వేయబడిన కమిటీ ఒక రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టులో 1 : 4 నిష్పత్తిలో కలపవలసిన సిమెంటు 1 : 10 నిష్పత్తిలో కలిపినారు అవి ఉన్నది. అసలు అక్కడ వెళ్ళిన సిమెంటు చాలా వరకు Black Market లో అమ్మివేయ బడిందని అక్కడి ప్రజలంతా చెబుతున్నారు. వాటిని ఆధారంగా ఏసికొని కమిటీ కూడా తన అభిప్రాయాన్ని రిపోర్టులో వెలిబుచ్చింది. ఇదంతా అక్కడి పనిపాడైపోయిన తరువాత విషయం. అక్కడ జరుగుతున్న పనిని గురించి ప్రభుత్వంవారు యిది వరకు enquiry చేయించారా? దానివల్ల contractors ఎక్కువ లాభాలు పొందినారు అనే విషయం కమిటీ రిపోర్టులో ఉన్నది. ఖర్చు పెట్టిన మొత్తములోని 4 వంతులు వారి లాభాలకు పోయింది. అంటే సుమారు 4 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తే 80 లక్షల రూపాయలు కంట్రాక్టరుల లాభాల క్రిందనే పోయిందని కమిటీ రిపోర్టులో ఉన్నది. కాని మంత్రిగారు వారి ప్రసంగంలో "గోరంతలు కొండంతలు చేస్తున్నారు, అనుకున్నంతగా ఏమీ జరగలేదు" అని చెప్పారు ఇది చాలా విచారకరమైన విషయం. ఈ శాసన సభనుంచి ఎన్నుకోబడిన కమిటీ అక్కడున్న యదార్థ విషయాలన్నీ పరిశీలించి, చర్చించి ఒక రిపోర్టు యిచ్చింది. "ఆ కమిటీ యదార్థ విషయాన్ని చెప్పలేదు, అని మంత్రిగారనడం సబబుగా లేదని మీ ద్వారా వారికి తెలియ బరుస్తున్నాను. ప్రభుత్వముచే నియమించబడిన, అన్ని పార్టీల సభ్యులతో కూడిన కమిటీ యిచ్చిన రిపోర్టు 'వాస్తవం' కాదు అని మంత్రిగారు చెప్పడం ఏమాత్రము సమంజసంగా లేదు. ఈవిషయాన్ని మంత్రిగారు గుర్తించాలి. ఎందుకు యీ కమిటీని వేశారు, వేయడంవల్ల ప్రయోజనము ఏమిటి అనే విషయాన్ని కూడా మనం ఆలోచించాలి. ఒక్క కాలవ కోసం 4 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, అందులో 80 లక్షలు కంట్రాక్టరులకే పోయింది. అంటే దీనిని బట్టి ఈనాడు యీడిమాండులో కోరిన కోట్లకొలదీ రూపాయలు కంట్రాక్టరులకూ, అక్కడ ఉన్న Chief Engineers కు, వారి జీతాలకు ఖర్చు అయిపోతే ప్రజలకు ఏ మాత్రమూ ఉపయోగపడవని మనవి చేస్తున్నాను. మనకు Engineers తక్కువగా ఉన్నారా? Administration తక్కువ ఉన్నదా? మనకు సుమారు 10 మంది Chief Engineers ఉన్నారు. అందులో Irrigation Departmentకు ప్రత్యేకంగా నలుగురు Chief Engineers ఉన్నారు. వీరందరూ ఏమి చేస్తున్నారు? ఎప్పటి కప్పుడు Proper గా ఎందుకు enquiry చేయడం లేదు! K, C. Canal కోసం ఖర్చుచేసే డబ్బంతా దుర్వినియోగం అయిపోతున్నదని కమిటీ రిపోర్టులో ఉన్నది. ఇప్పుడు యీ డిమాండులో కోరిన డబ్బును కూడా భవిష్యత్తులో యిదే విధంగా ఖర్చు చేస్తాము అనేటట్లయితే మేము దీనిని బలపరచలేమని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో పెద్ద పెద్ద

చెరువులు, చిన్నచిన్న ప్రాజెక్టులు అనేకము ఉన్నాయి. వాటన్నింటి విషయము లోనూ ఏమి పనులు జరుగుతున్నాయి? విశాఖ పట్టణం జిల్లాలోని నదుల గురించి మంత్రిగారు చెప్పారు. విశాఖపట్టణం జిల్లాలో కొద్ది ఖర్చుతో పూర్తి అయి వ్యవసాయానికి పనికివచ్చేవి 5 ప్రాజెక్టులున్నాయి. మనకు స్వాతంత్ర్యంవచ్చినప్పటినుంచీ శాసనసభ్యులు, ప్రజలూకూడా మెమొరాండాలద్వారా వాటిని గురించి తెలియజేస్తున్నారు. ఈ నాటికైనా మనం ఖర్చుచేస్తున్న డబ్బుతోనే ఒక్క ప్రాజెక్టునైనా కట్టడానికి తీసుకున్నారా అంటే లేదు అని స్పష్టంగా తెలుస్తోంది.

ఒక్క గంభీరంగడ్డ ప్రాజెక్టును మాత్రమే తీసికొన్నారు. అది 12 లక్షల స్కీము. దానిని ప్రభుత్వం స్వయంగా చేయిస్తున్నది. అసలు అది సుమారు 6, 7 లక్షలకంటే ఎక్కువ ఖర్చు అయ్యే స్కీము కాదు. ఇప్పటికే 12 లక్షలు ఖర్చు చేశారు. ఇంత ఖర్చుచేసినా ఈ సంవత్సరం రెండువందల ఎకరముల భూమి మాత్రమే సాగులోనికి వచ్చింది. అంతా పూర్తి అయినా వేయి ఎకరములకంటె ఎక్కువ సాగులోనికి రాదని ప్రభుత్వ రికార్డులలోనే ఉన్నది. ఒకసారి వరద వచ్చిందని అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు తెలుపగా మరో లక్ష 40వేలు శాంక్షన్ చేశారు. మరల ఈ బడ్జెటులో కొంత శాంక్షన్ చేసినట్లు కనబడుచున్నది. అందు వల్ల అక్కడ ఎలా పని జరుగుచున్నదో పరిశీలించేందుకు అసెంబ్లీ సభ్యులతో కూడిన ఒక కమిటీని పంపవలయును.

ఆ ప్రాజక్టు నీటిని విశాఖపట్టణం వాటర్ సప్లైకి తీసుకుని వెళ్ళాలనే ప్రయత్నం జరుగుచున్నది. వైజాగులో జిల్లా ప్లానింగు కమిటీలో చర్చ జరిగిన వెంటనే, నేను, చింతలపాటి సూర్యనారాయణరాజుగారు, పార్లమెంటు సభ్యులు వల్లభరావుగారు, కలెక్టరు శ్రీ కామత్‌గారు అక్కడి యదార్థ విషయములను తెలుసుకొనేందుకు వెళ్ళి పరిశీలన చేసినాము. రెండు వందలో, మూడువందలో ఎకరములు సాగులోనికి తెచ్చామని అంటున్నారు. కాబట్టి డిసెంబరు 15 వ తేదీవరకు ఆ నీటిని విశాఖపట్టణము తీసుకునిపోవద్దు, ఆ తరువాత నీరు రైతులకు అవసరం ఉండదు, కాబట్టి ఆ విధంగా విశాఖపట్టణం తీసుకువెళ్ళుటకు ఎవ్వరికి అభ్యంతరముండదనికూడ ఆ రోజు వారితో చెప్పినాను. ఆ విషయం గురించి మంత్రిగారిని శ్రద్ధగా ఆలోచించమని కోరుచున్నాను.

శృంగవరపుకోట, భీముని పట్టణం, విజయనగరం మూడు తాలూకాలకు ప్రధానమైన గంటికొండ ప్రాజెక్టు విషయంగూడ ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తీసుకువచ్చినాను. దానిని గురించి ఎన్నో సమావేశములు జరిపినాము. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారుకూడ దానికి ప్రారంభోత్సవము చేసినారు. ప్రకాశంగారు కూడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక conference కు ప్రారంభోత్సవం జరిపి

నారు. ఆ ప్రాజెక్టును ఇంతవరకూ కట్టకపోగా, దానిద్వారా క్యాల్టెక్సు ఆయిల్ రిఫైనరీ కంపెనీకి నీటిని తీసుకవెళ్ళాలని ఈ మధ్య ప్రభుత్వ ప్రపోజల్‌లో ఉన్నది. ఒకసారి నేను సెక్రటేరియేట్‌లో మంత్రిగారిని కలుసుకొని ఆ విధంగా చేయడం భావ్యం కాదని, అందువల్ల ఆ మూడు కాలూకాలలోని వ్యవసాయమునకు నష్టం వస్తుందని చెప్పినాను. శ్రీరామమూర్తిగారు ఆ విషయంలో ఒక కట్ మోషన్ ఇచ్చినారు. అది వచ్చినప్పుడు వారు ఆ విషయం గురించి వివరంగా చెప్పుతారు. ఆయిల్ కంపెనీకి నీరు కావాలనుకుంటే వారికి వేరే మార్గాలున్నవి. కొన్ని కోట్ల ఆదాయమును సంపాదించుటకు వారు అక్కడ నెలకొల్పినారు. అట్టి పరిశ్రమనుపెట్టడం మంచిదే. కాని వారికి నీరు కావాలన్న స్వంతంగా 60, 70లక్షలు ఖర్చుపెట్టి ఇటునుంచో, అటునుంచో నీరు తీసుకునివెళ్ళుటకు సిద్ధంగా ఉండాలి. అక్కడ ఉన్నటువంటి రెండు ప్రాజెక్టుల నీటిని ఆవిధముగా తీసుకువెళ్ళిన అక్కడ ఉన్న రైతుల సంగతి ఏమి కావాలో ఒకసారి మంత్రిగారు ఆలోచించాలని మీ ద్వారా కోరుచున్నాను.

పోతే ఇప్పుడు జరుగుతున్న mal-administration వల్ల డబ్బు చాలా దుర్వినియోగమౌతున్నది. కె. సి. కెనాల్ రిపోర్టును చూచిన తరువాతనైనా భవిష్యత్తులో ఆ విధంగా జరుగకుండా చూడాలి. రెండు కోట్లు ఖర్చుపెట్టే ప్రతి ప్రాజెక్టును పరిశీలించు నిమిత్తం ఆ జిల్లాలోని శాసనసభ్యులతో ఒక నాన్ అఫీషియల్ కమిటీని వేసి అక్కడ జరుగు పనిని గురించి ప్రభుత్వమునకు తెలుపుటకు అధికార మివ్వాలి. ఆ విధంగా తాము కమిటీలనువేసి ఎప్పటి కప్పుడు పరిశీలిస్తేనే పనులు సక్రమంగా జరుగును. ఈ కె. సి. కెనాల్ వ్యవహారమంతా ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు పబ్లికువర్క్సు మంత్రిగా ఉన్న రోజులలో జరిగిన యదార్థ విషయం. ఈ విధంగా డబ్బు వృధాఔతుంటే ఈ డిమాండును ఎందుకు బలపర్చాలో నాకు అర్థంకావడం లేదు. దీనివల్ల ప్రజలకు ఏమైనా ఉపయోగంజరుగుతున్నచో బలపరచవచ్చు. ఇది అంతా అక్కడ ఉన్న కంట్రాక్టర్లకు, ఇంజనీర్ల జీతబత్యాలకు పోతుంది. ఈ విధంగా జరుగుచున్నచో రెండవ పంచవర్ష ప్రణాళిక ఎలా విజయవంతమౌతుందో తెలియదు. అటు ప్రభుత్వం, స్వయంగా చేయించిన గంభీరం ప్రాజెక్టు fail ఐనది. ఇటు కంట్రాక్టర్లచే చేయించిన కె. సి. కెనాల్ కూడ fail అయినది.

కాబట్టి workers co-operative societies ను పెట్టి వాటిద్వారా పనులు చేయించాలి. ఈవేళ సొసైటీస్‌కు నామినేటెడ్ డైరెక్టర్సును పెట్టి ఎలా నడుపుచున్నారో, అలాగే అవి అభివృద్ధిచెందేవరకు నామినేటెడ్ డైరెక్టర్సును పెట్టి

కో ఆపరేటివ్ సంఘాలద్వారా అన్ని పనులు చేయించాలని మీద్వారా వారిని నేను కోరుచున్నాను.

* శ్రీ వి. సత్యనారాయణ : అధ్యక్షా! ఈనాడు దేశంలోఅన్ని సమస్యలలో ఆహార సమస్య ప్రధానమైనది. రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలు "Core of the plan" అనుకొన్నాము. ఆ తరువాత ట్రాన్సుపోర్టు Hard Core of the Plan అనుకొన్నాము. కాని ఈ రోజున food has become super core of the plan అంటున్నారు. దీని కంతకూ కారణం కేవలం సహజమైన పరిస్థితులేకాకుండ స్టేట్ లెవెల్‌లో జరుగవలసిన పనులన్నీ కూడ సక్రమంగా జరుగకపోవడమేనని మొన్న జనవరి నెలలో ప్లానింగు కమిషన్ నియమించిన పానెల్ ఆఫ్ ఎకనామిక్స్ వారు తీర్పు ఇచ్చారు. అందువల్ల ఇరిగేషన్ విషయాలలోను అగ్రికల్చర్ విషయాలలోను ఇతోధిక శ్రద్ధ తీసుకోవాలని మనవి చేయుచున్నాను. ఇది వరకు కరువు పరిస్థితులు ఏర్పడిన ప్రాంతాలలో ఇరిగేషన్ సౌకర్యములు కలిగించవలయును అనుకొన్నాము. అందువల్లనే తూర్పు గోదావరి జిల్లాలోని ఏలేరు ప్రాజెక్టు మొదలైన వాటి విషయంలో గట్టిగా పట్టుదల వహించలేదు. కాని ఈనాడుఉండే కరువు పరిస్థితులలో దేశం మొత్తంలో ఈ విధానమును మార్చుకోవలసిన అవసరం వచ్చింది. ఇప్పుడు ఎక్కడైతే నీటి వనరులు చక్కగా ఉన్నవో, ఎక్కడ rainfall అనుకూలంగా ఉన్నదో అక్కడే మన effort ను అంతా తీవ్రతరంచేసి అచిరకాలంలో మంచి ఫలితమును తీసుకునివచ్చే ప్రాజెక్టుల మీద దృష్టిని కేంద్రీకరించవలయునని మన ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నుండి డైరెక్టివ్ రానేవచ్చింది. రెండు కోట్ల రూపాయలతో తయారయ్యే ఏలేరు ప్రాజెక్టు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నది. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని ప్రాజెక్టులకంటే దానికి ఒక విశిష్టత ఉన్నది. నాలుగేండ్లలో 10% yeild మనకు వస్తుంది. అంతే కాదు. దానికి ఇంకొక విశేషం కూడా ఉన్నది. ఈవేళ ఫారిన్ ఎక్స్ఛేంజి పెద్ద సమస్యగా తయారైనది. ప్లానింగు కమిషన్ నుండి వచ్చిన డైరెక్టివ్‌లో దిగుమతులను తగ్గించి, ఎగుమతులను వృద్ధిచేయు కార్యక్రమమునకు ప్రాధాన్యమిస్తామని ఉన్నది. 80 వేల ఎకరములు సాగు అయ్యే ఆ ప్రాంతంలో రెండు పెద్ద చక్కెర మిల్లులున్నవి. ఈవేళ ఫారిన్ ఎక్స్ఛేంజిని సంపాదించుట కొరకు 10%కు తక్కువ కాకుండ చక్కెరను ఎగుమతి చేయాలని కేంద్ర ప్రభుత్వం బలవంతం చేస్తున్నది. గత సంవత్సరం ఎగుమతుల విషయంలో తంటాలు పడ్డారు. కాని ఈవేళ 10% కాదు గదా 20% ను కూడ మేము ఎగుమతి చేసుకోగలమని సుగర్ మిల్సువారు చెప్పు చున్నారు. అందువల్ల రెండుకోట్ల రూపాయిలు అక్కడ ఖర్చు పెట్టిన నాలుగేండ్లలో అదనంగా పాతిక వేల ఎకరముల భూమికి నీరు గ్యారం

టీగా లభ్యమవ్వడమే కాక 40 వేల ఎకరముల భూమికి రెండవ పంటకు గ్యారంటీ ఇస్తుంది. అంతే గాక ఫారిన్ ఎక్స్ఛేంజిని మనకు సంపాదించి పెట్టగల విశిష్టత దాని కున్నది. ఇంతవరకు నేను యాదాలాపంగా ఆ ప్రాజెక్టును ఉదహరిస్తూ వచ్చానే గాని కట్టితీరాలని ఒత్తిడిచేయలేదు. మెమొరాండములలోగాని అసెంబ్లీలోగాని ఆ విషయం గురించి నొక్కి చెప్పలేదు. కాని నేటి పరిస్థితులను బట్టి వొత్తిడి చేయక తప్పడంలేదు. దీనిని గురించి కృషిచేయాలని కోరుతున్నాను. దానికి సంబంధించిన శాసన సభ్యులను, ఆఫీసర్లను, మంత్రులను ఈ అసెంబ్లీ సమావేశం ముగిసేలోపలనే సమావేశపరచి, ఏ స్టేజిలో వున్నదో, ఏవిధంగా పనిని ప్రారంభించాలో పరిశీలించి చర్చను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మన ఆంధ్ర ప్రదేశ్ కు కావలసిన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ద్వితీయపంచవర్ష ప్రణాళికలో నిర్ణయించుకొని వున్నాము 1956 నుండి 1961 వరకు మొత్తం 444 లక్షలు వీటి కొరకు కేటాయింపబడినవి. అందులో 1958-59 సంగరం బడ్జెటులో 107 లక్షలు కేటాయించబడింది. 1956 లో మనకు వచ్చే ఆదాయం తక్కువగా వుండేది. కాని ఈనాడు ఆ ఆదాయము కొంత పెరిగింది. కాని 1958-59 బడ్జెటులో మైనర్ ఇరిగేషన్ స్కీములకు రు. 58.55 లక్షల కంటే ఎక్కువ కేటాయించలేదు. ఒరిజినల్ టార్ గెట్ లో 107 లక్షలు పెట్టరు. 107 ను 127, 137 గా చేయటానికి బదులు 58 కి తగ్గించారు. ఈ allotment విషయంలో పునరాలోచన చేసి దీనిని అధికం చేయాలని మంత్రిగారికి మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎస్. రాజేశ్వరరావు (ములుగ్):-అధ్యక్షా ! తక్కువ డబ్బుతో ఎక్కువ ఆదాయమువచ్చే విధముగా ప్లానులు వుంటే బాగుంటుంది. కాని ఆచరణలో దానికి భిన్నముగా జరుగుతోంది. మా పత్తిపెల్లిలో చింతల చెఱువు వుంది. దాని మరమ్మతును 12 వేల రూపాయల ఎస్టిమేట్ చేశారు. కాని 7, 8 వందల రూపాయల మట్టికట్టమీద ఖర్చుచేసి మిగిలిన సొమ్మునవసరముగా మత్తడిమొదలైన వాటికి ఖర్చు చేశారు. దానిక్రింద మొత్తం 120 ఎకరాల ఆయకట్టువుంది 12 ,వేలు ఖర్చుచేసి మరమ్మతు చేసినా నాల్గుసార్లు నిండితే గాని 120 ఎకరాలకు నీరు పారదు. అధిక వర్షాలు వున్నప్పటికి, నీనీరుపారే సౌకర్యములు లేక గత సంవత్సరం 20, 30 ఎకరాలు ఎండిపోయింది. మా నియోజక వర్గంలోని రామప్ప లక్నవరం, ఘనపురం చెఱువులకు లైబంది వుంది, అది P. W D తరపునుండి జరుగుతున్నది. నాల్గువేల ఎకరాలు సేద్యం అవటానికి సరిపడే నీరు వుంటే ఒక్క వేయి ఎకరాలకు లైబంది వేస్తారు. P. W. D. కి సంబంధించిన ఆఫీసర్లు పటేల్ పట్వారీలు మొదలైన,వారంటే ఎకరానికి 5, 6 రూపాయలు ఎక్కువ లైబంది వేస్తారు. 4, 5 సంవత్సరాలలో లెక్కలు తీసికొన్నప్పుడు వేయి ఎకరాలు ఆయకట్టు అయితే 2, 3 వేల ఎకరాలు రెండవ పంటగా సేద్యం అవుతున్నది.

లైబందిలో అవినీతి జరుగకుండా, చూడటానికి రైతుల తరఫునుండి ఒక కమిటీని వేయాలని మనవి చేస్తున్నాను. 200 పై బడ్డ చెఱువుల లైబందిని P. W. D. వారికి ఇచ్చారు. అందులో అన్యాయాలు జరుగుతున్నాయి. 200 పై బడ్డ చెఱువులను గ్రామ పంచాయితీ బోర్డుల క్రింద వుండేటట్లుగా చేయాలి.

మేన్‌టెనెన్స్ విషయములో చాలా అన్యాయములు జరుగుతున్నాయి. రామప్ప, లక్కవరం చెఱువులకు ప్రతి సంవత్సరము 10, 12 వేలు మేన్‌టెనెన్స్ ఖర్చులు వుంటున్నవి. వాటిని వర్షాకాలములో గుత్తదారునకు allot చేస్తున్నారు. వారు అక్కడక్కడ 4, 5 తట్టలమన్ను పోయించి ఆ డబ్బునంతా కాజేస్తున్నారు. అందుచేత మేన్‌టెనెన్స్ పనులనుకూడా పంచాయితీ బోర్డులకు గాని, గ్రామ పరపతి సంస్థలకు గాని ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మా నియోజక వర్గంలో గల రామప్ప చెఱువు పూర్వం 3 వేల ఎకరాల ఆయకట్టు కలది. అది ఈ నాడు 7 వేల ఎకరాలు ఆయకట్టు కల చెఱువుగా వుంది. కాని దాని క్రింద గల కాలువలను ఇంతవరకు increase చేయలేదు. నీరు సక్రమంగా పారక పోవటంవల్ల 300, 400 ఎకరాలు ఎండిపోయి రైతులకు విపరీతమైన నష్టం కల్గుతోంది. దాదాపు 10 సంవత్సరముల తర్వాత మాగాణికి వీలులేక మెట్ట వ్యవసాయం చేసుకొనే పరిస్థితి ఏర్పడుతుందేమోనని మాకు అనిపిస్తున్నది. పలుకుబడి ఇంజనీర్లవద్దగల రామప్ప చెఱువుముందుగల ప్రదేశంలోని చెఱువులను కమ్యూనిటీ ప్రాజెక్టుల క్రింద మరమ్మతు చేశారు. రామప్ప చెరువుకు నీరురాకుండా చేశారు. ఆ విషయాలన్ని మేము ఎడ్వైజరి కమిటీలో చెప్పాము. సలివాగును రామప్ప చెఱువులోకి తీసుకువస్తే దాదాపు 10 వేల ఎకరాలు అదనంగా సాగులోనికి వస్తుంది. దాని విషయం మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. చెఱువుల వెనుక ఆయకట్టు రోడ్లులేవు ఎరువులను, విత్తనములను పశువులను తీసుకు పోవటం ఇబ్బందిగా వుంటున్నది. రైతులు నానా అవస్థ పడుతున్నారు. అందుచేత ఆ విషయం కూడా మంత్రిగారు విచారించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. కేశవరెడ్డి:– అధ్యక్షా! మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పద్దులపై కొన్ని విషయాలను వారి దృష్టికి మీ ద్వారా తేవాలనుకొంటున్నాను. నీటి వనరులను ఎక్కువచేసే అవకాశములు మన రాష్ట్రములో ఎక్కువ వున్నప్పటికి ప్రభుత్వము వాటిపై శ్రద్ధతీసు కొనటంలేదు. నిష్పత్తి ప్రకారం ప్రతి సంవత్సరము మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవకాశం ఇస్తేనే దేశం బాగుపడుతుందని మంత్రిగారు గమనించాలి. రైతులు సాగుచేసుకొంటున్న భూములకు నీరు సక్రమంగా సరఫరా అవుతున్నదా? లేదా అనే విషయం ఆలోచించి, లేని ఎడల వారికి కా అవకాశాన్ని కల్గించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

కాని యీ రోజున ముఖ్యంగా తెలంగాణాలో — యితర ప్రాంతాలకన్న నీటి వనరులు చాలా తక్కువగా ఉన్నవి. దీనికి మంత్రివర్గం, యింజనీర్లు, ప్రజలు కూడ బాధ్యత వహించవలసినదే! అందుచేతనే చిన్నచిన్న యిరిగేషన్ వర్కున్ను తీసుకొనమని కోరుతున్నాను. మా వరంగల్లు జిల్లాలో ప్రతాపరుద్రుని కాలంనాటి చెరువులు ఉన్నాయి. కట్టలు లేకుండా, తెగిపోయి పాడైపోయాయి. సాగుకు అవకాశంలేకుండా పోతున్నాయి. వరంగల్లు తాలుకాలో ధ్వంసుని కాలువ ఉంది. అది జఫరద్దౌలాకాలంలోది. దానినుంచి నీరు అనేక చెరువులకు తీసుకొనిపోబడేది. ఇప్పుడు దానిని తిరిగి బాగుచేసినట్లయితే అది ఒక పెద్ద వాటర్ సోర్సు వలే ఉంటుంది. కాని అక్కడ ఉన్న ఉద్యోగస్తులుగాని, మంత్రులుగాని దాని విషయమై పట్టించుకోవడంలేదు. మంత్రులు టూరుకు వస్తారేగాని యిటువంటివి చూడరు. ధర్మసాగరం చెరువు ఉన్నది. వేలకొలది యెకరాలలో సేద్యం సాగుతోంది. దీనివల్ల వరంగల్లు పట్టణానికి నీరు సరఫరా చేయవచ్చును. మల్కాపురం ఛానలు ఏనాడో కట్టబడింది. దానిని బాగుచేయుటకు మ్యునిసిపాలిటీ, రెవిన్యూ డిపార్టుమెంటు, ఇరిగేషన్ డిపార్టుమెంటు తగవులాడుకొంటున్నారు. అది బాగు చేసినట్లయితే యిరిగేషన్‌కే కాకుండా, వరంగల్లు పట్టణానికి నీటిసప్లై అవుతుంది. పరకాల తాలూకాలో చలివాగు స్కీము సర్వే చేయబడి 5, 6 సంవత్సరములు అయింది మంత్రులు వాగ్దానంకూడ చేశారు. కాని యింతవరకు యేమీ జరుగలేదు. ఈ స్కీమువల్ల ప్రభుత్వానికి యెంతో మేలు కల్గుతుంది. ఇటువంటి చిన్నచిన్న స్కీములు సామాన్య ప్రజలకు ఉపయోగపడేవి ముందుగా తీసుకోవాలి. ఏవో పెద్ద ప్రాజక్టులు నాగార్జున సాగర్ వంటివి కడుతున్నామంటే సామాన్య రైతులు సంతోషించలేరు. రైతులకు, తమ చుట్టుప్రక్కల నున్న వనరులను బాగుచేయుటకు ముందు ప్రభుత్వం శ్రద్ధవహించాలి. అటువంటివి చేయకపోతే ఈ ప్రభుత్వంపై వారికి నమ్మకం సడలిపోతుంది. ఉత్పత్తి యెక్కువ చేయాలని ప్రభుత్వం రైతులను కోరుతోంది. కాని పండించిన ధాన్యానికి సరియైన ధరలు యిచ్చుటలేదు. చెరువులు అవీ మరమ్మతులు చేయకపోతే ఎట్లా అధికోత్పత్తి వస్తుంది? ప్రభుత్వంలో ఉండేవారు రైతు బిడ్డలమని చెప్పుకొంటున్నారు. వారు రైతుబిడ్డలు అయితే అవవచ్చు గాని రైతులుమాత్రం కారు. రైతులైతే తప్పకుండా రైతులకు సహాయం చేయడానికి ప్రయత్నించేవారు. రామప్ప, లక్నవరం ప్రాంతాలలో కొన్నివేల యెకరాలభూమి హరిజనులకు, గిరిజనులకు కేటాయించబడింది. రెండు మూడు సంవత్సరాలనుంచి కాలవలకోసం, నీరుకోసం ఎదురు చూస్తున్నారు. కాని ఒక చుక్కనీరు రాలేదు. ఇరిగేషన్ డిపార్టుమెంటు చాలా ముఖ్యమైనది. రైతు బాగుపడాలంటే ఆ డిపార్టుమెంటే శరణ్యం. నాకు సంపూర్ణంగా ఆ మాటలో విశ్వాసం ఉంది. కాని ఇంజనీర్లు ఒకటి చెబుతే, అది

"టెక్నికల్‌గా ఉంది కాబట్టి, మనకు ఎందుకులే" అన్న రీతిలో మంత్రులు ఉండ కూడదు. ఇంకొకరి దగ్గరకు తీసుకొనివెళ్లి విషయాలు తెలుసుకొనే పరిస్థితిలో మంత్రులు ఉండాలి. ఈనాడు అవినీతి, లంచగొండితనం పెరిగిపోతోంది. ఆ రెండు ఈనాటివికావు. అనేక వందల సంవత్సరాలనుంచి, అనేక ప్రభుత్వాలనుంచి వస్తున్నవే. అయినప్పటికి, దానిని తగ్గించడానికి యే కొద్ది ప్రయత్నమైనా జరగాలి. అదిమాత్రం జరుగుటలేదు. మీదుకొండ గ్రామంలో ఒక గుంటను 1952 సంవత్సరంలో రిపేరు చేశారు. దానివల్ల పాడుబడ్డ భూమి సాగులోకి వచ్చింది. గత సంవత్సరం జూలైలో ఒక వ్యక్తిచేత దరఖాస్తు పెట్టించి, 500/- రూ.లు లంచం పుచ్చుకొని ఆ గుంటకు గండి పెట్టించారు. పైగా అక్రమంగా, మరమ్మతు చేయని కుంటతో సేద్యంచేస్తున్నారని, ఆయకట్టుదార్లపై నేరం మోపారు. అంతకుముందే, అయిదు సంవత్సరాలనుంచి ఉపయోగించు కొంటున్నప్పటికీ, అన్యాయంగా మరమ్మతు కాలేదని సాగుకు అడ్డంవచ్చారు. ఈ విధంగా సర్కారు కుంటకు అన్యాయంగా గండిపెట్టారు. కాని ఈ విషయాన్ని, విచారించి ఎవరికినీ శిక్షలు విధిరిచుట జరుగలేదు. ఈ విషయాన్ని మంత్రులు దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. కోదండ రామరెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా! 9½ గంటలనుంచి House లో కూర్చొని ఉన్నాం. కాని మాట్లాడుటకు అవకాశం దొరకలేదు. ఈ రోజున మాట్లాడే అవకాశం ఉంటుందో లేదో సెలవిస్తారా?

మిస్టర్ స్పీకర్ : నేను అసలు మాట్లాడని వారికి మొదట అవకాశం యిస్తున్నాను.

శ్రీ వి. కోదండ రామరెడ్డి : మా పార్టీ శక్రటరీగారు ఈ రోజున నాకు మాట్లాడే అవకాశం వస్తుందని చెప్పారు. మీరు వారు యిచ్చిన లిష్టును అనుసరిస్తున్నారా?

ఒక గౌరవ సభ్యుడు : మూడుసార్లు మాట్లాడిన వారికి కూడ అవకాశం యిచ్చారు.

మిస్టర్ స్పీకర్ : నాకు తెలిసినంత వరకు ఎవరికి అట్లా యివ్వలేదు. రేపటి నుంచి కాంగ్రెసు పార్టీ ఛీప్‌విఫ్‌గాని, సెక్రెటరీగారు కాని ఏ లిష్టు యిస్తే దానినే అనుసరిస్తాను. నా దగ్గరకు వచ్చిన కాగితాలను నేను పరిశీలించను.

శ్రీ వి. కోదండరామరెడ్డి: మా పార్టీనుంచి ఏవిధంగా వస్తోందోసెలవిస్తారా? మేమే రావచ్చా? లేక పోతే మా లీడర్ ద్వారా రావాలా? కొంత మంది మీతో వ్యక్తిగతంగా చెప్పుకొంటే మీరు అవకాశం ఇచ్చారు. అందుచేత నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకరు : మీ లీడర్ గారి ద్వారానే రావాలి. నేషనలిష్టు పార్టీ లీడర్ కనిపించరు. whip ఎవరో కనిపించరు. మాట్లాడిన వారి పేర్లే మళ్లీ వస్తుంటాయి. అందుచేత మీరు ఒక పద్ధతిగా పెట్టుకోండి.

శ్రీ కె. వెంకటరెడ్డి · సభ్యులు మీ వద్దకు వచ్చి కోరినంత మాత్రాన వారికి అవకాశం ఇచ్చారు. కనుక వారు ఆ విధంగా ఎవరిని కోరి చేస్తున్నారు '

మిస్టరు స్పీకరు. కాంగ్రెసు వారికి Whip and Secretary ఉన్నారు. రేపటి నుంచి వారు ఇచ్చిన పేర్ల వారికే అవకాశం ఇస్తాను.

శ్రీ ఎస్. వి. చెంగల్రాయనాయుడు (వేపంజేరి) . ఎప్పుడు ఎవరెవరి పేర్లు వస్తాయో తెలియదు. మీ list లోని పేరు ఒక్కసారిచదివితే ఉండేవారు ఉంటారు లేనివారు కాఫీకి, పాన్‌కు వెళ్లుతారు.

***శ్రీ పుతుంబాక శ్రీరాములు (దుగ్గిరాల)**: అధ్యక్షా! ఇరిగేషన్ పథకాలను అమలుజరిపే విషయంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న అభ్యున్నతిలో మన ఆంధ్రప్రదేశ్ కూడా పెద్ద పెద్ద ప్రాజక్టుల నిర్మాణంలో అభివృద్ధి చూపుతున్నందుకు నేను ప్రభుత్వాన్ని అభినందించాను; సంతోషించినవారిలో నేను ఒకడను. గత 2-3 బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడుతూ కొన్ని సూచనలుకూడా చేశాను. ముఖ్యంగా "క్రొత్త ఒక వింత, పాత ఒక రోత" అన్నట్లు కాకుండా delta అభివృద్ధి విషయంలోను, అక్కడి సమస్యలను పరిష్కరించడంలోను ప్రభుత్వంకాని, department కాని తగినంత శ్రద్ధ చూపడంలేదనేది నామొట్టమొదటి complaint. ఉదాహరణలుకూడా వారికి తెలియచేశాను. గుంటూరు జిల్లాలో పెద కొండూరు ఛానల్ 20 సంవత్సరాలక్రితం 750 ఎకరాలకు డిజైన్ చేసి, తూము ఏర్పాటుచేసి త్రవ్వారు. కాని సుమారు 10 సంవత్సరాలనుంచి అదే తూము ద్వారా సుమారు రెండువేల అయిదువందల ఎకరాలకు నీరు సప్లయిచేయబడుతోంది. దీనివల్ల పెర్మనెంటు ఆయకట్టుదార్లు తమ భూములకు నీరు సకాలంలో అందక ఆలస్యంగా సాగుచేసుకొంటున్నారు. టెంపరరీగా సాగుదార్లు ముందుగా తమ భూములకు నీరు తీసుకుపోవడంచేత పర్మనెంటు ఆయకట్టుదార్లకు నీరు రాక నష్టపోతున్నారు. ప్రతి సంవత్సరం వారు విజ్ఞప్తులు పంపుకొంటున్నారు. కాని యింతవరకు ఏమీ జరుగలేదు.

ఈనాడు ఇక్కడ Officers Block లో కూర్చున్న ఒక Deputy Chief Engineer గారు, అక్కడ Executive Engineer గా పనిచేశారు. అప్పుడు వారికి ఈ కష్టాలన్నీ చూపించినపుడు, వాటి నివారణకు ఒక పథకాన్ని తయారు చేశారు. కాని ఆ పథకం ఈనాటికీ sanction అయిందో, లేదో తెలియదు. దానికి విముక్తి ఏనాటికి కలుగుతుందో వూహించలేకుండా ఉన్నాము. కాబట్టి ఆ

పథకాన్ని వెంటనే take up చేసి, దానికి విముక్తి కలిగేటట్లుగా శ్రద్ధవహించాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

కొల్లిపర రైతులకు ఇంకా ఆ చుట్టుప్రక్కల గ్రామాలకు—తూములూరు, దావులూరు వగైరా గ్రామాలకు—రామా ఛానల్ ను extend చేయించమని దాదాపు 6, 7 సంవత్సరాలనుంచి అక్కడి ప్రజలు కోరుతున్నారు. అందుకొరకు కట్టవలసిన Betterment tax మొదలైన పన్నులు కడతామని కూడా మాట ఇచ్చారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమేకాక, రామా ఛానల్ వల్ల పూర్తి benefit ను పొందడానికి రైతులకు అవకాశం కలుగుతుంది. అందువల్ల Rama channel extension scheme ను వెంటనే అమలుజరిపించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

D. P. W. శాఖవారు ఛానల్సు repair విషయంలోకాని, maintenance విషయంలోకాని తగినంత శ్రద్ధ చూపడంలేదు. సాధారణంగా కాలవలు 'మే' లేక 'ఏప్రిల్' నెలలో కట్టివేస్తారు. మరల జూన 1 వ తేదీకి నీరు వదులుతారు. నీరు వచ్చుటకు వారం, పది రోజులకు ముందు excavation work చేయడానికి Tenders పిలిచి పని ప్రారంభిస్తారు. నీరు రావడానికి ఒక్కరోజు ముందుగా పని ముగిస్తారు. ఈ తొందరలో పని సరిగా జరిగిందో, లేదో, check చేయడానికి కూడా time ఉండదు. డబ్బుమాత్రం ఖర్చుఅయిపోతోంది, కాని, పని సంతృప్తికరంగా జరగటంలేదు. కాబట్టి తగినంత వ్యవధిలో Tenders పిలిచి maintenance and repair works సంతృప్తికరంగా, జరిగేటట్లు D. P. W. వారు శ్రద్ధవహించేటట్లు ప్రభుత్వం చేయవలెనని కోరుతున్నాను.

District Irrigation Advisory Boards చాలా కాలంగా పనిచేస్తున్నాయి. 7-8 సంవత్సరాలు నేను మా Guntur, Krishna Western Delta Irrigation Board కు అధ్యక్షునిగాను, సభ్యునిగాను పనిచేశాను. ఈ బోర్డువారు కాంక్రీట్ సలహాలు ఇస్తున్నా వాటిని ప్రభుత్వం కాని, Department కాని అమలులో పెట్టడం లేదు. కాబట్టి ఈ ఎడ్వయిజరీ బోర్డ్సు యిచ్చే సలహాలకు విలువ ఇవ్వకపోతే ఇక ఆబోర్డ్సుఉండి ఏమి ప్రయోజనం? అవి ఇచ్చే సలహాలకు విలువ ఇచ్చి అమలు జరిపించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

క్రిష్ణా వెస్టరన్ డెల్టాలో పెదపాలెం, చినపాలెం, పెరగలపూడి, చెవ్వేరు Drainage Scheme ను repair చేయవలసిందిగా అక్కడి ప్రజలు 20 సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నారు. గత 2-3 Budget సమావేశాల్లో Irrigation పద్దుపై మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. ప్రశ్నల రూపంగా కూడా అడిగినప్పుడు త్వరలోనే take up చేస్తామని చెప్పారు, కాని

"ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు" అప్పటినుంచీ కూడా estimates Executive Engineer, Chief Engineers మధ్య తిరుగుతోన్న వేకాని, అవి ప్రభుత్వందాకా వచ్చి, sanction అయ్యే stage కి మాత్రం రాలేదు. కాబట్టి ప్రభుత్వముఈ విషయంలో శ్రద్ధ తీసుకొని వెంటనే ఆ scheme ను అమలు జరిపించమని కోరుతూ నేను నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

*శ్రీ వి. కోదండరామరెడ్డి : అధ్యక్షా! ఈ Demand ను నేను బలపరుస్తూ, ఈ శాఖను నిర్వహిస్తున్న మంత్రి శ్రీ. జె. వి. నరసింగరావుగారిని, ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. వారు తెలంగాణా ప్రాంతీయులు అయినప్పటికినీ, ఆంధ్ర ప్రాంతాన్నీ, తెలంగాణా ప్రాంతాన్నీ ఒకే విధంగా పరిపాలన చేస్తున్నందులకు వారిని, అభినందింస్తున్నాను.

ఇక, ఇప్పుడు మా "నెల్లూరు" జిల్లా విషయం, మీ ద్వారా వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. నెల్లూరు జిల్లాకు సంబంధించి, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత మాకు, medium size scheme లలో, ఒక్కదానికి కూడా ప్రాధాన్యము ఇవ్వలేదు. ఇతరచోట్ల కొంత సాగుబడి అవుతున్నది. కాని నెల్లూరు జిల్లాకు ప్రధానమైన "కావలి", "కనిపూరు" కాలువ విషయంలో, ఈ Budget లో ఏ విధమైన మొత్తాన్ని చూపించనందులకు విచారకరంగా ఉన్నది. కేంద్ర ఉప మంత్రి శ్రీ హాతీగారు, మన మంత్రి నరసింగరావుగారు, నెల్లూరు జిల్లాకు విచ్చేసారు. వారు వచ్చినప్పుడు, అక్కడి ప్రజలు వారికి ఈ ప్రాజెక్టుల ఆవశ్యకతను గురించి, వారి ఆందోళన, ఆదుర్దా వారికి స్పష్టీకరించారు. ఈ scheme ను తయారు చేస్తే, దాని క్రింద ఉన్న 40 వేల ఎకరాలను సాగుబడిచేసే రైతులు, ఎకరాకు 150/- రూపాయలు చొప్పున, ప్రభుత్వానికి, ప్రారంభంలో చెల్లించుకొంటామని మనవి చేశారు. శ్రీహాతీగారు, దీని విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపి, కేంద్రానికి వెళ్లిన తరువాత ఈ scheme sanction చేసి, అమలు చేస్తామని చెప్పారు. మొత్తం మీద ఈ scheme కు 110 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. దీనివల్ల 1,2 సంవత్సరాలలో 40 వేల ఎకరాలను సాగుబడి చేయ్యవచ్చు. అప్పటి నుంచి ఇప్పటి వరకు, ప్రభుత్వము ఏమీ చర్యలు తీసుకోలేదు. ఇటీవల "కావలి" కాలువకు సంబంధించిన రైతులందరూ, మన ముఖ్య మంత్రిగారిని, ఆర్థిక మంత్రిగారిని కలుగుకున్నారు. మా private information బట్టి ఎకరానికి 150- రూపాయలు చొప్పున ప్రతి రైతు దగ్గరనుంచి, ఏ విధంగా వసూలు చెయ్యడానికి అవకాశం ఉంటుంది? అనే ప్రశ్న కేంద్ర మంత్రివర్గానికి ఏర్పడినట్లు తెలిసింది. దీనిని వసూలు చేయుటకు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఒక "బిల్లు" పెట్టి legislative measure తీసుకు వస్తే బాగుంటుంది" అని వారు చెప్పినట్లు ఒక Parliament Member ద్వారా మాకు తెలిసింది. దానిని ముఖ్య మంత్రిగారికి

మేము విన్నవించాము. ఈ విధంగా చేసినంత మాత్రాన ఇది Compulsory Legislation కాదని మనవి చేస్తున్నాను. రైతులందరూ సుముఖంగా డబ్బు చెల్లించడానికి అవకాశం ఉన్నది, ఇస్తామని వారు అంటున్నారు. ఈ Legislation ఒకటి పెట్టడంవల్ల ఎవ్వరిని మినహాయించడానికి వీలుండదు. నూటికి నూరు పాళ్లు అందరూ ఇచ్చి తీరవలసిందే. దీనిని examine చెయ్యడానికి Law department కు పంపించడమైనది. దానిని శీఘ్రంగా అమలులోకి తేవాలని మీద్వారా, ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇక రెండవ విషయం. ఈరోజు, ఈ P. W. D లోని ఉద్యోగులలో ఒక విధమైన అసంతృప్తి ఏర్పడింది. ఉద్యోగులలో కొందరికి ఈ Department లో ఎక్కువగా extensions ఇస్తున్నారు. ఇతర Department లలో ఇది జరగడం లేదు. మనుష్యులు కొరత అని చెప్పి ఉద్యోగ కాలపరిమితులు పొడిగిస్తున్నారు. ఇవ్వడం అవసరమే. ముఖ్యంగా Head of the department, Chief Engineer గారు ఉన్నారంటే, వారు చాలా నిపుణులని అందరిలో ప్రఖ్యాతిగా ఉన్నది. అటువంటి వారికి extension ఇవ్వడం అవసరం కాని, ఈ క్రింది ఉద్యోగులలో, Assistant Engineer కో, Superintendent కో, Supervisor కో, Executive Engineer కో extension ఇవ్వడం అనేది, ధర్మము కాదు. ఈ విధంగా ఒక Executive Engineer కు 3 సంవత్సరాలు extension ఇచ్చారు. ఈ విధంగా ఇస్తే, మిగిలిన Assistant Engineer లకు వెంటనే promote కాబోయ్యే వారికి, ఎంత నిరుత్సాహంగా ఉంటుందో గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా ఉద్యోగులలో అసంతృప్తి ఏర్పడింది.

"కనుపూరు" కాలవ విషయంలో ఈ సంవత్సరమైనా legislation చెయ్యాలని కోరుతున్నాను. శ్రీ నరసింగరావుగారు ఒకవిధంగా చెప్పారు. "Legislation చెయ్యవలసిన అవసరం ఏ మున్నది? రైతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కదా? మీరు డబ్బు ఇయ్యండి, మేము చేస్తాము" అనే ధోరణిలో మాట్లాడినారు.

ఇది కేవలం చాల ఇబ్బందిగా ఉంటుందని మనవి చేస్తున్నాను. నూరు మంది రైతులలో ఏ ఒక్కడైనా ఇవ్వకపోతే చాల ఇబ్బందిగా ఉంటుంది. వారి సమ్మతితో చేసే legislation వారికి ఎప్పుడూ ఇబ్బందిగా ఉండదు. ఎన్నో ఇతర legislations సిద్ధము చేస్తున్నాము. రైతులమీద పన్నులు వేస్తున్నాము. దీనిని కూడ అదే విధంగాచేస్తే మనం ప్రజలలో ఇది మన మంచికొరకు చేసిన legislation అని చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనికి ప్రభుత్వమువారు ఎంత

మాత్రమూ బాధ్యులుకారు. ప్రజల యొక్క కోరిక పైననే, legislation చేస్తున్నారు. కావున దానిని త్వరగా చేసి ఈ schemeను పూర్తిచేస్తారని ఆశిస్తున్నాను.

అధ్యక్షా ! తమరు ఇంతకు ముందు ఒక ruling ఇచ్చారు. దానికి మా పార్టీతరఫున ప్రత్యేకంగా ధన్యవాదములు అర్పిస్తున్నాను. రేపటినుంచి మాపార్టీ కార్యదర్శి ఎవరిపేర్లు ఇస్తే, వారిపేర్లు పిలిస్తే మాకు సుళువుగా ఉంటుంది.

మిస్టరు స్పీకరు :- సంఖ్య ఎక్కువైపోతే కొంతమందికి chance రాక పోవచ్చు. కనుక రేపటినుంచి వరుసగా పిలుస్తాను.

శ్రీ వి. కోదండరామరెడ్డి :- అధ్యక్షా ! ఈరోజు నా సోదర సభ్యులు చాల నిరుత్సాహంగా ఉన్నసంగతి నాకు తెలుసు. అందులో నేను కూడ ఒకడిని. కాని నా ఒక్కడికి అవకాశం ఇచ్చినందువల్ల మాకు తృప్తిలేదు. రేపటినుంచి మేము, ఎవరు, ఎవరు, ఏ stage లో ఉండేది మాకు తెలియడానికి అవకాశం ఇచ్చినందు లకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

మిస్టరు స్పీకరు :-ఇప్పుడు మీరు ఇస్తే ఆఖరుకు పడిపోతవి, రేపటినుంచి నేను discretion పెట్టుకోను. మీరు ఇచ్చే List తీసుకుంటాను. తరువాత వేరే కాగితం మీద వ్రాసి ఇస్తేమాత్రం నేను తీసుకోను; తిరిగి పంపించేస్తాను.

215 మందిని manage చెయ్యాలి. It is not an easy matter.

శ్రీ కె. శాంతప్ప (ధర్మవరం - రిజర్వుడు) :- అధ్యక్షా ! ఒక నెలనుంచి మేము అడుగుతుంటే మాకు మాట్లాడడానికి ఎందుకు అవకాశం ఇయ్యరు ? మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో Shiva Shanmugham Pillai గారు, ఆంధ్రలో Nallapati Venkataramiah గారు, Lakshminarasimham Dora గారు, వీళ్లందరూ, మాకు మాట్లాడడానికి త్వరగా అవకాశం ఇస్తుండేవారు. తమరికి నెలరోజులనుంచి చెబుతుంటే, మా మొర ఆలకించ రెందుకు ?

మిస్టరు స్పీకరు :- సరే రేపటినుంచి చూద్దాము.

శ్రీ జె. వి. నరసింగరావు : అధ్యక్షా ! దాదాపు 20 మంది సభ్యులు యీ డిమాండ్లపై చర్చలో పాల్గొన్నారు. గత సంవత్సరము మాట్లాడిన విషయాలును ఈ సంవత్సరం మాట్లాడిన విషయాలను పోల్చి చూస్తే, ఈ సంవత్సరం ప్రతివారు, ఎంతో నిర్మాణాత్మకంగా, ఎంతో బాధ్యతతో, వాళ్ళ తాలూకు నియోజక వర్గాలలో అవసరాలను తీర్చుకోవడానికి, ఎన్నో అభివృద్ధి కరమైన సూచనలు ఇచ్చారు. నేను చాల వరకు సభ్యులు యిచ్చిన సూచనలను ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నాను.

ప్రతి నియోజక వర్గమునుంచి, ప్రతివారు, ప్రభుత్వము మన కోరికలను పూర్తి చేస్తుందనే, ఆశతో, ఎన్నెన్నో సమస్యల తీసుకొని వచ్చి ప్రభుత్వానికి అంద

జేస్తారు. ప్రభుత్వంలో ఉండే వారికి కూడ ఉత్సాహంగానే ఉన్నది. కాని, అందరి కోర్కెలను ఒకే సంవత్సరంలో పూర్తి చెయ్యగల శక్తి భగవంతుడు మనకు ఇచ్చి ఉంటే ఎంతో బాగుండేది. కాని మన సామర్థ్యాలను. మన దేశంలో ఉండే ఆర్థిక దుస్థితిని, దృష్టిలో ఉంచుకొని ఎంత ముందుకు మనం పోజాలుతాము అనే విషయాన్ని మనం మొదటనే నిర్ణయించు కున్నాము. సక్రమమైన plan వేసుకొని, మన శక్త్యానుసారంగా, ఇంతకన్నా ముందుకు పోజాలమని నిర్ణయించు కున్నాము. మొదటి plan లో ఏదో ఒక రకంగా పోవాలని అనుకున్నాము. మన మందరమూ శక్తి వంచన లేకుండ, పనిచేసిన కారణంగా మొదటి ప్రణాళికలో సక్రమముగా మన Target ను achieve చెయ్యగలిగాము. రెండవ ప్రణాళికలో కూడ మనము ఒక అంచనా పెట్టుకున్నాము. ప్రతి సంవత్సరము మనకు ఇంత డబ్బు ఉన్నదని, మనకు ఈ రీతిగా ఇతర పరికరాలు ఉన్నవని ఇంత పని మనం చెయ్యగలుగుతామని నిర్ణయించు కుంటున్నాము. ఆపద్ధతిలో ఆ డబ్బును ఎక్కడ వినియోగించాలి. ఏ scheme కు ప్రాధాన్యత ఇవ్వాలి? ప్రభుత్వ యంత్రము చక్కగా పనిచేస్తున్నదా లేదా? అనేవి చూడాలంటే, దానికి ఒకటే కొలత బద్ధ ఉన్నది. ఏమైనా ఎక్కువ short falls ఉన్నవా? అకారణంగా short falls ఉన్నవా? సమర్థనీయంగా పనులు జరుగుతున్నావా లేవా? అనే విషయాలను మాత్రము చూచుకోవాలి.

కాని చాలమంది సభ్యులు చెప్పిన విషయాలు చూస్తే ఫలానా చిన్నచెఱువు గురించి రాలేదనో, ఫలానా చిన్న కాలువ విషయం యిక్కడ చర్చించలేదనో, ప్రభుత్వం శ్రద్ధవహించలేదనో చెప్పారు. కాని ప్లానులో మనం తీసుకునే కార్యక్రమం గ్రామాలనుంచి జిల్లాలవరకు ఎక్కడ అవసరాలున్నాయో కనుక్కున్న తరువాతనే ప్రభుత్వం final గా నిర్ణయిస్తుంది. కొన్ని ప్లానులో లేని విషయాలు, అవసరమైనవి వుంటే ఎవరయినా దృష్టికి తీసుకువస్తే అప్పుడు దేనికి ప్రాధాన్యం యివ్వాలో పరిశీలించికూడా కొన్ని పనులు తీసుకోబడతాయి. కొన్ని చిన్న విషయాలు ఎప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారో లేదో తెలియదు. 1957 లో ఒక చెఱువు కట్టకు ఎవరో breach చేశారని శ్రీ కేశవరెడ్డిగారు చెప్పారు. 16 నెలలయినా దురదృష్టవశాత్తు వారు ఒకనాడుకూడా ఏ complaint నాదగ్గరకు తేలేదు. తమకు ఏది కావాలో చెప్పే శ్రమకుమాత్రం ఓర్వలేను ఎవరో సభ్యులు వస్తారు. "మా నియోజకవర్గానికి దీని అవసరం వుంది' అని. ఎవరయినా నాతో చెప్పవచ్చు. ఇదీ ప్రజా ప్రభుత్వం. ప్రతినిధులున్నారు. ఇది పరిశీలించుకోవాలి. నిజమే. కాని వారు ఎన్నడూ ఫలానా విషయం కావాలని చెప్పలేదు. ఐతే మన శాసనసభ్యులు ఏదయినా చెప్పదలచుకుంటే Budget Demand అప్పుడే సమయం అనుకుంటే మాత్రం అది పొరపాటు బడ్జెటు సమ

యములో మనం constructive గా ఆలోచించి, "మానం ఈ పద్ధతిగా వుండాలి. ఈ scheme లకు ప్రాధాన్యం యివ్వాలి. ఇతర దేశాలలోగాని, యితర రాష్ట్రాలలోగాని యీ పద్ధతిగా పోతున్నారు, దేనికి ప్రాధాన్యం యివ్వాలి?" అనే విషయాలు చర్చించుకుంటే బాగుంటుంది. "అయ్యా! మంత్రులు వచ్చినపుడు ప్రజలను చూడక ఏదో ఉత్సవాలలో ఊరేగింపులలో పాల్గొని వస్తారు అన్నారు. కాని ఆ ఉత్సవాలు- ఊరేగింపులు చేసేవారు వారేకదా? మిత్రులు పిలిపిస్తేనే వెళతాము. వెళ్ళినప్పుడు ప్రతి మంత్రి కార్యక్రమంలోను అక్కడి స్థానికులను కలవడం వారికి సంబంధించిన విషయాలను గమనించడం ఉంటున్నవి. వారు శలివాగు ప్రాజెక్టు గురించి చెప్పారు. ఆ ప్రాజెక్టు గురించి మొన్ననే ఆ నియోజక వర్గానికి సంబంధంచిన శాసన సభ్యులు చెప్పగానే 19 వ తేదీని వెళ్లదలచుకున్నాను. మంత్రులైన వారికి ఎక్కడ ఏమి జరుగుచున్నదో తెలిసిన సర్వజ్ఞులనే దృష్టితో మాట్లాడితే చాలా కష్టం. అందరం ఒకే కుటుంబంలోని వారివలె వ్యవహారం నడుపుకోవాలి. అసెంబ్లీ సభ్యులైనవారు తమతమ నియోజక వర్గములలో దేనికి ప్రాధాన్యత యివ్వదలచు కున్నారో, ఏపనిని సక్రమంగా ఏకాలానికి జరుపుకోవాలో ఆలోచించుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వాటిని సకాలానికి పూర్తి చేయడానికి ఎప్పుడూ వెనుకంజవేయము. శ్రీ ప్రసాద్ గారు చర్చ అరంభించారు. వారు అంకెలను మాత్రం చెప్పకుండా ఏదో చెప్పారు. ఎన్నోకోట్లు ఖర్చవుతుంది గాని యేమీ లాభంలేదన్నారు. కాని ఎన్ని లక్షల ఎకరాలు ప్రతి సంవత్సరం మనం సాగుకు తీసుకు వచ్చింది నా మొదటి ఉపన్యాసంలో చెప్పాను. బహుశః వారి దృష్టి ఆ వైపుకి పోలేదు. ఎన్నో లక్షల ఎకరాలు మనం క్రొత్తగా సేద్యానికి తీసుకు వచ్చాము. మొదటి ప్లానులో ఆంధ్రలో 4.15 లక్షల ఎకరాలు, తెలంగాణాలో 2.73 లక్షల ఎకరాలు; రెండవ ప్లాను మొదటి సంవత్సరంలో 1.16 లక్షల ఎకరాలు ఆంధ్రలో; 1.12 లక్షల ఎకరాలు తెలంగాణాలో; రెండవ సంవత్సరంలో 1.86 లక్షల ఎకరాలు ఆంధ్రలో; 1 88 లక్షల ఎకరాలు తెలంగాణాలో. మొత్తం 7.17 లక్షల ఎకరాలు ఆంధ్రలో, 5.73 లక్షల ఎకరాలు తెలంగాణాలో. ఇదంతా సాగులోకి ఎట్లా వచ్చింది? వీటికి నీటి సరఫరా ఎట్లా అయినది? "ఏమీ చేయడంలేదు, కోట్లకొలది డబ్బు వృధా అవుతుంది" అనుకుంటే "ఆఁ, కావచ్చు, మనదేశంలో అటువంటి నిపుణులు లేకపోవచ్చు మనదేశ ప్రజలలో అంత కష్టించిపనిచేసే అల వాటు పడక పోవచ్చు "ఇతర దేశాలతో పోల్చి చూసుకొని" ఫలానా చైనాలో యిట్లా చేశారయ్యా! రష్యాలో యింత బాగా చేశారు. మనం కూడా చేయాలి" అని చెబితే చాలాబాగుంది అనిపించేది. కానీ "ఏమీ కావడంలేదు, ఏమి జరిగినా వృధా అవుతుంది"అను కుంటే అది పొరపాటు అని మనవి చేస్తున్నాను. మూసీ

ప్రాజెక్టు గురించి వారు చెప్పారు. దురదృష్టవశాత్తు మూసీనదిపై reading సరిగా లేకుండె. నీరు ఎంత వస్తుంది? అక్కడ పరిస్థితులను బట్టి మనం ఎంత store చేయగలం అనే విషయం కూడా వారు సరిగ్గా నిర్ణయించే పరిస్థితిలో లేకుండావున్నారు. ఆ కాలంలో ఏదో ఒక ప్రాజెక్టును వారు నిర్మిద్దామనుకున్నారు. ఒకతీరు dam కట్టాలనుకున్నారు. కంట్రాక్టరుకు కూడా పని యిచ్చారు. అప్పుడు హైదరాబాదు ప్రభుత్వంలో కంట్రాక్టరు సరిగా పని చేయకనో ఏకారణం వల్లనో పనులు సకాలానికి కాలేదు. దాని తరువాత గత సంవత్సరం మీతో మనవి చేసినట్టుగా ఆ ప్రాజెక్టు కావాలన్న తేదివరకు తప్పకుండా కొన్ని ఎకరాలకైనా మనం నీరు సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో Open channel తీసుకు వచ్చి చాలా నైపుణ్యంతో 2 వేల ఎకరాలకు నీటిసరఫరా చేశారు. గతసంవత్సరం సేద్యమైనది. ఈ సంవత్సరం ఆ పని పూర్తవుతుంది అనుకున్నాం కాని దాంట్లో మరొక లోపం వచ్చింది. ఛీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటరామన్‌గారు మొన్న మొన్నటివరకూ తుంగభద్రలో పనిచేస్తూండేవారు. వారు రాగానే చూచి దీనిని కాస్త ఇంకా గట్టిగాచేస్తే యింకా ఎక్కువ నీరు నిలువ చేయిడానికి అవకాశంవుంటుందని చెప్పారు. ఒక సంవత్సరం ఆలస్యమైనా కొన్ని వేల ఎకరాలకు నీటి సరఫరా జరుగుతుంది. దానికి ఖర్చులు తక్కువ అయితే తప్పకుండా చేసి తీరాలనుకున్నాను, Chief Engineer తో అందరము కలిసి కూర్చుని ఆలోచించాము. మొన్న మొన్ననే final చేశారు. దానివల్ల చాలా లాభాలున్నాయి. per acre ఖర్చులు తగ్గిపోతున్నాయి. దానివల్ల మొదటి అంచనాల కంటె 4, 5 వేల ఎకరాల భూమి సేద్యానికి చాలిన నీరు store చేయగలుగు తున్నారు. దాని తదుపరి river gauges పెట్టి readings తీసుకున్న తరువాత నీటి నిలువ యింకా ఎక్కువ చేయడానికి అవకాశం వుంటుంది అది సమర్ధనీయముగా చేయబడుతుంది. ఈ సంవత్సరం నీరు వృథా పోకుండా ఏదయినా ప్రయత్నం చేసి ఎంత వరకు అవసరమో అంత పని పూర్తిచేసి యీ జూన్ నెలలో 10 వేల ఎకరాలకు నీరు యివ్వాలని నిర్ణయించు కున్నాము. అక్కడ కలెక్టరు కూడా land development పని ఆరంభించారు. మన ప్రాజెక్టు పూర్తయిన తరువాత ఏలాభం పొందాలనో, ప్రాజెక్టు పూర్తయినా కాకున్నా మనం యిప్పుడు ఆ లాభం పొందగలుగు తున్నాం. 10 వేల ఎకరాలకు నీరు రావలసినదే కదా. ప్రారంభోత్సవం జరిగిన సంవత్సరం కూడా 10 వేల ఎకరాలు సేద్యానికి రావు. అయితే ప్రజల దృష్టినుంచి మాత్రం ఆ పని సక్రమంగానే అవుతుంది. కాని technical గా ముందటిది మంచిదా? ఇప్పటిది మంచిదా ? అని అడిగితే చాలా కష్టం. మనకు సమర్ధనీయులైన, చాలా అనుభవము గల ఇంజనీర్లు ఉన్నారు. వారందరూ కూర్చుని ఆలోచించుకొని ఒక నిర్ణయము చేసుకున్నారు. నేనుకూడా మాశాఖ కార్యదర్శితో మాట్లాడి చూచి, చాలా సమంజసముగాను, సబబుగా

వుందని ఒప్పుకున్నాను. చాలా సక్రమంగానే ఆ పని జరుగుతుంది. దాని తరువాత K. C. Canal గురించి కృష్ణా barage గురించి చెప్పారు. ఎంతో డబ్బు ఖర్చయి నది కాని పని కావడం లేదన్నారు. K. C. canal క్రింద దాదాపు 27 వేల కంటె ఎక్కువ wet ayacut సేద్యం కాకపోయేది. Target 27 వేల ఎకరాల వరకు వుండెను. తదుపరి యీ సంవత్సరం 1 లక్ష 11 వేలఎకరాల వరకూ తరి సేద్యమైనది. అంటే దానివల్ల ఉపయోగం అయినదో లేదో ఆలోచించవలసి వుంటుంది. ఇతర విషయాలు మళ్లీ మనవి చేస్తాను గాని దాని క్రింద ఆయకట్టే కాలేదంటే సరికాదు. కృష్ణా బేరాజ్ క్రింద పని పూర్తి కాకముందే ఎక్కువ ఆయకట్టు చేయా లనుకున్నాం. లక్ష ఎకరాలు ఎక్కువ సేద్యం గత సంవత్సరము జరిగింది. తుంగ భద్ర లో లెవెల్ కెనాల్ క్రింద వర్షాలు పడడంవల్ల నీరు అవసరం లేకపోవడంవల్ల ఆ నీరు వృధాకాకుండా కృష్ణా బేరాజ్ క్రింద ఇంకో లక్ష ఎకరాల వరకూ నీరు సరఫరా చేయబడింది. తుంగభద్రి లోలెవెల్ కెనాల్ విషయం ఎన్నోసార్లు శాసన సభలో చెప్పాము. ఇతర చోట్ల కూడా మనవి చేశాము. ఆ ప్రొజెక్టు రిపోర్టు కంటే దాదాపు రెండింతలు పైగానే అభివృద్ధి జరిగింది. అక్కడ నీరు ఉపయోగించకుండా వృధాగా ఉంచుతున్నారనే ఆరోపణ పొరపాటు అని మనవి చేశాము. ఇంకా సభ్యులలో సందేహం వుంటే యేమిచెప్పాలో నాకు అర్థం కావడంలేదు. కేంద్ర ప్రభుత్వమునకు కొందరు ఏ కారణంవల్లనో ఆంధ్రులు అస మర్థులనీ నీరు సరిగ్గా ఉపయోగించడంలేదు" అని చెప్పారు. దానివల్ల ప్రతిచోట, ఎక్కడికి వెళ్లినా, "మీరు నీరు సరిగ్గా ఉపయోగించడం లేదు. మీకు ప్రాజెక్టులు ఎందుకయ్యా" అని ప్రశ్నించారు. తరువాత నేను వెళ్లి అంకెలుసైతంగా వారికి అన్ని వివరాలు చెప్పాను. మన ముఖ్యమంత్రిగారు అక్కడి ముఖ్యులందరితోను చెప్పారు, దానితరువాత కూడా అదే పనిగా కొందరు చెప్పడం అవలంభిస్తే ముఖ్యమంత్రిగారు వారిని గట్టిగా మందలించారు, నేను నా తుది ఉత్తరములో ఒక అంగుళం భూమికూడ వదలకుండా సేద్యం చేస్తున్నాం. ఒక చుక్కనీరుకూడా వృధాకాకుండా వినియోగించు కుంటున్నాం" అని వ్రాశాను.

మూసీనది విషయము వారు చెప్పారు. ఆ నదిపైన చిన్నచిన్న ఆనకట్టలు వున్నవి. 22 ఆనకట్టలు వున్నవి. 5 మాత్రమే బాగుచేయగలిగాము. ఈ ఆనకట్ట లను బాగుచేస్తే కొన్నివేల ఎకరాలకు ఇంకా నీరు సరఫరా చేయవచ్చుననే వుద్దే శ్యముతో మూడు మాసాలక్రితమే నూపరింటెండింగు ఇంజనీరుతోను, చీఫ్ యింజ నీర్ తోను మాట్లాడాను. అది పరిష్కరించాలని అనుకొన్నాము. వారు ఈ విషయములో పరిశీలన చేస్తున్నారు. Minor irrigation విషయములో సరిగా పనులు జరగడములేదని అన్నారు. ఇది సరియైనదికాదు. సరిగానే పనులు జరుగు తున్నవి. గత సంవత్సరాలకంటె ఈ సంవత్సరము minor irrigation వైపు

ఎక్కువ శ్రద్ధతో ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నాము. ఈ విషయములు అందరికి తెలిసినవే. కోట్లు వస్తాయని అన్నారు, తక్కువే వచ్చినవి. Agricultural sector నుండి సత్వర ఫలితాలు తేలాలంటే కొంతడబ్బు ఈ minor irrigation sources కొరకు ప్రత్యేకించాలనే విషయము కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం తెలిపింది. కాశ్మీరులో జరిగిన సమావేశములో ఈ విషయము చర్చించి కేంద్ర ప్రభుత్వము ఒక నిర్ణయానికి వచ్చింది. దీనికొరకు కొంత మొత్తము కేటాయించాలని నిశ్చయించింది. ఇది plan లో లేని మొత్తము. అక్కడవారికి కొంత యిబ్బంది కలిగించింది. Panning Commission వారు ఒప్పుకోవాలి. తప్పకుండా డబ్బు యిస్తామన్నారు. కాని సమయం తక్కువగావుంది కనుక మార్చిలోపల ఖర్చు చేయగల మొత్తమెంత అని అడిగారు. నేను అంత expert ను కాదు కనుక 50 లక్షలు చేయగలుగుతామని అన్నాను. వారు ఇక్కడి పరిస్థితులను గమనించి 15 లక్షలు మాత్రమే minor irrigation tanks కొరకు యిచ్చినారు. దానిలో 5 లక్షలు కృష్ణా బేరాజి ఆయకట్టు వృద్ధిచేయడానికి, 10 లక్షలు ప్రత్యేకముగా తెలంగాణాలోని చిన్న చెరువులు బాగుచేయించడానికి నిర్ణయించింది. ఇంతకు పూర్వం కేటాయించిన డబ్బు అనేకసార్లు ఖర్చుకాక lapse కావడము జరిగింది. దానికి ఎన్నో కారణాలు వున్నవి. సరిగా contractors దొరకక పోవడము, దొరికిన చోట ఏదో కొద్ది పనిచేసి అతనికి ఇంక ఎవ్వరూ competition లేరుకదా అని పనిని వదిలిపెట్టడము. కొంత కాలముకూ వీలు దొరకటము లేదని చెప్పడము జరుగుతూ వున్నది. ఈ రీతిగా కొన్ని ఇబ్బందులు వున్నవి. ఈ కష్టాలున్నచోట వదలి ఇంకొక చోట అయినా పనులు చేయిస్తాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):- Contractors దొరకనపుడు Department ద్వారా చేయించవచ్చును కదా?

శ్రీ జె. వి. నరసింగరావు :- ఇదే విషయము నేను చెపుతూ వుంటిని. Departments ఎన్నో చోట్ల పనులు చేద్దామని ప్రయత్నిస్తే labour రావడము లేదు. భారతసేవక సమాజము వారికి కూడ పనులు యివ్వవచ్చును. గ్రామ పంచాయితీలకు యివ్వవచ్చును. Labour Co-operatives కి యివ్వవచ్చును. ఎవరైన పెద్దమనిషి వచ్చి యీ పనిచేస్తానంటే యివ్వవచ్చు. తగినంత ధరావత్తు కట్టే శక్తి లేనప్పుడు Piece-meal గా కూడ యివ్వవచ్చు. పని కాదనే ఉద్దేశ్యముతో ఈ తీరుగా ప్రయత్నాలు చేస్తున్నాము. ఫలితాలు కూడ తేలినవి. ఖమ్మం జిల్లాలో దాదాపు 20 చెరువులు వున్నవి. అక్కడ అవి బాగుచేయించుటకు contractors లేరు. Labour లేదు. అక్కడకు వెళ్ళినపుడు వెంగళరావుగారు మొదలైనవారు ప్రయత్నము చేస్తున్నామని చెప్పినారు. నేను అక్కడకు వెళ్లే

టప్పటికి Executive Engineer సంతోషకరమైన వార్త వినిపించారు. 3 చెరువులకు తప్ప తక్కిన అన్ని చోట్ల పని ప్రారంభము అయిందని చెప్పారు. తెలంగాణాకు చెందిన ఈ శాసన సభ్యులు యీ పని ఆరంభించి చేయగలుగుతామంటే చాల నిర్మాణాత్మకమైన పని చేసినవారగుదురు. నిజముగా ప్రజలకు సేవచేసిన వారగుదురు. నల్గొండ జిల్లాలో ఇది కాదు. వరంగల్లులో ఈ పని కాలేదు అని ఉపన్యాసములు చెప్పేబదులు జనగాములో 11, 14 చెరువులు బాగుచేయవలసినవి వున్నవి. మాకు Contractors దొరుకుటలేదు, గ్రామవాసులను పోయి బ్రతిమిలాడితే వారుచేయుటకు సిద్ధమైలేరు. జేతి కేశవరెడ్డిగారు ముందుకువచ్చి ఆ చెరువులను బాగుచేయించగలిగితే వరంగల్లు జిల్లాకు వారు మేలు చేసిన వారు అగుదురు. ఎవరు వచ్చి అడిగినా పని ఇవ్వవచ్చునని ఉద్యోగస్థులకు చెప్పాను.

ఒక గౌరవసభ్యుడు : సభ్యులకు కూడ contract కు యిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు:- Contracts అవసరములేదు. వారు ఆ జిల్లాకు సంబంధించిన వారయితే ప్రోత్సహించాలి. ఇది ప్రభుత్వానిది కాదు గ్రామస్థులది. ఇది బాగుచేసుకొంటే మీరేసుఖమును అనుభవిస్తారు. మీరు అంతా సహకరించి పనులు చేసుకోవాలని చెప్పాలి. మేము ఇప్పటికి ప్రయత్నము చేస్తున్నాము. అర్థము, machinery దొరికిన తీసుకొని వెళ్లి పనిచేసి తీరాలి అని department వారు ప్రయత్నము చేస్తున్నారు. ఎన్ని కష్టాలున్నప్పటికి short fall ను department లో వుండ కూడదని ఆదర్శముగా పెట్టుకొన్నాను. ఈ విషయము సగర్వముగా చెప్పగలను. నేను Chief Engineer మొదలైన వారితో విచారించాను. ఏ department లోను short fall అనేది వుండదు. ఎక్కడయినా పని లేకుండా వుండే మరొకచోట అయినా ఖర్చుచేయాలని నిశ్చయించినాము. Minor Irrigation పనులు చాల సమర్థనీయముగా జరుగు చున్నవి. తెలంగాణాలో Minor Irrigation కొరకు 10 లక్షల రూపాయలు ఏర్పాటు అయినవి. Plan లో లేని మొత్తమును యింకొక ఇరువై లక్షలైనా తెలంగాణాకు ఖర్చు పెట్టాలని అనుకొంటున్నాము. మనము Budget లో కేటాయించిన మొత్తము వేరు ఇది కేంద్ర వ్యవసాయ శాఖవారు యిచ్చే మొత్తము. ప్రసాద్‌గారు కొన్ని చెరువుల విషయంచెప్పారు. పాకాల చెరువు, లక్కవరము చెరువుల విషయములో బాగు చేయించుటకు ప్రయత్నము చేస్తున్నాము. 12 లక్షల పని piece meal గా తీసుకొంటున్నారు. జలబంధము చానల్ కొరకు ఈ సంవత్సరం మంజూరు అయింది. ఈ సంవత్సరం ఈ పనిని తప్పక పూర్తి చేస్తారు. తరువాత గోపాలరావుగారు ఏలేరు ప్రాజెక్టు విషయము మాట్లాడారు. ఏలేరు ప్రాజెక్టు విషయములో సూపరింటెండెంగు ఇంజనీరు తగినచర్య తీసుకొంటున్నారు. C. W. P. C. వారు మాత్రం ఇంతవరకు Flood control scheme లో చేర్చ

17th March, 1958]

డానికి ఒప్పుకోలేదు. ఇది Multi-purpose project అవుతుంది. వరద నివారణ కొరకే కాదని వారు అన్నారు. కాని వరద నివారణ ముఖ్యమైనదని Flood control కు డబ్బు వేరే కేటాయించింది అన్నారు. దాని క్రిందనే తీసుకొనడానికి ప్రయత్నము చేస్తున్నాము. శ్రీ పి. రామచంద్రరావుగారు పోచంపాడు విషయం మాట్లాడారు. పోచంపాడు plan లో చేర్చాలన్నారు. కొంత మంది సభ్యులు ఈ విషయము అనుకోలేదు అన్నారు. పోచంపాడు విషయము ఆంధ్ర ప్రదేశ్ అయిన తరువాత వింటున్నాము. అంతకు ముందు దాని విషయమే తెలియదు అని సవినయముగా సభ్యులకు మనవి చేస్తున్నాను. అంతకు పూర్వము మేము దానికి అంత ప్రాధాన్యము యివ్వలేదు. నాగార్జున సాగర్ కావాలని కోరారు. అది వచ్చింది. నాగార్జున సాగర్ గుంటూరు జిల్లా project అని ప్రథమ దశలో చాల మంది మిత్రులు అనుకొనే వారు. ఇది గుంటూరు జిల్లాకు లాభమైనది కాని తెలంగాణాకు దాని వలన ప్రయోజన మేముంది. ముఖ్యమంత్రిగారు నాతో ఒకసారి చెప్పారు. అన్ని జిల్లాలకు లాభదాయకమైన పోచంపాడు ప్రాజెక్టును సకాలములో పూర్తి చేసుకోడానికి సత్వరచర్యలు తీసుకోవాలని చెప్పారు. శ్రీ కె.ఎల్.రావుగారు ఉత్సాహముగా పరిశీలించారు. శ్రద్ధతో పనిపూర్తి చేయిస్తే యీ ప్రణాళికలో కాక పోయినా వచ్చే ప్రణాళికలో నయినా చేర్చే అవకాశము వుంటుందని చెప్పారు అప్పుడే ప్రభుత్వము ఉత్తర్వులు యిచ్చి investigation ఆరంభించారు. 7, 8 మాసాల్లో పూర్తి అవుతుందని ఉత్సాహముగా చెప్పాను. కాని దానిలో ఎన్నో alternative proposals చూడవలసి వచ్చింది. మరల ఒక కొత్త డివిజను యిచ్చాం. సక్రమముగా జరుగుతున్నప్పటికి పనులు కావడానికి ఇంకా 4, 5 మాసాలు అవసరము. దాదాపు 62 కోట్లు డబ్బు అవసరము, 20 లక్షల ఎకరాలకు సేద్యానికి నీరు లభిస్తుంది. ఇంత డబ్బు ఈ ప్రాజెక్టుకు యిస్తారా అని ఒక సందేహం. దానిని పూర్తి చేసుకొనడానికి శ్రీ కె. ఎల్. రావుగారే సహాయము చేయడానికి ముందుకు వచ్చారు. వారు యీ alternations అన్ని work up చేశారు. శ్రీ కొండలరావు గారు యీ మధ్యనే వారి ఉపన్యాసమును వినివున్నారని భావిస్తాను. శ్రీ కె. ఎల్ రావుగారు చెప్పిన విషయాలు వారి ఉపన్యాసములో చెప్పారు. ఎక్కువ డబ్బు ఖర్చు కాకుండా కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో 3 లక్షల ఎకరాల సేద్యానికి దాదాపు 8,10 కోట్ల లోపలకే ఖర్చు పెట్టినపని పూర్తిఅవుతుంది. ఆ stage వరకు పని అమలు జరుపడానికి అవకాశము వుంది. ఇతర రాష్ట్రాలలో సకాలానికి పనులమీద డబ్బు ఖర్చు పెట్టక పోయినచో ఆ డబ్బును సంపాదించి యీ medium projects ను పూర్తిచేయడానికి అవకాశం వుంటుందా లేదా అనే విషయము పరిశీలించి వారు రిపోర్టు పంపారు. ఇది అంతా రహస్యమైన విషయము. కాని సభ్యులు వారి పేరు తీసుకొని వచ్చుటచే ఈ విషయములన్ని చెప్పవలసి వచ్చినది.

వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధిచెందవలెనని ఉద్దేశమునే పెట్టుకొని యీకార్య క్రమములను అమలుపరుస్తున్నాము. ప్రతి జిల్లావారు సమముగా ముందుకు పోవలెనంటే వెనుకబడిన జిల్లాలకు కొంత ప్రాముఖ్యత ఇవ్వవలసివస్తుంది. తెలంగాణా వెనుకబడిన తనము పోవలెనంటే పోచంపాడు ప్రాజెక్టును తొందరగా పూర్తిచేసే ప్రయత్నం చేయాలి. మన యత్నం యీ ప్లాన్ పీరియడ్‌లో సఫలము కాకుండా మూడవప్లాను కాలములోనైనా సఫలముకాగలిగితే మనముధన్యులమనే అనుకొనవచ్చు. ఆ ప్రయత్నములు జరుగుతున్నాయి. శ్రీ వెంకటకృష్ణయ్యగారు కూడా అక్కడకు నిన్ననే వెళ్లారు. ఎంతో దూరం నడచి వారు ఆ ప్రాంతమంతా చూచారు.

శ్రీ డి. వి. రమణారెడ్డి (దర్శి) :– తెలంగాణాకన్నా ఉదయగిరి తాలూకా చాలా వెనుకబడి ఉన్నదని మంత్రిగారికి తెలిసి ఉంటుందేమో. అక్కడ రెండు, మూడు ప్రాజెక్టు పనులు 10 సంవత్సరముల నుంచీ అట్లానే ఉన్నాయి. వాటిని గురించి తెలియచేయ గోర్తాను.

శ్రీ జె. వి. నరసింగరావు .- వాటి విషయంకూడా మనవి చేయదలచు కున్నాను. నేను అన్ని ప్రాంతములలో పర్యటించకపూర్వం ఆంధ్రప్రాంతం చాలా అభివృద్ధిపొంది ఉంటుందనీ, తెలంగాణా చాలా వెనుకబడి ఉన్నదనీ అనుకొనే వాడను. కాని అన్ని జిల్లాలు చూచినతర్వాత మాత్రం నా భావాలలో మార్పు వచ్చింది. ప్రతి జిల్లాలోకూడ కొంత భాగము బాగుంది, కొంతభాగము వెనుక బడి ఉంది. వెనుకబడిన ప్రాంతాలు ప్రతి జిల్లాలోకూడ ఉన్నాయి. గుంటూరు, నెల్లూరు, ఈస్టుగోదావరీ,వెస్టుగోదావరీ జిల్లాలలోకూడ వెనుకబడిన ప్రాంతాలను బాగుచేయవలసి ఉన్నది. ఇట్టి వెనుకబడిన ప్రాంతము లన్నింటినీ ముందుకు తీసుకొనిపోవడానికి ప్రయత్నము చేయవలెనని ఉద్దేశ్యముతప్ప వేరు అభిప్రాయము ప్రభుత్వమునకు లేదు. నిజామాబాదు జిల్లాలో నిజాంసాగర్ ఉన్న ప్రాంతము వెనుకబడినదని చెప్పడానికి వీలులేదు. వెనుకబడిన ప్రాంతము ఏ జిల్లాలో ఉన్నప్పటికీ దానిని అభివృద్ధిచేయవలెననే నా అభిప్రాయము. ప్రభుత్వ దృష్టికూడా అదే.

మైనర్ ఇరిగేషన్ వర్క్సు గురించి శ్రీ రామచంద్రరావుగారు చెప్పారు. ఈ పనులవిషయంలో తెలంగాణా ప్రాంతములో సర్వే జరిపించడానికి ఒక సూపరింటెండెంటింగ్ ఇంజినీరును నియమించాము. సాధ్యమైనంత త్వరలో సర్వేలు పూర్తిచేయిస్తాము. ఓపెన్ చానల్సుగురించి చెప్పారు. మూనేరు పైన అట్టి కాలువలున్నాయన్నారు. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి నంతవరకూ రెవిన్యూ డిపార్టుమెంటువారు యీ కాలువల విషయము చూస్తున్నారు. తెలంగాణాలో కూడ అట్టి విధానము లాభదాయకముగా ఉంటుందని తోచినట్లయితే అమలు పరచటానికి ప్రయత్నము చేస్తాము. శ్రీ యం. సత్యనారాయణరాజుగారు కే. సీ.

కెనాలు విషయం చెప్పారు. మీడియం ప్రాజెక్ట్సు విషయంలో మూడవవంతు కంట్రిబ్యూషన్ ఇచ్చినప్పటికీ కూడ పనులు చేయడములేదన్నారు. కంట్రిబ్యూషన్ ఇచ్చినప్పటికీకూడ ఫలానా స్కీము విషయంలో ఇంజనీరు పెడచెవిని పెట్టినారని చెప్పినట్లయితే శ్రద్ధవహించడానికి అవకాశం ఉంటుంది. కాని వేగ్ ఎలిగేషన్ అయినట్లయితే సమాధానము చెప్పడము కష్టం. కే. సి. కెనాలుగురించి దురదృష్ట వశాత్తు ఒక రిపోర్టు వచ్చింది. కె. సి. కెనాలుకు సంబంధించి నంతవరకూ

The authorised irrigation under K. C. Canal was 27,365. This year the estimated area is 1,11,067 acres.

యీవిధంగా ఆయకట్టులో ఎంతో అభివృద్ధి కన్పించింది. 27 వేల ఎకరాలు సాగవుతుందని అనుకున్నప్పుడు నూట పదకొండువేల ఎకరాలవరకూ సాగయింది. సిమెంటు విషయమేదో చెప్పారు. నాకు ఇది ఒక తమాషా అనిపిస్తోంది. ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నప్పుడు ఏదో కలగా ఎవరో డిస్కవర్ చేసినట్లు ఏదో నష్టం జరిగిపోయిందని అంటే నాకు చాలా బాధ అనిపిస్తోంది. ఈ సభ్యులందరూ అప్పుడు కర్నూలులోనే యున్నారు. ఏదైనా పొరపాటు కనిపించినపుడు దానిని సవరించడానికి ప్రయత్నం చేసేవారే నిజమైన మిత్రులు. 10 తప్పులుగాని, 100 తప్పులుగాని, వేయి తప్పులుగాని ఉన్నప్పుడు వేదికపైన నిలబడి వాటినిగురించి చెప్పడానికి లేక గాలరీస్ అడ్రస్ చేయడానికి ప్రయత్నం చేయబోవడం భావ్యం కాదు. ఎస్టిమేట్సు కమిటీ పూర్తిగా సమగ్రంగా ఆలోచించే వ్రాసి ఉండవచ్చు. ప్రభుత్వము దానిని ఒప్పుకొనితీరవలెననే బాధ్యత ప్రభుత్వముపైన లేదు. మేము కూడా ఆ విషయం పరిశీలించాము. టెక్నికల్‌గా కొన్నిచోట్ల కొన్ని ఇబ్బందులు ఉండవచ్చును. ఒక క్వారీలో రాయి దొరుకుతుందనుకున్నారు. కాని దొరకలేదు. అందువలన ఇంకొకచోటుకి వెళ్ళవలసివచ్చింది.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్యా : ఎస్టిమేట్సు కమిటీ ఏదో ఒక సంఘముగా చెప్పినట్లు తేలికగా మాట్లాడుతున్నారు. ఈ ఎసెంబ్లీ తరఫున ఏర్పాటుచేయ బడినటువంటి కమిటీ అది. దానికి ఒక హోదా ఉన్నది. మంత్రిగారు యీ విధంగా చెప్పడం దానిని కించపరచినట్లవుతుంది. దీనిని గురించి నేనొక పాయింట్ ఆఫ్ ఆర్డరును తెలియచేస్తున్నాను.

శ్రీ జె.వి. నరసింగరావు: అట్టి శబ్దాలు నేనువాడినట్లు తోచదు. చాలా ఉత్తములు, అర్హత కలవారు, ఎన్నికైనవారు ఆ కమిటీలో ఉన్నమాట నిజము. కాని వారికికూడా లిమిటెడ్ అబ్జర్వేషన్సుకే వీలుంది. టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు అందులో లేరు.అందరినీ పిలచి ఆలోచించవలసిన అవకాశముచిక్కదు కొన్నిగంటలు అక్కడ ఉంటారు. కాని మేము మాత్రము ఇంకా ఎక్కువ పరిశీలనచేశాము. సిమెంటు

దొంగిలింపబడినదంటే అది ఏ విధంగా జరిగిందో పరిశీలింపవలసియున్నది. ఏదో ఒక లోకల్ బాడీకి మా దగ్గరనుంచి రిలీజ్ అయినది, అక్కడనుంచి బ్లాక్ మార్కెట్‌కు పోయినదంటే ఆ బాధ్యతనంతా పి. డబ్ల్యు. డి. వారి నెత్తిపైన రుద్ది వారు అసమర్థులు, వారే యీ విధంగా చేశారని అనడం భావ్యంకాదు. దీనిని మేము ఎంక్వైరీ జరుపుతున్నాము. నేను యీ హౌస్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వనున్నాను. నేను స్వయంగా వెళ్ళి చూచాను. ముగ్గురు ఛీఫ్ ఇంజనీరులు కూడా చూశారు. టెక్నికల్‌గా ఏదైనా లోపం జరిగినదా లేదా అనే విషయం చెప్పడానికి, ఇపుడు చేసిన ఆరోపణలు సరైనవి కావని చెప్పటానికి నాకు అవకాశము దొరుకుతుందనుకుంటాను. అట్టి అవకాశ మున్నప్పుడు నేను అన్ని విషయములు మనవిచేస్తాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఆ పని చాలా అసంతృప్తికరంగా ఉన్నదని ప్రభుత్వదృష్టికి వచ్చినదా? ప్లాబింగ్‌కు ఉపయోగించిన సిమెంట్ ప్రపోర్షన్సు సరిగా లేదని యీనాటికీకూడ మేము రుజువుచేయడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ జె.వి. నరసింగరావు: అన్ని విషయములను గురించి నేను సభవారికి ఒకనివేదికను అందచేయదలచుకున్నాను. అప్పుడు మనము అన్నివిషయములను చర్చించుకుందాము. అంతా ఏదో ఫూల్ ప్రూఫ్‌గా ఉన్నదని చెప్పను. ఒక కుటుంబములో ఒక పెళ్ళి జరిగిందనుకుందాము. వంటవాడు కొంత సామాగ్రిని సంగ్రహించాడనుకుందాము. దానికి పెళ్ళి పెద్ద బాధ్యుడంటామా. యిన్ని కోట్ల డబ్బు ఖర్చు పెడితే దానిలో 0.005 శాతము ఐనా ఉండదు. ఇట్టిది హ్యూమన్ ఎలిమెంటుకు మార్జిన్ ఇవ్వాలనుకుంటాను. ఇట్టిదేదైనా ఉన్నదట్లయితే, అదికూడ ఫలానా వారు చేశారని తెలిస్తే ప్రభుత్వము సహించదు. చర్య తీసుకోకుండా ఉండదు ప్రభుత్వము. కాని ఎవరో తెలియనపుడు అట్లు ఏదైనా జరిగిఉంటే జరిగిఉండవచ్చు. సిమెంటు విషయము ఏమి జరిగిందీ మాకు తెలుసు. ఎచ్చటనుంచి జరిగిపోయిందో తెలిసింది. ఆ విషయాలన్నీ పరిశీలనలో ఉన్నాయి. ఏవైనా కొద్ది లోపాలుంటే వాటిని సరిచేయడానికి చూస్తాము. ఇంత పెద్ద పని జరిగేటప్పుడు కొన్ని లోపాలుండి తీరుతాయి. ఈ లోపాలవల్ల కోట్ల రూపాయలు తీసుకొని పోయి కృష్ణలో పారవేసినారని భావించడము తప్పు. ఎన్నో వేల యకరాలు సాగులోనికివచ్చాయి. ఇంకా అవకాశం ఉన్నది. ఇంకా కొన్ని మార్పులతో లక్షల యకరాలకు నీటి సదుపాయము జరిగేటట్లున్నది. పనిమాత్రము సక్రమంగా జరిగినదని నేను చెప్పగలను.

శ్రీ గుండం వీరయ్యగారు పెద్ద ప్రాజెక్టులకన్న చిన్న ప్రాజెక్టులకు ప్రాముఖ్యత ఇవ్వాలని చెప్పారు. పెద్ద ప్రాజెక్టులకు ప్రాముఖ్యత ఇవ్వాలా,

చిన్న ప్రాజెక్టులకు ప్రాముఖ్యత ఇవ్వాలా అన్నది కొంచెం కష్టతరమైన సమస్య. కాని ఏ నదులవల్ల మనకు నీరు వస్తున్నదో ఆ నదులలో ప్రతి సంవత్సరము సరిగా నీరు ఉండదనే సంగతి మనకందరకును తెలుసును. ఆ కారణమువల్లనే ఒక సంవత్సరము చెరువులు నిండుతాయి. మరొక సంవత్సరము చెరువులు నిండక పోవడం కూడ ఉన్నది. చిన్న నీటివనరులవల్ల మనము పడేబాధలు ముఖ్యంగా తెలంగాణా వాసులందరకూ తెలుసు. ఐతే చిన్న నీటి వనరులు ఉండవలసినదే. వాటివల్ల తొందరగా ఫలితాలు చేకూరుతాయి. పెద్దవికూడ అవసరమే. రైతుకు ఆత్మవిశ్వాసము కలగవలెనన్నట్లయితే ఏదో ఆకాశంవైపు నిస్పృహతో, నిరాశతో చూడకుండా ఉండాలి. "దేముడు వర్షము కురిపిస్తే, నా గుంటలోకి నీరువస్తే నేను వ్యవసాయము చేస్తానని రైతు అనుకునేకంటే ఇన్ని అడుగుల ఎత్తు నీరు యీసాగరంలో ఉన్నది వర్షము పడినా పడకున్నా నేను ఇన్ని ఎకరాలు సేద్యము చేస్తాను. ఇంత పంట పండుతుంది అనే ఆత్మవిశ్వాశము కలుగుతుంది. కాబట్టి తప్పకుండా పెద్ద ప్రాజెక్టులు చాల అవసరము. ఈ రెండు సిద్ధాంతా లను సమన్వయంచేయడం చాలా మంచిది. ఆ విధంగా మనం సమన్వయం చేస్తు న్నాము. పెద్ద ప్రాజెక్టులు అవసరమే. సత్వర ఫలితాలకు చిన్న ప్రాజెక్టులు కావాలి. పెద్ద నదులపైన పెద్ద ప్రాజెక్టులు, పెద్ద జలకేంద్రాలు, జలాధారములు నిర్మించుకుందాము. చిన్న నదులపైన చిన్న ప్రాజెక్టులు నిర్మించుకుందాము. మైనరు ఇరిగేషను పనులకు ఎంత ప్రాముఖ్యత ఇవ్వాలో అంత ప్రాముఖ్యత ఇస్తాము. ఈ రెండు రకముల ప్రాజెక్టులకు పోటీలేదు. ఇపుడు ప్రభుత్వము అనుసరిస్తున్న పద్ధతి చాలా మంచిపద్ధతి. కుంటల విషయం చెప్పారు. నేను మంత్రి అయిన తరువాత, P. W. D. వారికి కుంటలు యిస్తే ఆయకట్టు తగ్గించారని, అది అన్యాయమని చెప్పారు. నేను ఎక్కడ తిరిగినా యిదేమాట ప్రజలు చెబుతూంటే నేను కూడా నిజమని నమ్మాను. హోర్డీకర్ గారిని పిలిచి అడిగాను. P. W. D. ఇంజనీర్సు క్రింద యీ కుంటలు యిస్తే వాటి పరిస్థితి బాగుపడుతుందనుకుంటే, నీరు ఎక్కువ నిలుస్తుందని ఉద్దేశపడితే, నీరు తక్కువ నిలిచేట్లుచేసి చాలా అన్యాయం చేస్తున్నారేమిటని, వారిని అడిగాను ఆ facts and figures చూస్తే, కొద్దిచోట్ల తప్ప ఆ విధంగా ఎక్కడా జరగలేదని తెలుసుకున్నాను. Technicalగా ఆ కుంటలు సరిగా లేకుంటే నీరు రాగానే అవి తెగిపోవచ్చును. నీరు ఎంత రాగలుగుతోందో, Catchment area అనే ఆలోచించి P. W. D. వారుచేస్తారు. అయినా హోర్డికర్ గారిని కూడా నమ్మకుండా యింకా యిద్దరు చీఫ్ ఇంజనీర్సును అడిగాను. వాళ్లు అదేవిధంగా చెప్పారు. సూపరింటెండింగ్ ఇంజనీరును కూడా అడిగాను. పల్లెటూళ్ళలో పూర్వకాలం టెక్నికల్ విషయాలేమీ ఆలోచించకుండా అక్కడ మట్టికట్ట పోసేశారు. ఆ మట్టికట్ట యింత ఎత్తు ఉంటే సరిపోతుందను

[17th March, 1958

కున్నారు గాని అది పూర్తిగా ఆ నీరును ఆపగలుగుతుందా లేదా, అనేవిషయం ఆలోచించలేదని, P. W. D. వారు వెళ్లి ఇంత ఎత్తు కావాలి అని చెప్పేసరికి మా కట్ట ఎత్తు తగ్గుతోంది అనుకుంటారు గాని, ఆయకట్టు మాత్రం తగ్గించము— అని వారు నాతో చెప్పారు. టెక్నికల్‌గా చూచి ఎక్కడో అనవసరమని అనుకుంటేతప్ప ఇతరచోట్ల ఆయకట్ట ఎక్కడా తగ్గలేదు. అటువంటి దేదైనా వుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చును. పరిశీలించి టెక్నికల్‌గా సరిగా ఉంటే మొదట ఏ పరిస్థితి యుండెనో ఆపరిస్థితికి తీసుకొనివచ్చునట్లు చేయిస్తాను.

జాగీర్ టాంక్సు గురించి, అక్కడ భూములు బాగుచేసుకొను విషయం చెప్పారు. మంచి సూచనలు చేశారు, note చేసుకున్నాను. సాధ్యమైనంతవరకు లోపాలు లేకుండా చేయటానికి ప్రయత్నిస్తాను.

కొండలరావుగారు పోచంపాడు సర్వే విషయం చెప్పారు. నేను యింతకు ముందు మనవి చేశాను. సాధ్యమైనంతవరకు త్వరలో 5, 6 మాసాలలో పూర్తి చేయించేట్లు చూస్తాను. కృష్ణాబారేజి షట్టర్సుకు స్టీల్ కావాలన్నారు. ఆ ప్రయత్నం జరుగుతోంది.

నక్కవాగు, నల్లవాగు - ఈ రెండూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినది. దాదాపు 6 వేల ఎకరాల భూమి ఆయకట్టు ఉన్నది. రు॥ 24 లక్షల డబ్బు అవసరం. ఈ సంవత్సరం ఏదీ చేర్చలేదుగాని, ఈ రెండవ ప్లానులోపల పూర్తి చేస్తాము. తప్పక ప్రయత్నం చేస్తాము.

మెదక్ జిల్లాలో tanks బాగా ఉన్నవి. నా వద్ద అంకెలు కూడా ఉన్నవి. మాంజ్రానదిపైన ఆనకట్టకట్టి 2 కాల్వలు తీసుకొన్నారు. అవి మహబూబ్‌నగర్, ఫతేనగర్ అనుకుంటాను. వేల ఎకరములు సేద్యం అవుతుంది. దేవనూరుప్రాజెక్టు మెదక్ జిల్లాకు లాభదాయకమైనదని అనుకొంటారు. అది పొరపాటు. దేవనూరు ప్రాజెక్టును ఉద్దేశించుటకు రెండుకారణాలున్నవి. హైదరాబాదుకు నీటి సరఫరా కావాలి. నిజామ్‌సాగర్ నుంచి విద్యుచ్ఛక్తి వచ్చుటకు సరిగా నీరు నష్టైకాక regulat గా power దొరకక, seasonal power నష్టైఅవుతోంది. కాని ఇంకా ఆ విషయం పరిశీలనలో ఉన్నది. Power కొరకు కొంత మంది మిత్రులు సలహా యిచ్చిన దేమంటే — యింత డబ్బు వృధాచేసే బదులు, కోటి రూపాయలు ఖర్చు పెట్టి మాచ్‌ఖండ్ నుంచి తుంగభద్రవచ్చే హైటెన్షన్ లైన్సు ఇక్కడకు extend చేసుకుంటే సరిపోతుందన్నారు. నీటి సరఫరాకు alternate సూచన పెట్టుకొని, మిగతా డబ్బు ఏదైన Project పైన పెట్టుకోవచ్చును కదా అన్నారు. జహీరాబాద్, నారాయణఖేడ్ తాలూకాలకు చెందిన శాసన సభ్యులు, యితర మిత్రులు అంతా కూడా వారికి యీ ప్రాజెక్టువల్ల చాలా విలువగల

భూమి మునిగి పోతుందని, పట్టణానికి నీరు తీసుకొని పోవుటకు, పల్లెలలో వేల ఎకరాల భూమిని ముంచటం అన్యాయమని చెప్పారు. నాకు కూడా అది కొంత వరకు సమంజసమనిపించింది. ఈ విషయాలు దృష్టిలో ఉంచుకొని దానిని పునరాలోచన చేస్తున్నాము. నీటి సరఫరాకు యింకొక ఏర్పాటు చేయగలిగి, హైటెన్షన్ లైన్సు extend చేసి power కొరత తీర్చగలిగితే, అందువల్ల మిగిలిన డబ్బు ఏ జిల్లాలో నైనా medium project కు గాని లేక పోచంపాడు ప్రాజెక్టు మొదటి దశకుగాని ముఖ్యమంత్రిగారు ప్రయత్నంచేస్తే ఏదో ఒక మార్గము ఏర్పడుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ జి. రామలింగం (జనగాం-రిజర్వుడు) : తెలంగాణాలో కంట్రాక్టర్సుకు రేట్సు O. S. రేట్లు యిస్తున్నారు. ఆంధ్రలో ఐ. జి రేట్లు యిస్తున్నారు అందువల్ల తెలంగాణాలో కంట్రాక్టర్సు ఎవరూ ముందుకు రావడంలేదు. రేట్సు అన్ని ప్రాంతాలలో సమన్వయపరచి, పనులు చురుకుగా జరిగేటట్లు చూస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు : ఆ విషయం నాకు తెలుసు. ఒకటిన్నర నెలలు అయినది. జిల్లాలు అన్నింటికీ ఆరేట్సు రివైజ్ చేసినాము. రేట్సు రివైజ్ చేసిన తరువాత కూడా కొందరు, పరిస్థితులను బట్టి లాభం పొందే అవకాశం ఉంటుందికదా. ఇప్పుడు రేట్సు విషయం అడిగిన మిత్రులు జనగాంవారు కనుక, జనగాం చెరువుల మరమ్మతు విషయంలో వారు శ్రద్ధ తీసుకొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. గోపాలురెడ్డి (తిరుత్తని-జనరల్) : అధ్యక్షా! ఇక్కడ చర్చలో మాట్లాడిన వారందరికీ మంత్రిగారు వరుసగా సమాధానం చెబుతున్నారు. మంచిదే. ఇక్కడ మాట్లాడుటకు అవకాశం దొరకని కొంత మంది సభ్యులున్నారు. చిత్తూరు జిల్లా విషయమై ఏ మాత్రం ప్రస్తాపనరాలేదు. అక్కడ కళ్యాణి, మూలపల్లి రిజర్వాయరు కాళంగి, మల్లిమడుగు మొదలైన స్కీమ్సు ఉన్నాయి. వాటి విషయంకూడా చెబితే మాకు తృప్తిగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. వి. నరసింగరావు : అధ్యక్షా! వారు రోజూ నన్ను కలుస్తూనే ఉంటారు. ఈ విషయము చెబుతూనే ఉంటారు, ఆలోచిస్తూ ఉంటారు. ఇక్కడ ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) :-తెలంగాణాలో పోలీసు యాక్షనుకు ముందు estimates వేసిన చెరువులకు పాతరేట్సు ప్రకారం తయారు చేయబడినవి. ఆ పనులు అప్పుడు తీసుకోనందువల్ల ఆరేట్లు అవీ అట్లానే కంటిన్యూ అవుతున్నవి. ఆ పాతరేట్సు ప్రకారం తీసుకొనుటకు కంట్రాక్టర్సు ఎవరూ ముందుకు రావడంలేదు. ఇప్పుడు ధరలు పెరిగిన దృష్ట్యా ఆ రేట్సు రివైజ్ చేయించి, తిరిగి estimates తయారు చేయించుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

(17th March, 1958

శ్రీ జె. వి. నరసింగరావు:- మంచిది అది ఆలోచింపవలసిన విషయమే. ఆలోచిస్తాము.

తరువాత, కొండలరావుగారు లంకసాగర్ ప్రాజెక్టు విషయం చెప్పారు. ఒక లక్ష రూపాయలు ఖర్చుపెట్టిన తరువాత 10 సంవత్సరాలక్రిందట వదిలివేశారన్నారు. ఆ రికార్డు కూడాలేదు. అది పరిశీలిస్తాము. కొన్ని సందర్భాలలో టెక్నికల్ విషయాలు ఆలోచించినప్పుడు మన ఆలోచనలు సరైనవి కాకపోవచ్చు. చంద్రసాగర్ ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ జిల్లాలో, ఆ విధంగానే చాలా ఉత్సాహంగా మొదలు పెట్టారు. కొన్ని లక్షలు ఖర్చుచేశారు ఎవరో ఇంజనీరు ఆ ప్రాంతానికి షికారుపోయి, అక్కడ ప్రాజెక్టుడంటే బలే ఫేసుగ్గా ఉంటుందని మొదట చెప్పారు. కాని అక్కడ నీరు ఉండదు ఆ తీరుగా ఆ కాలంలో ప్రారంభించి వదిలివేసి ఉంటారు తప్ప యింకేమీకాదు. అయినప్పటికీ ఖమ్మం జిల్లా పర్యటనలో ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి పరిశీలించి చూస్తాను. కొండలరావుగారు ఎర్రకాలవ విషయం చెప్పారు. దానిని Flood Control Board ముందుపెట్టి వచ్చే సంవత్సరమైనా తీసుకొనే ప్రయత్నం చేస్తాము. వారు చెప్పిన యింకొక విషయం చాలా బాగున్నది. Flood control క్రింద తెలంగాణాలో ఏ వ్యవహారమూ నడవలేదు. ఈ portfolios తీసుకొనక ముందు అది ఉంటుందని కూడా నాకు తెలియదు. ఆంధ్రలో యీ సంవత్సరం కూడా దానిక్రింద 1 లక్ష రూపాయలు కేటాయించాము. దానికి ప్రత్యేక fund ఉన్నది. తెలంగాణాలో కూడా ఎక్కడెక్కడ flood control అవసరమో పరిశీలన చేయించి యీ కార్యక్రమం తీసుకొనుటకు ప్రయత్నం చేస్తాము. ఇటువంటి మంచి సలహా వారు యిచ్చినందుకు నా ధన్యవాదాలు. ఇక N. E. S. Blocks లో సరైన staff లేకపోవడం—నిజమే. ఆ విషయం Planning మంత్రిగారితో నేను మాట్లాడాను. తగిన staff ను పంపాలి. N. E. S Blocks ప్రత్యేకంగా కేటాయించారు. N E S., C. D. బ్లాక్కులో రు. 3 లక్షల పైచిలుకు మైనరు ఇరిగేషన్ పనులకు సక్రమంగా వినియోగం అయ్యేటట్లు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. P. W. D. సహకారం కూడా ప్రతిచోట ఉన్నది. కొన్ని జిల్లాలలో ఆ పనులు ఇంజనీర్లు లేక జరుగుటలేదు. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. సెకండ్ క్రాప్ విషయం localisation పద్ధతి కావాలన్నారు, అది మంచి పద్ధతి. సెకండ్‌క్రాప్ సమస్య తలనొప్పి కలిగిస్తుంది. ఎవరుచెప్పినా, మద్రాసు మంత్రుల కాలమునుంచి యీ తీరుగా జరుగుతున్నదని చెబుతారు. ఈ బాధలు పడలేక స్పెషల్ చీఫ్ ఇంజనీరును, సూపరింటెండింగ్ ఇంజనీరును పిలిచాను. పశ్చిమ గోదావరి శాసనసభ్యులు జగన్నాధరాజుగారు, యితర మిత్రులు అంతా వచ్చారు. వారి అందరి సలహాలు తీసుకొన్నాము ఆ నీరు calculate

చేసి యింకా యివ్వగలుగుతామని చెప్పారు. గత సంవత్సరం కూడా నేను కొంత యివ్వగలిగాను. ఆహారధాన్యాలు ఎక్కువ పండించాలి గనుక, యివ్వగలిగినంత నీరు, ఒక్కొక్కప్పుడు risk కూడా తీసుకొని, యివ్వవలసి యుంటుంది. ఫలానా మిత్రుడువచ్చి అడిగాడు కాబట్టి, నీరు అడిగాడుకదా అని ఆర్డరు యివ్వడంలేదు. స్పెషల్ చీఫ్ ఇంజనీరును, సూపరింటెండింగ్ ఇంజనీరును,—వారందరినీ విచారించి వారి అభిప్రాయం ప్రకారం ఎక్కడ సాధ్యమో అక్కడ యిచ్చాము. ఫలానివారు వచ్చి నీరు అడిగినారని కాకుండా అన్ని అప్లికేషన్సు తీసుకొని ఏ కేటగరీకి చెందినవి, ఆ కేటగరీకి విడదీసి ఆ ప్రకారం సెకండ్ క్రాప్‌కు నీరు యిచ్చారు. గత సంవత్సరం తీరుగా ఈ సంవత్సరంకూడ మంచి పంటలు పండించాలని మన మందరం దేవుని ప్రార్థించాలి. ఎక్కువ ధాన్యం పండితే, మన దేశానికి ఫారెన్ ఎక్స్‌చేంజ్ కొరతకూడ తీరిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. ఇరిగేషన్ కన్సల్టేటివ్ కమిటీవారు, ఆ అవకతవకలను, లోపాలను ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే, వాటిని పోగొట్టటానికి ప్రయత్నిస్తాము. ఆవిధంగా ప్రభుత్వదృష్టికి తీసుకురావలసిందిగా ఇరిగేషన్ కన్సల్టేటివ్ కమిటీవారికి చెప్పాము. ఎక్కడైనా, ఏదైనా లోపం జరిగితే, ఆ లోపాలను అక్కడ ఉండే కన్సల్టేటివ్ కమిటీవారు ప్రభుత్వానికి వ్రాయాలి. అప్పుడు ప్రభుత్వంవారు ఆ లోపాలను తొలగించటానికి చర్యలు తీసుకొంటారు. ఆ ఉద్దేశంతోనే ఇరిగేషన్ కన్సల్టేటివ్ కమిటీస్ ఏర్పడినవి. అందువల్ల ఇకముందు ఇటువంటి లోపాలు జరుగవని భావిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటరామరాజు :—గోదావరిలో కావలసినంత నీరు ఉన్నప్పటికీ, గోదావరి సెంట్రల్ డెల్టాలో లక్ష ఎకరాల భూమికి నీరు అందించకపోవటంవల్ల, ఆ లక్ష ఎకరాల భూమి ఎండిపోయిందన్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే, దానిపైన ఏమి చర్య తీసుకొన్నారో చెబుతారా?

శ్రీ జె. వి. నరసింగరావు :-చెప్పటం కష్టం. ప్రభుత్వపాలసీ వ్యవహారాలు చెప్పవచ్చునుగాని, 'ఎక్కడో ఫలానాచోట! ఏమిటో అవుతున్నది. దానినిగురించి చెబుతారా, అని అడిగితే దానికి ఇప్పుడు సమాధానం చెప్పటం కష్టం. ఆ విషయాలన్నీ ప్రత్యేకంగా నా దృష్టికి తీసుకురండి. నేను తప్పక పరిష్కారం చేస్తాను. అన్యాయం, అక్రమం జరగటం మంచిదని మనం అనుకోముకదా. బడ్జెటు తయారుచేయుటకు పూర్వము ఏ స్కీములకు ప్రాముఖ్యత ఇవ్వాలి, అన్న విషయాలలో ఎక్స్‌పర్ట్స్‌తో పాటు ప్రజలయొక్క, శాసనసభ్యులయొక్క ఒపీనియన్ కూడ తీసుకొంటే బాగుంటుందని అన్నారు. ఆ విషయం నా ఆలోచనలో ఉన్నది. కేంద్రంలోకూడ బడ్జెటు తయారుచేయుటకు పూర్వం, ప్రతి రాష్ట్రంలోని యం. పి. లకు ముందు వ్రాస్తారట. "మీరు ఏ ఏ విషయాలు చర్చించదలచు

కొన్నారు, ఈ సంవత్సరం ఏ స్కీములు తీసుకొంటే బాగుంటుంది," అన్న విషయాలను వారు అడుగుతారు. తర్వాత వాటికి సంబంధించిన మెటీరియల్ రాష్ట్రాలనుండి తెప్పించుకొని, చీఫ్ ఇంజనీర్సు, మంత్రి, యం. ఎ. లు కలిసి ఏ స్కీములు తీసుకోవాలి అన్న విషయంగురించి డిస్కస్ చేస్తారట. ఆ విధంగా అందరు కలిసి డిస్కస్‌చేసి, చివరకు ఒక నిర్ణయం తీసుకొంటారట. అదేవిధంగా మేముకూడ చేయాలని అనుకొంటున్నాము. బడ్జెటు తయారుచేయుటకు పూర్వమే చీఫ్ ఇంజనీర్, నేను ప్రతి జిల్లాకువెళ్లి, అక్కడ ఉన్న అసెంబ్లీ సభ్యులతో చర్చించి, అక్కడున్న విషయాలను తెలుసుకోవటానికి ప్రయత్నిస్తాము. "మనకు ఉన్నటువంటి రిసోర్ సెస్: ఇవి ఇప్పుడు మనం వేటికిప్రాముఖ్యత ఇవ్వాలి అన్న విషయాలు వారందరితో డిస్కస్‌చేయాలి అక్కడ చేసినటువంటి ప్రపోజల్స్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుంది. ఇరిగేషన్ కన్సల్ టేటివ్ కమిటీస్ చెప్పినవి కాబట్టి, తప్పక వారు చెప్పిన స్కీములు తీసుకోవాలని కాదు. అందులో చాలా టెక్నికల్ విషయాలు ఉంటాయి. వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని కొన్ని స్కీములకు ప్రాముఖ్యత ఇవ్వవలసి ఉంటుంది. లేదా తక్కువ డబ్బుతో ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది అని అనుకొనే స్కీములకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. ప్రభుత్వం స్కీములు తీసుకొని అమలు జరిపే ముందర, బడ్జెటు తయారుచేసే ముందర ప్రజాభిప్రాయం, అసెంబ్లీ సభ్యుల అభిప్రాయం తీసుకోవటం మంచిదని నేను భావిస్తున్నాను. దానిని నేను అమలులో పెట్టటానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ గోపిడి గంగారెడ్డి : అధ్యక్షా! జెవులీ ప్రాజెక్టుకు కొంత డబ్బు గత సంవత్సరం బడ్జెటులో చూపించారు. కాని అక్కడ ఏమీ పని జరగలేదు. దానిని గురించి మంత్రిగారు చెప్పలేదు. ఆ విషయంలో నా దొక తీర్మానంకూడ ఉన్నది. దానికి తగిన సమాధానం మంత్రిగారు చెబితే, నా కోత తీర్మానాన్ని ఉపసంహరించుకోవటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ జె. వి. నరసింగరావు : ఆ జేవులి ప్రాజెక్టు తీసుకొనే ప్రయత్నము జరుగుతున్నది. జగన్మోహనరెడ్డిగారు, పని సరిగా జరగటంలేదని అన్నారు. వారు ఏ ఏ పొరపాట్లు జరుగుతున్నాయో చెప్పలేదు. వారు ఇచ్చంపల్లి ప్రాజెక్టు కావాలన్నారు. అది పవర్ ప్రాజెక్టు అని వారికి తెలియదు అనుకొంటాను. అది ఇరిగేషన్ ప్రాజెక్టు కాదు. అది పవర్ ప్రాజెక్టు. పోచంపాడు ప్రాజెక్టు, ఇరిగేషన్ ప్రాజెక్టు. అప్పర్ కృష్ణా భీమా ప్రాజెక్టు కావాలన్నారు. అప్పర్ కృష్ణా భీమా ప్రాజెక్టు పని ఇంకా కాగితాలమీదే ఉన్నది. అది రేపే తీసుకొంటున్నామని కాదు. ఇంకా దానికి ప్లాన్స్, ఇన్‌వెస్ట్‌గేషన్సు చేయబడుతున్నవి. మైసూరు ప్రభుత్వంవారే అప్పర్ కృష్ణా భీమా ప్రాజెక్టును ఇన్‌వెస్ట్‌గేట్ చేసుకొంటామని

అన్నారు. మేము దానిని పరిశీలించిచూస్తే, ఎక్కువ నీరు ఉండే అవకాశంలేదనే విషయం తెలిసినది "అది లాభదాయకం కానీ, కాకపోనీ, మీరు, మేము కలిసి పనిచేద్దాము. లాభదాయకంగా ఉంటే, మాకుకూడ కొంత లాభం ఉంటుంది" అని వారికి వ్రాశాము. ఆ ప్రాజెక్టు కట్టడానికి ప్రయత్నిస్తాము. దానివల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష ఎకరాలకు నీరు సరఫరా చేసే అవకాశం ఉంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో సరిగా ప్రాజెక్టులు లేవు అన్నారు. వారు చెప్పింది పొరపాటు అనుకొంటాను. రాజోలిబండ ప్రాజెక్టువల్ల మహబూబ్‌నగర్ జిల్లాకు లాభం ఉన్నది. ఏ జిల్లాలో అయినా, కొన్ని తాలూకాలకు మాత్రమే లాభం కలుగుతుంది. అంతేగాని, అన్ని జిల్లాలలో ప్రతి గ్రామానికి లాభం రావాలంటే కష్టము. తుంగభద్రి లెఫ్టుసైడ్ కెనాల్‌వల్ల మహబూబ్‌నగర్ జిల్లాకు లాభం కలుగుతుంది. సరళాసాగర్ ప్రాజెక్టువల్లకూడ మహబూబ్‌నగర్ జిల్లాకే లాభం అవుతుంది

వెంకటరామరాజుగారు గోదావరి పట్టర్సు విషయం చెప్పినారు. వారు మంచి సూచన ఇచ్చారు. డ్రమ్ పట్టర్సు కొత్తపద్ధతిలో ఎక్స్‌పెరిమెంట్ చేయుటకు బదులు, ఇప్పుడున్న పట్టర్సు పెంచితే బాగుంటుందని చెప్పారు. ఆ విషయం కూడ పరిశీలనచేస్తున్నాము. దీనికి మనం ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ తీసుకోవలసిఉంది అవి ఎన్నో సంవత్సరాలవరకు ఉండేవి గనుక, మనం జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలసి ఉన్నది. తర్వాత "ఇది బాగాలేదు; ఫెయిల్ అయింది" అని అంటే బాగుండదనే ఉద్దేశ్యంతో, దానిని గురించి జాగ్రత్తగా పరిశీలించాలని అనుకొన్నాము. రిసర్చి లేబొరేటరీస్ డైరక్టరును ప్రత్యేకంగా పిలిపించుకొని "యీ డ్రమ్ పట్టర్సు ఎక్కడెక్కడ ఉన్నవి, అవి సక్రమంగా ఉన్నాయా, వాటిలో ఏవైనా లోపాలు ఉన్నాయా" మొదలైన విషయాలు విచారించమన్నాము. ఈ నెలలోనే తిరిగి ఇంజినీర్సు అందరిని కలుసుకొని, చర్చించి, ఒక నిర్ణయం తీసుకొంటాము. ఇక్కడ కళా వెంకటరావుగారు, పట్టాభి రామారావుగారు—ఇద్దరు మంత్రులు ఉండగా అక్కడ పట్టర్సు పెంచటం కష్టం అవుతుందని అనుకోవద్దు ఇప్పుడు ఎక్స్‌పిరమెంట్సు జరుగుతున్నవి. "ఇప్పుడు ఉన్నట్టు ఉండవలెనా? కరేగార్డు పట్టర్సు ఉండవలెనా? లేక డ్రిమ్ పట్టర్సు ఉండవలెనా, ఏ రకం పట్టర్సు ఉంటే బాగుంటుంది" అనే పరిశోధన ఇంకా పూర్తికాలేదు. వారు ఎడిషినల్ ఏరియా విషయం చెప్పారు. మనం యీ కన్‌సల్‌టేటివ్ కమిటీస్ ద్వారా ఎడిషినల్ ఏరియాస్ విషయం పూర్తిచేసుకోవచ్చును. వారు రిమోడలింగ్ స్కీము విషయంలో ఉన్న రివిజన్ ఆఫ్ రూల్సు గురించి చెప్పారు. వారు చెప్పినవి నేను దృష్టిలో ఉంచుకొన్నాను. ఏవైనా లోపాలు ఉంటే సవరించటానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీకాకుళం విషయం మర్చిపోయారని, పి.యస్.అప్పారావుగారు చెప్పారు. "అసలు మా శ్రీకాకుళంజిల్లానే లేదు" అన్నారు. వంశధార ప్రాజెక్టు శ్రీకాకుళం జిల్లాలో ఉంది. నేను చదివిన మీడియమ్ ప్రాజెక్టులన్నీ శ్రీకాకుళం జిల్లాలో ఉన్నవి. చిన్న చెరువులకు శ్రీకాకుళం జిల్లాలో 1956-57 లో 3 లక్షల, 44 వేల 897 రూ. లు ఖర్చు పెట్టాము. 57-58 లో 6 లక్షల 9 వేల 575 రూ. లు ఖర్చుపెట్టాము. అంతే శ్రీకాకుళంజిల్లా దాదాపు డబుల్ ఖర్చు పెట్టాము.

పి డబ్ల్యు. డి. డిపార్టుమెంట్‌లో లంచగొండితనం ఉందని కొంత మంది అన్నారు. దేశం అంతటా లంచగొండితనం ఉంది. ఒక వాతావరణంలో ప్రజలు పెరిగారు. వారు "ఎక్విజిటివ్ సొసైటీ, ఆక్రమణ సమాజం, 'ప్రతివాడు నాలాభం నేను చూసుకోవాలి' అన్న సమాజం''లో పెరిగారు. ఇప్పుడు మనం సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీని తీసుకువస్తున్నాము. ప్రజల భావాలలో మార్పు రావాలి. ''నేను నా కొరకు కాదు. ప్రజలకొరకు ఉన్నాను''అన్న భావం ప్రతి వారిలో కలగాలి. ఆ మార్పు రావాలి. అది క్రమేణా వస్తుందిగాని తక్షణమే రావాలంటే సాధ్యంకాదు. ఆ మార్పు వచ్చిననాడే మనం లంచగొండితనం పోగొట్టగలుగుతాము. అక్రమంగా ప్రవర్తించేవాడిని, లంచగొండిని మనం ఎప్పటికీ క్షమించవద్దు. ఛీఫ్ మినిస్టర్ గారు "పెద్దవాళ్ళమీద గట్టిగా చర్య తీసుకొంటే చిన్నవాళ్ళకు బాగా తెలిసివస్తుంది"అని అన్నారు. నా శాఖకు సంబంధించి వెయ్యి రూపాయలు జీతంపొందే ఇద్దరు పెద్ద ఉద్యోగులు సస్పెన్‌షన్‌లో ఉన్నారు. ఒకరు సస్పెన్‌షన్‌లో ఉన్నారు. మరిఒకరు లీవ్ మీద పోయారు.

సభ్యులు స్పష్టంగా, ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే, తప్పకుండా అక్రమాలు జరగకుండా చర్యతీసుకొంటాము. ఎవరు లంచం తీసుకొంటున్నారో, స్పష్టంగా వ్రాత పూర్వకంగా సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, వారిని గురించి తప్పక ప్రభుత్వం చర్య తీసుకొంటుంది. అంతేగాని "ఎవరో ఏదో చేశారు, ఎక్కడో ఎవరో, ఇచ్చారు, కృష్ణాబేరేజికి 20 లక్షలు ఇచ్చారు"అని ఏవో విషయాలు తెలుగుదేశం పేపర్లో అచ్చువేశారు. ఎవరో అమ్మగారు దానికి ఎడిటరట. ఎవరో ఉడుకు రక్తంగలవారితో వ్రాయించుకొంటారట. ఏదో రాసేస్తూఉంటారు. దానికి మనం బాధపడవలసిన అవసరంలేదు. కాని మనం ఒక పబ్లిక్ ఒపీనియన్ క్రియేట్ చేయాలి. "ఈ విధంగా, అన్యాయంగా, అక్రమంగ్గా వ్రాసే పేపర్లను మనం కొనకూడదు, మనం చదవకూడదు. ఆ విధంగా వ్రాసేవారు దేశద్రోహులు" అని ప్రజలు అనుకొనేటట్లుగా పబ్లిక్ ఒపీనియన్ క్రియేట్‌చేస్తే బాగుంటుంది. ఏ పార్టీకి చెందిన వారైనప్పటికి ఆవిధంగా నిర్ణయించుకొని పబ్లిక్ ఒపీనియన్ క్రియేట్‌చేస్తే బాగుంటుంది. ఈనాడు కొన్ని పత్రికలు చూస్తూంటే ఏది అన్యాయమో, ఏది న్యాయమో, ఏది అక్రమమో, ఏది సరైనదో తెలియటంలేదు.

ఇదివరకు నేను పత్రికలు చదివి, అందులో వ్రాసినవన్నీ నిజమని భావించేవాడిని. ఇప్పుడు 3, 4 పత్రికలు చూసిన తర్వాత, వాటిల్లో వ్రాసేవి ఎంత వరకు నిజమోనని ప్రశ్నించవలసి వస్తున్నది. ఎవరో లంచం తీసుకొన్నారని చెప్పటంకాదు. బాధ్యతగల ఎం. ఎల్. ఏ ఎవరైనాసరే, వ్రాతపూర్వకంగా "వీరు లంచం తీసుకొన్నారని" నా దృష్టికి తీసుకురాండి. తప్పకుండా దానిని గురించి పరిశీలిస్తాను. ఎవరో చెప్పారు. ఎక్కడో జరిగింది అని అంటేకాదు. ఆ విధంగా చెప్పిన దానిని బట్టి, చర్యతీసుకొంటే బాగుండదు. చీఫ్ ఇంజనీర్ మొదలుకొని సూపర్వైజర్, లైన్మెన్ వరకు - ఎక్కడ ఏదైనా లంచగొండితనం ఉంటే చెప్పండి. కాని, ఊరికే వినికిడితో మాత్రం చెప్పకండి.

శ్రీమతి జయలక్ష్మీదేవమ్మగారు మహబూబ్నగరంజిల్లాలోని చెరువులకు మరమ్మతు వగైరా విషయాలు చెప్పారు. వాటిని గురించి తగు శ్రద్ధవహిస్తాను. శ్రీమతి సీతాకుమారిగారు నిజాంసాగరు విషయములో ఆయకట్టు సేద్యానికి మొదట్లో వేసిన అంచనాప్రకారము కాక ఆయకట్టు ఎందువల్ల తగ్గిందని, దానికి బాధ్యులు ఎవరు అనే విషయాలను గురించి అడిగారు. దానికి బాధ్యత ఎవరంటే, మొదట్లో అప్పుడు ఇంజనీర్లు లెక్కల ప్రకారము అంచనావేసి ఉండవచ్చు. తరువాత yield అనుకున్నంత లేకపోవడమువల్ల ఆయకట్టు తగ్గి ఉండవచ్చు. తరువాత 1950 వ సంవత్సరములో ఇంత ఉంటుందని తేల్చుకొని, అంతంటె నీటి సప్లయి ఎక్కువగ యిచ్చే అవకాశము లేదని అనుకునిఉండవచ్చు. దానికి బాధ్యత ప్రభుత్వముమీదమాత్రము ఏమి ఉంటుంది? ఈ మధ్య ఒక విషయము ప్రజలు జరిపారు. గవర్నరుగారు ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు వారు ఏదైనా విషయము చెప్పాలని ఉద్దేశించేవారు ఉంటారుగదా! వారు ఏదేదో చెప్పటానికి తయారు అయి ఉండవచ్చు. మొదట్లోనే ఆ తప్పును కనిపెట్టి సవరించుకోవడము జరిగింది. ఏమైనప్పటికిని ఆరంభములోకంటే, ఇప్పుడు దానిని తగ్గించకుండా ఎక్కించామే గాని, తగ్గించలేదు. ఇంకను ఆయకట్టు బాగుచేయటానికి, అదనముగ సేద్యము నకు ఎక్కువగ ఆయకట్టు పెరగటానికి ఒక plan ఉన్నది. దానికి 54 లక్షల రూపాయలు అవసరము ఉంటుంది. ఆ విషయము ప్రభుత్వము పరిశీలనలోఉన్నది. ఆ ఆయకట్టు విషయములో మంచియే చేస్తున్నాము కాని, అదివరకు ఉన్నదానిని తగ్గించడముగాని, చెడగొట్టడముకాని ఏమీ లేదు. ఎవరుకూడ ఆలాంటి దురభిప్రాయము పెట్టుకోవద్దని అంటున్నాను.

ఇకపోతే కె. వి. యస్. పద్మనాభరాజుగారు కె. సి. కెనాల్ విషయము చెప్పారు. చెరువులనుగురించి, ప్రాజెక్టులనుగురించి చాలామటుకు చెప్పారు. అది ఒక్క కాల్వలు కొరకే కాదు, తాగుకొరకుగూడ నీటి సరఫరా అవసరమేనని ప్రభుత్వానికిగూడ వ్రాశారు. వారు వ్రాసింది నిజమేకాని అది పరిశీలనలో

ఉన్నది. వారు ఇంకా కొన్ని విషయాలుకూడ చెప్పారు. The needs of the Municipality, Railways, and Caltex Refineries (but not exclusively for Oil Refineries) గురించి చెప్పారు. ఇవి కూడ పరిశీలనచేస్తాము. వారి జిల్లాలో ఏ ప్రాజెక్టుకూడ లేదని అన్నారు. నేను ఈ విషయాన్నిగురించి వారితో మాట్లాడుతాను. ఆ జిల్లాలో ఏదైనా చిన్న ప్రాజెక్టు తీసుకోటానికి వీలు అయితే తీసుకుంటాము.

అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు ఏలేరు ప్రాజెక్టునుగురించి మాట్లాడారు. దానిని ప్రస్తుతము తీసుకోవడము లేదుకాని, తరువాత వారితో ఆలోచిస్తాను.

ఎస్. రాజేశ్వరరావుగారు వారి నియోజకవర్గములో ఉన్న రామప్ప చెరువు బాగుచేయాలని చెప్పారు. అది చాలా చిన్న విషయము కనుక, దానికి జవాబు చెప్పాలంటే కష్టము. వారు చెప్పిన సంగతి ఎందువల్ల జరుగుతున్నదో చూడటానికి ప్రయత్నముచేస్తున్నారు. తెలంగాణాలో Minor Irrigation క్రింద ఎక్కువగ ఖర్చు చేయడము లేదని అన్నారు. ఈ విషయములో కొన్ని facts and figures మాత్రము నేను చెప్పి, నా సమాధానమును ముగిస్తాను. తెలంగాణాకు సంబంధించినంతవరకు 1957-58 వ సంవత్సరములో 3 లక్షల 93 వేలు, 1958–59 వ సంవత్సరములో 50 లక్షల 61 వేలు యీ చిన్న చిన్న చెరువుల కొరకు కేటాయించాము.

ఇక బేతి కేశవరెడ్డిగారు అడిగిన విషయాలనుగురించి నేను ఇదివరకే సమాధానము చెప్పాను. ఇంకా ఏవైనా ముఖ్యమైన విషయాలు ఉంటే, వాటిని ప్రభుత్వము దృష్టికి తెస్తే, అవి అన్నీ పరిశీలిస్తాము.

శ్రీ బి. కేశవరెడ్డి : అధ్యక్షా! పైబందీ విషయములో ఏదైనా Non-official Committee ని వేస్తారా? అని పంచాయతీ బోర్డులకు, Societies కు ఏదైనా ఇస్తారా అని అడిగాను. దానికి మంత్రిగారు సమాధానము చెప్పలేదు.

శ్రీ జె. వి. నరసింగరావు : ఇంతకు ముందుగానే దానికి సమాధానము చెప్పాను. గౌరవ సభ్యులు బహుశ దానిని వినలేదనుకుంటాను. పంచాయతీ బోర్డులకు ఇస్తున్నాము, భారత సేవక్‌సమాజ్‌కు ఇస్తున్నాము, Labour Co-operative Societies ఇస్తున్నాము. ఇదిగాక ఇంకను ఎవరైనా పెద్ద మనిషి ఫలానా పని చేస్తున్నావని అంటే వారికి గూడ ఇస్తున్నాము. ఇంత కంటే ఏమిచేయమంటారో చెప్పండి.

శ్రీ బి. కేశవరెడ్డి : పైబంది విషయములో, రెండవ పంటకు నీరు ఇచ్చే విషయము అడిగాను. ఆ సంగతి ఏమి చేశారు?

. శ్రీ జె. వి. నరసింగరావు : ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించినది. ఈ విషయమును గురించి మీరు అడిగారని నేను వారితో చెబుతాను.

ఎ. సత్యనారాయణమూర్తిగారు maintenance విషయములో చాలా అన్యాయాలు జరుగుతున్నవని అన్నారు. ఆ విషయమును గురించి ఇంకా కొంచెము విపులముగ చెబితే నాకు తెలుస్తుంది. పరిశీలించటానికి అవకాశము ఉంటుంది.

తరువాత పి. శ్రీరాములుగారు Channels repairs ను గురించి చెప్పారు. ఏదైనా అవసరమైన పనులు ఉంటే. వాటి maintenance, repairs కోసము తగిన amount కేటాయించడమైంది అలాంటివి ఏవైనా అవసరమైన పనులు ఉంటే, అక్కడ ఇంజనీర్లు చూచి చేస్తారు. అవి అన్నీ అక్కడ స్థానిక ఇంజనీర్లకు తెలియ జేస్తే, ఆపనులన్నీ పూర్తి చేస్తారు. లేకపోతే ప్రభుత్వము దృష్టికి తెస్తే దానికి తగిన చర్యతీసుకుంటుంది. కాని దురదృష్టవశాత్తు ఇది చాలా చిన్న విషయము. అయినను ఈలాంటి చిన్న విషయమును గురించి ఇంతమంది శాసన సభ్యుల ఎదుట చెప్పడము అవసరము లేదనుకుంటాను. ఇదిగాక ఇంకా ఏదైనా serious matter అయితే తప్ప, యిలాంటి చిన్నచిన్న వ్యవహారములు ఇక్కడ చెప్పడము అవసరము లేదనుకుంటాను.

ఇక వి. కోదండరామరెడ్డిగారు కావలి కనుపూరు కాలవసంగతి చెప్పారు. ఆ ప్రదేశమునకు నేను వెళ్లాను. Hathey గారు కూడ వెళ్లివచ్చారు. దానిని చూచిన తరువాత చాలా సంతోషించాము. కాని ఆ పని కావాలంటే ప్రభుత్వానికి డబ్బులేదని అన్నాము. డబ్బు లేక పోతే, మేము ఇస్తాము ఆ పనులు చేయించండి అని వాళ్ళు అన్నారు. సరే, ఇంత సొమ్ము అవుతుంది, ఇవ్వండి అని అడిగితే, దానికి ఒకశాసనము చేయండి, అప్పుడు అడగండి, ఇస్తామని అన్నారు. ఇలాంటి దానికి శాసనము అడిగారు అంటే Small Savings Scheme విషయములో శాసనము ద్వారానే ఒక్కొక్క ఎకరానికి ఇంత అని డబ్బు అడిగాము. దానికి శాసనముచేస్తే వద్దు అని అన్నారు. ఇది ఎంత బాగాఉన్నదో ఆలోచించండి అని ఈ సంగతి నేను వారితోనే చెప్పాను. ఈ విషయము ముఖ్యమంత్రిగారికి ఇతర మంత్రులకు చెబుతాను. దీన్నిగురించి ఆలోచిస్తాను. శాసనము అవసరమే నని వారందరు సలహాయిస్తే దానికి ఒక బిల్లును తెచ్చి, ఒక్కొక్క ఎకరానికి ఇంత అని, అంటే ఎకరానికి నూరు, నూటయాభై ఆ ప్రకారము ఎంత ఇవ్వ గలుగుతారో, అది తీసుకుని ఆ పని పూర్తి చేయించటానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరము ఉండదు. మనకు విదేశ సూరకముతో అవసరము ఉండదు గనుక యీ పని చేయించటానికి ప్రభుత్వము వెనుతీయదు. అంతేకాని శాసనముద్వారా ప్రజలవద్ద యీలాంటి పనికి డబ్బు తీసుకోవడానికి Betterment levy వగైరాలు

[17th March, 1958

అన్నీ ఉండగా, క్రొత్త శాసనము తీసుకునివస్తే, అది Realization of Voluntary Contribution Act క్రిందకు వస్తుందో ఏమో దానిని గురించి ఆలోచించవలసి ఉంటుంది. ఇది చాలా అవసరమే, మంచి స్కీమేనని ఒప్పుకుంటాను. ఇది చేయిస్తే అక్కడ రైతులకుగూడ మంచి అవకాశములు ఉంటాయి. మన ఆర్థికమంత్రిగారు కూడ కేంద్రప్రభుత్వములో ఆర్థికశాఖ చూస్తూ ఉంటారు మనకు తగిన సహాయముకూడ లభిస్తుందని ఆశించవచ్చు. ఇంత మొత్తము అని వారు డబ్బు ఇస్తే, ఆ స్కీము తొందరలో take up చేసి పూర్తిచేయటానికి ప్రయత్నిస్తాము. ఇక ఎక్కువ విషయాలు చెప్పదలచలేదు.

తరువాత మిత్రులు యింకా ఏవేవో విషయాలను గురించి చెప్పారు. అవి అన్నీ ప్రభుత్వము పరిశీలించి తగిన చర్య తీసుకుంటుంది.

తరువాత చొక్కారావుగారు పోచమ్మ కుంటవిషయము చెప్పారు. వారు అడిగిన point ఏమిటో బాగా తెలియలేదు. అక్కడ పోచమ్మకుంట ఒకటి ఉండేది. ఇది వరకు హైదరాబాదు ప్రభుత్వము ఉన్నప్పుడు అప్పటి ఇంజనీర్లుకూడ చూచారు. వారియొక్క సలహామీదనే అది అనవసరము, అక్కడ నీటిపారుదలకు ఇతరత్రా సౌకర్యము ఉన్నది గనుక ఇది unhygenic, పనికిరాదు తీసివేయ వచ్చునని అనుకున్నారు. Hardikar గారుకూడ వెళ్ళి చూచినమీదట అది పనికి రాదు, దానిని breach చేయడము మంచిది అని చెప్పిన తరువాత ఆనాటి ప్రభుత్వము breach చేయటానికి ఉత్తరువులు యివ్వడమైంది. తరువాత, దానిని breach చేయడమైంది. అప్పుడు ఎవరో దానిని మరల కట్టివేసినట్లు తెలిసింది. అప్పుడు దేశములో అరాచక పరిస్థితులుండడము వల్ల, ఎవరో రాజకీయ పార్టీవారి సహాయముతో అది చేయించారని అపోహపడ్డారు కాని, అసలు విషయము మాత్రము unhygenic గా ఉన్నది గనుక breach చేయటానికి ఉత్తరువులు యిచ్చారు. తరువాత ప్రభుత్వము లెవెల్‌లో ఆ విషయను పరిశీలనకు వచ్చిన తరువాత, శ్రీ మెహదీనవాజ్ జంగుగారు చీఫ్ ఇంజనీరును కూడ తీసుకుని వెళ్లి చూచారు. దానిమీద అది అనవసరమేనని వారుకూడ అభిప్రాయపడి, అది తీసివేయవచ్చునని అన్నారు. ఇంతమంది చూచి, అది అనవసరము, తీసివేయవచ్చు అని చెప్పినమీదటనే అది పనికిరాదని నిర్ణయించడము జరిగింది. తరువాత ఎప్పుడో అక్టోబరు నెలలో ఎవరో పిటీషను పెట్టి హోమ్ మంత్రిగారివద్ద దానిని breach చేయకుండా stay order పొందారు. అటుతరువాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన మీదట ముఖ్యమంత్రిగారు ఆ stay order ను vacate చేశారు. అంతకుతప్ప ఆ విషయములో చేసింది ఏమీలేదు. ఈ కుంట అనవసరమేనని Expert Engineers యొక్క అభిప్రాయము ఉన్నది. నలుగురు మంత్రుల అభిప్రాయముకూడ అదే విధముగ ఉన్నది. ఇప్పుడు గౌరవసభ్యులందరు వారివారి కోత తీర్మానాలను

ఉపసంహరించుకుని యీ డిమాండును ఏకగ్రీవముగ ఆమోదించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

DEMAND No. IX— *IRRIGATION Rs. 2,00,02,300/–*

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for Irrigation by Rs. 100/-

వంశధార ప్రాజెక్టు పరిశీలనకు పూనుకోనందులకు

The motion was negatived.

Sri M. Satyanarayana Raju pressed for division

The House divided — Ayes : 30, Noes : 85.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,800 for Irrigation by Rs. 100/-

శీలేరువద్ద పని ప్రారంభించనందులకు నిరసనగా

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for Irrigation by Rs. 100/-

నాగార్జునసాగరుకు 11 కోట్లు మొత్తం నిర్దేశించనందుకు నిరసనగా

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/– for Irrigation by Rs. 100/-

పోచంపాడు ప్రాజెక్టు పరిశీలన చేయవలసినదిగా కోరుటకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/– for Irrigation by 100/-

For not maintaining properly the Yeleru river-waters distribution system.

The motion was negatived.

[17th March, 1958

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

For not pushing through the Yeleru project in the 2nd Five Year Plan which gives early returns of 6,00,000 tons of additional yield of paddy.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

For not providing a drainage channel to avoid heavy flooding every year in Gollaprolu firka.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

For not closing the breaches of tanks in Gollaprolu firka.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs, 100/-

గోదావరి నదిపైగల ధవళేశ్వరం ఆనకట్ట తలుపులు అ. 3 నుండి అ. 6 లకు పెంపుచేయు విషయం కాలయాపనచేస్తూ వున్నందున చర్చించుటకు.

The motion was negatived.

Mr. Speaker The question is:

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

గోదావరి డెల్టాలో అమలునందున్న లోకలయిజేషను స్కీమును పునర్నిర్ణయం చేయాల్సిన గడువు పూర్తికాబడి 8 సం॥లు అయినప్పటికీ, డెల్టా అంతటి నుండి దానిపై బోర్డులు తీర్మానాలు పంపుతూన్నప్పటికీ అలసత్వం చూపుచున్న విషయం చర్చించుటకు

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

జిల్లాలోని ఇరిగేషను అడ్వయిజరిబోర్డులను రద్దుచేయుటద్వారా రయితులు

స్వయంగా సంవత్సరమునకు రెండు పర్యాయాలు తమ ఇబ్బందులను తెలియ పరచుకుంటూన్న కనీస అవకాశాన్ని పోగొట్టినందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for Irrigation by Rs. 100/-

గోదావరి డెల్టాలో రెండవ పంట అదనపు ప్రాంతాన్ని నిర్ణయించుటలో ప్రాలిపదికలు లేకుండా పాక్షిక వైఖరిని ప్రవేశపెట్టుట ద్వారాను ప్రభుత్వ అనుమతి లేని సాగుబడికి దోహదమిచ్చే పద్ధతులను చర్చించుటకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for Irrigation by Rs. 100/-

గోదావరి డెల్టాలో అమలులో ఉన్న రిమోడలింగు స్కీమును త్వరితగతిన పూర్తిచేయక బ్లీచిఇరిగేషను ప్రోత్సహించుతూన్న విషయమును గూర్చి చర్చించుటకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for Irrigation by Rs. 100/-

ఇంజనీరింగు డిపార్టుమెంటులోని ఉద్యోగుల ప్రమోషనులు క్రమపద్ధతిన అమలుజరుపక ప్రభుత్వముపై అసంతృప్తిని, నిరుత్సాహమును ప్రోత్సహించుతూన్న విషయమును చర్చించుటకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for Irrigation by Rs. 100/-

ముధోలు తాలూకాలో చాల కాలము నుండి తెగిపోయిన చెరువుల మరమ్మతు చేయనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for Irrigation by Rs. 100/-

రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చిన జేవిల ప్రాజెక్టు యింతవరకు ఆరంభము చేయనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

కంట్రాక్టు పద్ధతిని ఆపుదల చేయనందున లంచగొండితనము మించి పని సక్రమముగా ఉండనందున

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For the failure of the Government to get Irrigation works repaired.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

పల్లెటూరి చెరువులకు సరయిన మెయిన్‌టెనెన్సులు చేయలేనందుకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

పల్లెటూరి ప్రజలపై అన్యాయముగ నీళ్ళసరఫరా సరిగా చేయకనే ఆబి, తాబి శిస్తు భారం వేసేట్లు చేసినందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

కంట్రాక్టు సిస్టము మార్చనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

పెద్ద ప్రాజెక్టులు నిర్మించుతామని చెప్పుతూ ప్రస్తుతపు వసతులను పాడు చేయుచు ప్రజలను పీడించుచుండునందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

17th March, 1958]

For not providing for the repairs to the Nandivada project, and to the Chayanna Channel in Palakonda taluk.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జున సాగరు ప్రాజెక్టులో భాగముగా నున్న పెన్నా డైవెర్షను బ్యారేజిని నిర్మించి ఆత్మకూరు, రాపూరు, వెంకటగిరి మొదలగు ఊమ ప్రాంతాలకు నీరు సరఫరా చేయనందులకు

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జున సాగరు ప్రాజెక్టులో భాగముగా ఉండి, తక్కువ ఖర్చుతో ఎక్కువ భాగము తక్షణం ఆహార పంటలు అదనంగా పండించే అవకాశముగల కావలి, కనుపూరు కాలవల నిర్మాణానికి ప్రభుత్వం తగు శ్రద్ధతీసుకోనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దగపత్తి చానలు నుండి కొద్ది ఖర్చుతో 1. రామారం, 2. అనంతపురము, 3. కారుగుంట, 4. భట్రకాగుల్లు, 5. నార్తు అమలూరు గ్రామాలకు నీరు సరఫరా చేసే స్కీమును శాంక్షను చేయనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

The motion was negatived.

Mr. Speaker : The question is :

1. రామారం, 2. అనంతారం, 3. కేరుగుంట, 4. భట్రకాగుల్ల, 5. నార్తు అమలూరు గ్రామస్తులు దగవర్తి ఛానలు నుండి గ్రామాలకు నీరు సరఫరా చేసి కాలువకు అయే ఖర్చు పూర్తిగా భరిస్తామన్నా ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకు

The motion was negatived.

[17th March, 1958

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

For the failure of the Government in finalising the Pochampadu project on the Godavari which is vital for the development of Telangana region.

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce thc allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs 100/-

To discuss about the amount spent on irrigation works.

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

సేద్యం నిమిత్తమై మెదకు జిల్లాలో దేవసూరు ప్రాజెక్టు నిర్మాణము ప్రారంభించనందులకు

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government in carrying out repairs for the canals of old lake of Parkhal Lashmivaram in Warangal District.

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government to take up for execution the Chalivagu project in Parkal taluk, Warangal District, which has been included in the II Five Year Plan.

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of Government for not creating Advisory Irrigation Commitee in Telangana area-

Tne motion was negatived.

17th March, 1958]

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టునకు భూములను సర్వేచేసి కేటాయించకుండాను, భూఖామందులో వ్యవసాయము సాగించుటకు అవకాశం లేకుండానూ చేస్తున్నందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టువల్ల నష్టపడ్డ రైతులకు సాగు లాయికు ప్రభుత్వ భూములను పరిహారంగా మార్పిడి ఇప్పించ బూనుకొనకపోవడమును గురించి

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జునసాగరు ప్రాజెక్టు మునకగ్రామాలకు ప్రత్యేక కాలనీలు కట్టించుట ద్వారా పునరావాసం ఏర్పాటు ఇంతరకు ఆలోచించకపోవడమును గురించి

The motion was negatived.

Sri K. L. Narasimha Rao : I demand a division, Sir,

Ayes : 30, Noes : 85.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నాగార్జునసాగరు ప్రాజెక్టు కాలువలు, రోడ్ల క్రింద ప్రభుత్వం స్వాధీనం చేసుకోదలచిన భూములకు నష్టపరిహారంగాని, సమాన సాగుభూమినిగాని చూపుటకు చర్యలు తీసుకొనకపోవడం గురించి

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of Government in extending the Sreerampati Canal of the Laknavaram lake, promised by the Govern.

[17th March, 1958

ment for irrigating the fields given to the Banjaries etc. were lodged in colonies there.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టు నిర్మాణములో తాత్సారం జరుగుచున్నందులకు ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ తీసుకోనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

వేములూరు ప్రాజెక్టు కాలువల ఆయకట్టును తగ్గించేవిగా ఉద్దేశించినందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

పాలేరు (నకిరేకల్లు) మీడియం సైజు ప్రాజెక్టు నిర్మాణం జరుపుటకై డాము సైటు నిర్ణయించుటలో విలంబనకు గల కారణాలు చర్చించుటకుగాను

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

మూసి ప్రాజెక్టు నిర్మాణములో విలంబనకు గల కారణాలను గురించి చర్చించుటకుగాను మూసి ప్రాజెక్టు క్యానారు గ్యాంగు వర్కర్సు జీతాలతగ్గింపు చేయుటకు గల కారణాల గురించి చర్చించుటకుగాను

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for

Irrigation by Rs. 100/-

నల్లగొండ జిల్లాలో ప్రభుత్వం యిదివరకు సర్వే చేయబడి యింతవరకు నిర్మించిన మీడియం సైజు మరియు చిన్న ప్రాజెక్టుల నిర్మాణం గురించి చర్చించుటకుగాను

The motion was negatived.

17th March, 1958]

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

నల్లగొండ తాలూకాలో పాలిగారవరం కాలువను క్రింది గ్రామాలయిన వల్లాల, కనపర్తి, పిర్యాండారం, నకిరెకల్లు మొదలగు గ్రామాల చెరువులకు కలుపుటకై గల అవకాశాలు చర్చించుటకుగాను

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

మంథెన తాలూకాలో మానేరుపై కాలువ నిర్మించుటకు ప్రభుత్వము తలపెట్టనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

హుజూరాబాదు తాలూకాలో ఖలువల గ్రామమువద్ద ప్రాజెక్టు నిర్మించక పోయినందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To criticise the Government's failure to avoid corruption and wastage in the construction of major projects.

The motion was negatived.

Sri B. Sriramamurthy : I beg to leave of the House to withdraw my cut motion.

The motion was, by leave of the House, withdrawn.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

శృంగవరపుకోట తాలూకాలో బొడ్డపారవద్ద చిలకలగడ్డ గట్టును మరమ్మత్తులు చేయించనందున ప్రభుత్వ నిర్లక్ష్యమును విమర్శించేందుకు

The motion was negatived.

[17th March, 1958

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government to construct Budameru reservoir in Krishna district.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

కె.సి. కెనాలు విషయంలో సుమారు 4 కోట్ల రూ.లు ఖర్చు చేసి ఒక మూడు వందల ఎకరాలు మాత్రమే అదనంగా సాగులోకి తెచ్చిన ప్రభుత్వ అసమర్థతను విమర్శించేందుకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To discuss the failure of the Government to construct a dam across Champavathi river near Vellanametta in Vizianagaram taluk and to provide water facilities to about 12 villages where failure of crops is an annual feature.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,00,02,300/- for
Irrigation by Rs. 100/-

To criticise the failure of the Government to construct a reservoir at Tova Jagannathapuram near Andra on Champavathi river in Vizainagaram taluk.

The motion was negatived.

DEMAND No. XL — *Capital out-lay on Irrigation Rs. 4,65,31,300/-*

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,65,31.300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-

To impress upon the Government to construct bridge at Bhadrachalam on Godavari and at Vadapalli Pandugula on Krishna river.

The motion was negatived.

17th March, 1958]

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,65,31,300/- for

Capital Outlay on Irrigation by Rs. 100/-

మెదక్ జిల్లాలో ముఖ్యముగా అంధోలు తాలూకాలో మొత్తం-400 చెరువులు చెడిపోయినను బాగుచేయించలేని ప్రభుత్వ విధానమును ఖండింప

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of 4,65,31,300/- for

Capital Outlay on Irrigation by Rs. 100/-

సిరాలా ప్రాజెక్టును పూర్తిచేయనందులకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,65,31,300/- for

Capital Outlay on Irrigation by Rs. 100/-

నిర్మలులో చెపాల ప్రాజెక్టు, సువర్ణ ప్రాజెక్టు మరియు సుద్దవాగు ప్రాజెక్టు ముదోలులో చేయలేనందుకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,65,31,300/- for

Capital Outlay on Irrigation by Rs. 100/-

ప్రభుత్వ విధానమును విమర్శించుటకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,65,31,300/- for

Capital Outlay on Irrigation by Rs. 100/-

తూర్పు గోదావరి జిల్లాలో ఏలేరు (మీడియం) ప్రాజెక్టు కట్టే అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,65,31,300/- for

Capital Outlay on Irrigation by Rs. 100/-

ఏలేరు, ఎర్రకాలువలవంటి పూర్తి రెమ్యునిరేటివ్ ఇరిగేషను ప్రాజెక్టులను వెనక్కు నెట్టుతుం కె. సి. కెనాలులాంటి దండగ మాదిరి కార్యకలాపాలకు కేటాయింపులు చేయడమును గూర్చి చర్చించుటకు

The motion was negatived

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,65,31,300/- for
Capital Outlay on Irrigation by Rs. 100/-

గోదావరి ప్రాజెక్టును ప్రస్తావించనందుకు, శాసనసభ అభిప్రాయాలను కించపరుస్తూ గోదావరి జలాలను దక్షిణాదికి తరలించే సంప్రతింపులు సాగిపోతూన్నందులకు

The motion was negatived.

Sri Pillalamarri Venkateswarlu : I demand a division, Sir.

The House then divided -- Ayes : 30, Noes : 85.

The motion was negatived.

DEMAND No. XLIV :— *Multipurpose River Schemes Rs. 7,15,90,300/-*

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs 7,15,90,300/- for
Multipurpose River Schemes by Rs. 100/-

To impress upon the Government to ask for another Rs. 5 crores grant to Nagarjunasagar project in this year.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 7 15,90,300/- for
Multipurpose River Schemes by Rs. 100/-

To impress upon the Government to take up the investigation of Pochampadu project on Godavari.

The motion was negatived.

Sri Pillalmarri Venkateswnrlu : I demand a division, Sir.

The House then divided — Ayes : 30; Noes : 85.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 7,15,90,300/- for
Capital outlay on Multipurpose River Śchemes. by Rs. 100/-

రామగుండం పవర్ ఇన్‌స్టాల్ స్కీము పూర్తికానందున

The motion was negatived.

17th March, 1958]

Mr. Speaker: The question is :

To reduce the allotmeut of Rs. 7,15,90,300/- for

Capital outlay on Multipurpose River Schemes by Rs. 100/-

The motion was negatived.

Mr. Speaker : The question is :

" That the Government be grantcd a sum not exceeding Rs. 2,00,02,300 under Demand No. IX — Irrigation'.

The motion was adopted.

Mr. Speaker : The question is :

" That the Government be granted a sum not exceeding Rs. 4,65,31,300 uuder Demand No. XL — Capital Outlay on Irrigation".

The motion was adopted.

Mr. Speaker : The question is :

"That the Governmeut be granted a sum not exceeding Rs. 7,15,90,300 under Demand No. XLIV -- Multi-purpose River Schemes".

The motion was adopted.

1-50 P. M. The House then adjourned till Half Past Eight of the Clock on Tuesday, the 18th March, 1958.